Atmakur and Kandukur taluks there was failure of rains in August and September, that the Sajja crop raised under private wells was harvested in September-Octeber and the yield was normal, that dry crops like cholam, aruka, groundnut, cotten, castor, korra etc., which had been raised with the on-set of early rains in July were not growing properly on account of subsequent failure of rains, and that they could not be expected to give the normal yield. The Collector has also reported that he had intensively toured parts of Darsi, Podili and Kandkur taluks, and noticed that the dry crops were withering in certain parts. He also stated that as a result of the late rains from October 20, all the standing crops would revive and that the ryots were preparing their lands for raising late-sown dry crops like cholam, variga, chillies, horse-gram etc. He finally stated that the seasonal conditions in all the northern taluks of the district were quite fair, and that there was no cause for anxiety. The Board of Revenue agreed with the views of the Collector and stated in its report dated 7-11-1963 that there was no need to sanction any relief works for Nellore District at present.

Subsequently, however, the Chairman, Zilla Parishad, Nellore Sri G.Yellamanda Reddy, M.P. and the President, Panchayat Samithi, Keta, represented to Government that on account of failure of rains, crops were comletely lost in the northern taluks of Darsi, Podili, Kanigiri, Udayagiri and Kandukur, and requested that the areas

should be declared as famine affected areas, that relief works should be sanctioned and that collection of land revenue in those areas should be suspended. These representations were referred to the Collector for urgent remarks. It is reported by the Collector that the conditions are being watched carefully and suitable proposls are being submitted. He has also stated that there were some rains on 4th of this month. But the fact is that the yield in the district is affected adversely. However, there is no scarcity of agricultural labour. He is of the opinion that liberalised remission rules and 100 more fair price shops would meet the situation. Some people went in procession to Collector and gave representation recently about the prevailing drought conditions and that the Collector assured them of necessary action. So far 105 fair price shops have been opened in the district and further would be sanct oned on receipt of proposals from Collector.

It will be seen ihat the Government have been taking prompt steps to study the situation and every possible action is being taken to see that distressed ryots are given suitable assistance, though it may not be possible to compensate the loss sustained by them due to natural calamities.

NON-OFFICIAL BILL

The Andhra Pradesh Moratorium Bill, 1963.

Sri Vavilala Gopalakrishnayya: Mr. Speaker, Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Moratorium Bill, 1963".

Mr. Speaker: Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :-- అధ్యక్ష ! దేశములో ధరలు పెరిగి పోయినందువలన, Planning వచ్చి పన జనానికి కొంతపనులు కల్పిస్తున్నదని చెప్పినా, ధరలు పెరిగిన దానివల్ల సామాన్య జనానికి రుణ భారము ఆస్తి అయి పోయింది. రుణ భారము 1930 నుంచి వస్తూనే ఉన్నది. మద్రాసు రాష్ట్రములో ఉండగా B V. నారాయణస్వామిగారు ఒకరిపోర్టు తయారుచేసి దాంట్లో ఒక మాట చెప్పారు. రుణము ఎవరికి ఎప్పుడూ ఉన్నదంటే, 25 ఎకరాల వాళ్లకు 30 per cent తగ్గింది. 25 ఎకరాల నుంచి 5 ఎకరాల వరకు ఉన్నవాళ్లకు 26.6 per cent తగ్గిపోయింది. 5 ఎకరాలు ఉన్నవారికి 12.3 per cent తగ్గింది. భూమిలేని కౌలు దార్లకు 4 per cent పెరిగింది. పేద కూలీలకు 45 per cent పెరిగింది అని చెప్పారు. అంటే రుణ భారం క్రిందవారికి పెరిగి పోతున్న దన్న మాట. యుద్ధంవల్లగాని, inflation వల్ల గాని వచ్చిన లాభాలు అ పెద్దవాళ్లకు చేరుతున్నాయి. అందువల్ల పెద్దవాళ్లకు వచ్చిన పరియోజనం చిన్నవాళ్లకు ఎప్పుడైతే రాలేదో వీళ్లజీవన వ్యయం పెరిగిపోతున్నది. జీవన వ్యయం ఈ వేళ చూచినట్లయితే, 1963 లో మద్రాసు ప్రాంతానికి చెందినటువంటి జీవన వ్యయ సూచిక నూరుతో ప్రారంభించారు. ఇప్పుడు అది 570 వరకు, 607 వరకు పెరిగి పోవడం జరిగింది. ఇది అయిన తరువాత ప్రభుత్వం ఒక committee వేశారు. ఆ కమిటీ All-India Rural Credit Survey వారు నిర్ణయించిందేమి టంటే, 900 కోట్ల రూపాయలు రుణభారం ప్రజలమీద ఉన్నదని, వారు తీర్చుకొనే పరిస్థితిలో లేరని చెప్పారు.

The problem of rural credit become inseparable from that of the reorganisation of the socio-economic structure

of the Indian village itself. Lack of understanding and lack of sympathy, let alone a positive desire to help, are further and potent factors to be taken into account in explanation of the poverty of assistance which the rural institutions of credit have derived from the urban sources of finance. The Committee considers that the rates of interest prescribed in the different States be reviewed and revised wherever necessary. It also recommends that the administrative arrangements for the enforcement of money-lending legislation should be reviewed".

అని చెప్పి వారు చెప్పారు. మొన్న మన ఆర్థిక మంత్రిగారు Co-operative Bill తీసుక వచ్చినపుడు, దాంట్లో Co-operative Credit ఎంతవరకు ఇస్తున్నారు Co-operative Societies ద్వారా అని చూస్తే; అది 10 per cent మాత్రమే నని. కాని పల్లెలకు ఆ credit ఎంతపరకు అందుతున్నదని చూచినపుడు అది 1 per centకూడ వెళ్లలేదని ఆ లెక్కలు వలన మనకు తెలుస్తుంది. పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చెప్పిన ప్రకారంగా, ఆ అంది నటువంటి డబ్బు వున్నవాళ్లకు మాత్రమే చేరిందని తెలుస్తున్నది. అటు తరువాత Central Government ఒక కమిటీని వేసింది. Agricultural Conditions ఏమిటి అని తెలుసుకోడానికి ఆ కమిటీవారు rural credit గురించి చెబుతూ

Agricultural Labour in India, Report on the Second Agricultural Labour Enquiry, 1956–57:

Proportion of Indebted Agricultural Labour Households--

About 66 per cent of the agricultural labour households were in debt in 1956-57 compared with 59 per cent in 1950–61. The increadse in the proportion of indebted families was mainly due to higher expenditure and lack of

scope for augmenting income by other ways like subsidiary occupations. Indebtedness often,interferes with mobility even if there is scope for more gainful employment elsewhere. Though there was an increase in the proportion of indebted households in 1956 57 in comparison with 1950-1951,in absolute terms,the number of indebted households declined from about 16. 4 lakhs in 1950-51 to about 14. 1 lakhs in 1956-57; so did the total number of agricultural labour households. The proportion of indebted households in zone II and III was near the State level, while zone I indicated a higher proportion, viz. , 74 per cent.

Average Debt per Household—The average debt per household had increased from Rs. 59 in 1950-51 to Rs. 102 in 1956-57. One of the reasons for this rise in debt was that while income of agricultural labour households showed an increase of 12 per cent from Rs.381 in 1950-51 to Rs. 426 in 1956-57, expenditure had increased by 41 per cent from Rs 407 in 1950-51 to Rs. 575 in 1956-57. While Zones II and III had shown a lower level of debt Per household than at State level, i.e., Rs. 99 and Rs. 93 respectively, the average debt in zone I was very high, i.e., Rs. 28 about the State average.

దానితో పాటుగా purpose of debt ఏమి ఉన్నదో చూడాలి. "Purpose of debt" లో 63 per cent consumption క్రింద పోతున్నది. ఒక section కు 10.7 పోతున్నది. ఆ తరువాత బీద కూలీలకు 70 per cent వరకు పోతున్నది. దానిలో కూడ ఇంక categories ఉన్నాయి. అందువల్ల

వాళ్ళ expenditure అంతా కూడ దేని మీద పోతున్న దంటే జీవనం మీద పోతున్నది. అందు వల్ల ఇపుడు ఉన్నటువంటి పరిస్థితులలో 200 కోట్ల పై చిల్లర ఆంధ్ర ప్రదేశ్‌లో debt position ప్రజానీకానికి ఉన్నదని ఆర్థిక మంత్రిగారు చెప్పారు. దాని relief కు ఏమైనా ఆధారాలు ఉన్నాయంటే ఇప్పటి కేమిరాలేదు. ఆ తరువాత planning వచ్చింది. దాని వల్ల మార్పులు వచ్చాయి. అవిఏమి ఉన్నాయని ఆలోచిస్తే మాలిన బాస్ కమిటీ report Free Press Journal Bombay లో publish అయినటువంటిది. దానిలో ఉన్న తెలుగు భాగము నేను చదివి వినుపిస్తున్నాను. మొత్తం మొదటి రెండు ప్రణాళికల వలన కలిగిన ప్రయోజనం సమాజంలో ఈ విధంగా చెందింది. మధ్య తరగతి ఆదాయాలు కలవారికి అభివృద్ధి కార్య క్రిమాల వల్ల వంచ్చిది శూన్యం. వీరి స్థితి గతులు గత దశాబ్దంలో వలెనే యధాతధంగానే వుంది. సమాజం యొక్క అట్టడుగను ఉన్న వర్గానికి ఉన్నత స్థాయిలో వున్న వర్గాలకు ప్లాను ప్రయోజనం దక్కింది. క్రింది వర్గాలలో నిర్లీతకూ వీలు లేక జీతాల ఆదాయాలు గల వ్యవసాయ, ఫ్యాక్టరీ కార్మికులకు చెందింది. ఈ అభివృద్ధి కార్యక్రిమాలు ప్రారంభం కావటానికి ముందే అధిక సంపన్నంగా వుండి జీవితాలు గడుపు కుంటున్న ఉన్నత వర్గాల వారికి మరింత సంపద చే కూరింది. సంపన్న తరగతులవారి ఆర్థిక సంపదను పెంచడమే కాక జాతీయ సంపదనంత తమ గుప్పటి లో ఆదుపులో పెట్టుకో గల విధంగా సమాజము యొక్క అర్థం, ప్రాణం వారి చేతులలోకి పోయింది. 1951 లో 202 కోట్ల పెట్టు బడిగల 3.79 పారిశ్రామిక సంస్థలు తమ చేతులలో పెట్టుకొన్న పది కుటుంబాల చేతుల్లోకి 297 కోట్ల పెట్టు బడి గల 929 సంస్థలు విస్తరించినవి. ప్రభుత్వ రంగంలోని పెట్టు బడులలో ఇది నాల్గవ వంతు. దేశంలో వివిధ వ్యాపార సంస్థలతు పెట్టుబడి పెడుతున్నవి బ్యాంకులు అట్టి బ్యాంకులు వీరి గుప్పిటలోనే ఉన్నవి, 863 బ్యాంకులలో 25 కోట్లు పెట్టు బడు లున్నవి. అన్ని బ్యాంకుల విలువలు కలిపితే ఇది 79 శాతం, మొదటి రెండు ప్రణాళికలకాలంలో అభి వృద్ధికి అవసరమైన ధనం ఉత్పత్తి సాధనాలు ఈ పది మంది చేతులలో వుండటం వల్ల జాతీయ సంపదాభివృద్ధికి తీరని అడ్డంకు

ఏర్పడింది. శ్రీ జయ పత్రికా నారాయణ అధ్యక్షతను ఏర్పడిన గ్రామ సీమలోని బలహీన వర్గాల సంక్షేమ పరిశీలన కమిటీ కూడా తమనివేదికలో గ్రామ సీమలలోని ఆర్థికంగా బలహీన వరాగాలుగా వున్నవారు, యధాతధంగా అనాది నుండి అట్లే బలహీనులుగా వుండిపోతున్నారని తేలింది అన్నారు. ఏవైనా సంస్కరణలు ప్రవేశ పెట్టబడినా ఇతర వర్గాలు ప్రయోజన పడినంతగా బలహీన వర్గాలు ప్రయోజనపడ లేదు. ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు బలపడిన వర్గాలకు మధ్యవున్న అగాధం ఇదివరకు కన్నా ఏమాత్రం తగ్గడంలేదు అన్నారు. ఆ సంఘానికి తమ నివేదిక నిస్తూ డి. ఆర్. గాడ్గిల్ పెద్ద మొత్తాలు పెట్టుబడులతో పనిచేసేవారికిచ్చే మొత్తాలన్నీ నగరాలనుండే నడుపుతున్నందున ఆయా కార్యక్రమాల నిర్వహణ వలన ప్రత్యక్షంగా గాని, పరోక్షంగాగాని, లభించే లాభాలన్నీ అదనంగా వీరిచేతులలోనే కేంద్రీకరింపబడుతూ, వారి ఐశ్వర్యాలు దినదినాభివృద్ధిగా అవుతున్నవని అన్నారు. ప్రొఫెసర్ డి. ఘోష్ భూగరిష్ఠ పరిమితులు కనీసవేతనాల శాసనాలు, రెండూ సాధించిన ఫలితాలు అత్యల్పం అంటే యేమీలేదనవచ్చు నన్నారు. ఇవి రెండవ ప్రణాళిక ఫలితాలు, ఇపుడు మూడవ పంచవర్ష ప్రణాళికలో ఉన్నాము. All India Credit Survey వారు సర్వే చేసినప్పుడు పశ్చిమ గోదావరి జిల్లాలో రూ. 1,625 లు కుటుంబానికి average న అప్పుఉన్నదవి, నిజామాబాదు జిల్లాలో రూ. 223 లు అప్పుఉన్నదని, మహబూబ్‌నగర్ జిల్లాలో రూ. 615 లు కర్నూలు జిల్లాలో రూ. 1295 లు, కడప జిల్లాలో రూ. 1,600 లు అప్పు ఉన్నదని చెప్పారు. ఇవాళ దేశంలో ధరలు పెరిగిపోయినవి; నిరుద్యోగం పెరిగిపోతోంది; నోట్లు ముమ్మరంగా వచ్చిన ఆదాయమంతా సమాజములో repool అవుతుందని అనుకుంటే అది blackmarket లోకి పోయి డబ్బువిలువ జాస్తేఅయిపోయిందిగాని ప్రయోజనం లేకపోయింది, దొంగ కరెన్సీనోట్లు వేసినందువల్ల వాటిని కట్టుకొనుటకు ప్రభుత్వానికి బలంలేక వదలిపెట్టినందున దాదాపు 80 కోట్ల కరెన్సీలో కలసిపోయినందువల్ల విలువ తగ్గింది. కనుక దేశంలో, ఆర్థిక జీవితంలో చాలప్రమాదస్థితివస్తోంది. వడ్డీ వ్యాపారంలోచూస్తే ప్రభుత్వంచేసే సహాయం ధనవంతులకు పోతోంది. బ్యాంకు

ఇచ్చేది ధనవంతులకు పోతోంది. సామాన్యజనం, మధ్యతరగతి జనం, ధరలుపెరిగి తమ జీతాలు ఆర్థికంగా సరిదిద్దుకోలేని కారణాన ఎక్కువ వడ్డీపెట్టి అప్పుతెచ్చుకొంటున్నారు. వడ్డీరేటు నూటికి నెలకు ఒకటి, రెండు రూపాయిలు లేకుండ, మూడు, అయిదు రూపాయిలు చొప్పున ముందుగానే లెక్కకట్టి వసూలు చేస్తున్నారు. ఈ విధంగా సామాన్యులు, మధ్యతరగతి జనం, ఎవరిచేతుల్లో పడుతున్నారంటే, కాబూలీవాలాస్ చేతుల్లో పడిపోవడం జరుగుతుంది. ఆకాబూలీవాలా 10 వ తేదినుంచే ఇంటిచుట్టూ తిరగడం, రూపాయికి బేడ వడ్డీ చొప్పున ముందుగానే వసూలు చేయడం, ఈ పరిస్థితులలో సామాన్యజనం ఋణభారంతో కృంగి పోతున్నారు. చిన్నవారికి ఋణభారం జాస్తిగా పెరిగి పోతుంది. Agricultural Labour Enquiry Committee లో ఒక మాట చెప్పారు. ఎక్కడైనపని దొరకుతుందని వెళ్ళామనుకుంటే అప్పు ఇచ్చినవారు వారిని కదలనివ్వకుండ mobility prohibit చేయడం నిర్బంధంగా జరుగుతోంది. ఇవాళ Acts అన్నీ మళ్లీపునరాలోచన చేస్తామని ఆర్థిక మంత్రిగారు చెప్పారు. ఇదివరకు గోపాలరెడ్డిగారు 1956 లో ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వచ్చినప్పుడు అప్పుడు ఈ బిల్లుతెస్తే తామే ఈ చట్టం చేస్తామని అన్నారు. P. C. C. కూడ final గా decission తీసుకున్నది. తామే తెస్తామని అనాడు అన్నారు. ఇవాళ పేపరులో news చూస్తే ఈ ఆక్టే ఎంత అవసరమో దృఢపడుతుంది. The State Law Committee has taken up the revision and consolidation of laws relating to relief of agricultural indebtedness in the State. అని నిన్న news యిచ్చారు.

(*Sri B.V. Sivaiah in the Chair*) :-ఆవాళ Indian Express లో వచ్చింది. తెలంగాణాలో ఆక్టు ఉన్నది. మద్రాసులో ఆక్టుఉన్నది. కాని రూ. 500లు భూమిశిస్తు ఎవరుచెల్లిస్తారో వీరికి ఉపయోగ పడనందువల్ల దానిఫలితం వీడైనవుంటే-వీదవారు వీగొత్తెలో, మేకలో పెంచుకొని నాలుగయిదు వందలు సంపాదించుకొన్నది ఉంటె దానిని దాచుకొనుటకు పెద్దరైతువద్ద భద్రంగా ఉంటుందని ఇస్తే

ఆ పెద్దవానికి లాభించింది. ఆయన ఆస్థికి exemption వచ్చినది. ఆ విధముగా బీదవానియొక్క డబ్బు పోయింది. Debt Relief Act వల్ల ఆస్థివున్నవానికి లాభం కలిగింది. తెలంగాణాలో ఒక Act ఉన్నది. అదికూడ అమలు జరిగినట్లు లేదు. Debt Relief Bill వచ్చే వరకు ఇప్పు డున్న అప్పులు ముఖ్యంగా రెండు వేలు అదాయంలోగా వచ్చేవారికి ఆస్తి మీమీలేదని సామాన్యజనానికి ఇది అప్లయి కావాలని మూడు సంవత్సరాల బాటు moratorium declare చేయడం అవసరమని ఈ బిల్లుద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వివరాలు కావాలంటే తరువాత చూడవచ్చును. సామాన్య బీదరైతాంగానికి ఈ inflation stage లో కొంతైనా moratorium declare చేయకపోతే లాభం లేదు ప్రైవేటుగా వడ్డీకూడ నూరు రూపాయిలు అప్పుతీసుకుంటే మూడు సంవత్సరాలకు కావలసిన వడ్డీ ముందుగానే మినహాయించుకొని రూ. 100 లకు సంతకము చేయించుకొని రూ. 80 యిస్తారు. ఈ వడ్డీభారం కష్టమయిపోతోంది అందువల్ల ఈ పరిస్థితులలో వెంటనే ఈ బిల్లు తీసుకోవడం చాలా అవసరం. ఈ ఋణపరిష్కార బిల్లు Law Commission తెచ్చేది ; బయటికి వచ్చేవరకు రిలీఫ్ యివ్వాలి గనుక, అది రెండుమూడు సంవత్సరాలు పట్టుతుంది గనుక, మూడు సంవత్సరాలు రిలీఫ్ ఇవ్వాలని ఇందులో ఉన్నది. దీనికి Laws of the House కోరుతున్నాను. ప్రభుత్వం అంగీకరిస్తుందని ఆశిస్తూన్నాను.

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :— అధ్యక్ష, గోపాలకృష్ణయ్యగారు దేశంలో పరిమాద పరిస్థితి ఉన్నిదని, ఆ పరిమాదపరిస్థితి తట్టుకోటానికిగాను యీమారిటోరియమ్ బిల్లు తీసుకురావాలని, లోయర్ స్ట్రాటా ఆఫ్ ది సొసైటీ వారుపూర్తిగా రుణాలతో బాధ పడుతున్నారని, చిన్నవారి పరిస్థితి రోజు రోజుకు పడిపోతున్నదని, పెద్దవారే బాగు పడుతున్నారని తమ ఉపన్యాసంలో చెప్పటం జరిగింది. వారు తీసుకువచ్చిన బిల్లులో అబ్‌జక్ట్స్ ఆండ్ రీజన్సులో కూడ అదేవిధంగా చెప్పటం జరిగింది. కాని, అది వాస్తవం కాదు. లోయర్ స్ట్రాటా వారి ఎకనమిక్ కండిషన్స్, సోషల్ కండిషన్స్ ఇంప్రూవ్ చేయటానికి ప్రభుత్వం ప్రధమ, ద్వితీయ ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని

వాటిని అమలు జరుపుతున్నదనేది మన కందరకు తెలుసు. అయితే, ఆక్కడక్కడ అసలు చిక్కులే లేవని, పూర్తిగా అంతా సక్రమంగా జరుగుతున్నదని ఎక్కడా డెట్ లేదని నేను వాదించ టానికి తయారుగా లేను. ఈ మారుటోరియమ్ బిల్లు తీసుకువచ్చి శాసనంచేస్తే దానివల్ల చెడు పరిణామాలు వచ్చే ప్రమాదం కూడ ఉంది. అది అత్యవసర పరిస్థితులలో, ప్రమాద పరిస్థితిలో తీసుకు రావలసిన బిల్లు. కాని నేటి సామాన్య పరిస్తితులలో ఆ బిల్లు తీసుకు రావలసినంత అగత్యం నాకు కనబడటంలేదు. ఆల్ ఇండియా క్రెడిట్ సర్వే వారు చేసిన సర్వే కాని, మెహతా కమీటి వారి రిపోర్టు గాని, ఫైనాన్స్ మినిస్టర్ ఇచ్చిన స్టేటిస్టిక్స్ గాని చూసినపుడు—ఇప్పుడు ఉన్న క్రెడిట్ ఫేసిలిటీస్ 10 పర్సెంట్ కంటె అధికంగా లేవని చెప్పారు. అది వాస్తవ మని మనము ఒప్పు కొంటున్నామనుకొండి. అయితే ఇప్పుడు యీ మారిటోరియమ్ బిల్లు తీసుకు వచ్చిన తర్వాత సోర్సెస్ ప్రయివేట్ ఫానల్స్ ఏమైతే ఉన్నవో వాటిని పూర్తిగా క్లోజ్ వేసిన వారం అవుతాము. ఇదివరకు ఏదైతే 10 పర్సంట్స్‌లోన్ ప్రభుత్వం నుండి, సొసైటీల నుండి ఇస్తున్నారో, దానిని యీ మారిటోరియమ్ బిల్లు తీసుకువచ్చి సస్పెన్స్‌లో పెడితే, ఒక విధమైన కాన్‌ఫిడెన్స్ మిగతా ప్రయివేట్ లెండర్స్ ఇవ్వలేక పోతారు. అటువంటప్పుడు మనం పూర్తిగా వారికి అప్పు పుట్టకుండా చేసిన వారము అవుతాము. ఈ బిల్లు వల్ల నష్టం అవుతుంది కాని, లాభం మాత్రం కాదు. ప్రయివేట్ వ్యక్తులు హెచ్చు వడ్డి చార్జి చేసి తీసుకోటానికి ఇదివరకే శాసనాలు ఉన్నవి. మనీలెండింగ్ యాక్టు ననుసరించి, మనీలెండర్స్‌ను ప్రభుత్వం పోత్సహిస్తున్నదని అనుకోవలసిన అగత్యం లేదు. అవిధంగా వారు హెచ్చు వడ్డి చార్జి చేయకుండా అరికట్టడానికి ఇది వరకే శాసనాలు ఉన్నవి. మన లెండర్ తప్పని సరిగా లైసెన్సు తీసుకోవాలన్నాము. అప్పులు రాబట్టు కొవటానికి దావా వేసినపుడు ఆ లైసెన్సు చూపెట్టుకోవలసిన అవసరం ఉంది. కోర్టు తీర్పు ఇంతకంటె హెచ్చుగా ఇంటరెస్ట్ డిక్రీలు ఇవ్వకుండా రిస్ట్రిక్ట్ చేయటానికి అవకాశం ఉంది. అయితే ధరలు బాగా పెరిగిపోయాయని, ధాన్యం ధరలు బాగా పెరిగిపోయాయని నిరుద్యోగం పెరిగిపోయిందని ధరలు కంట్రోలు చేయటానికి ప్రభుత్వం ప్రయత్నం

చేయటం లేదని చెప్పారు. అది వాస్తవంకాదు. ప్రభుత్వం శ్రద్ధగా వాచ్‌చేసి, ధరలు ఎట్లా అరికట్టాలనేదానిని గురించి ప్రయత్నం చేస్తున్నది. నిరుద్యోగసమస్య నివారించటానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రయత్నం చేస్తున్నది. ఈమధ్య జిల్లా కలెక్టర్స్ కాన్‌ఫరెన్స్ జరిగినపుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆఫీసర్- ఇక్కడకు ఒక రిక్రూటింగ్ ఆఫీసర్ — వచ్చి ఆ సమావేశంలో పాల్గొన్నారు. డిఫెన్స్‌ఫోర్స్‌కు పోవటానికి భయంతో కొందరు పోవటంలేదు. డిఫెన్స్‌లో సివిల్‌సర్వీసులో చేరటానికికూడ ప్రజలు ముందుకు రావటంలేదు ; ఏ ప్రాంతంవారు ఆ ప్రాంతంలోనే ఉండాలని, వారికి అక్కడే ఉద్యోగాలు దొరకాలని కోరుతున్నారు అది మంచిదికాదు ; ఆ భావం దేశంలో సంఘంలో ఏదైతే ఉన్నదో అది మంచిదికాదు ; ఎక్కడ ఉద్యోగంఉంచే అక్కడకుపోయి తన కుటుంబజీవనం గడపాలి ; అంతేగాని తను ఉన్న ప్రాంతంలోనే ఉద్యోగం దొరకాలని అక్కడే తన కుటుంబజీవనం గడపాలని అనుకోవటం న్యాయం కాదు ; అని వారు చెప్పటం జరిగింది. కాబట్టి ఎక్కడ ఉద్యోగాలు ఉంటే అక్కడకు పోవలసిఉంటుంది. ఇప్పుడు పట్టణాల సరిహద్దులో పెద్దపెద్ద ఫ్యాక్టరీలు ఏర్పడుతున్నాయి. గ్రామాలలోని నిరుద్యోగులు అక్కడకు రావచ్చును. ఎక్కువకేడెడ్ పీపుల్‌లో ఉన్న అన్‌ఎంప్లాయిమెంట్‌ను తొలగించటానికి, పెద్దపెద్ద భారీపరిశ్రమలు, ప్రొఫెషనియల్ టెక్నికల్ స్కూల్సు ఏర్పాటుచేసుకొని వారికి ఉద్యోగాలు కల్పించటానికి ప్రయత్నాలు చేస్తూనేఉన్నాము. గ్రామాలలో గాని పట్టణాలలో గాని నిరుద్యోగసమస్యను దూరంచేయటానికి ప్రభుత్వం డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ దినదినము పెంచుచేస్తున్నాము. ఎంప్లాయిమెంట్ పొటెన్సియాలిటీ క్రియేట్‌చేసి నిరుద్యోగంసమస్య తీసివేయటానికి ప్రయత్నిస్తున్నాము. ఇప్పుడు ప్రత్యేకంగా ప్రమాదపరిస్థితి ఉన్నదని చెప్పటం న్యాయంకాదు. ధరలు కంట్రోలు చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. కేంద్రప్రభుత్వంకూడ సమాలోచనలుచేసి ప్రయిస్ రైస్ ఆరెస్ట్‌చేయటానికి వివిధంగా ప్రయత్నం చేయాలనేది ఆలోచిస్తున్నది. ఇప్పుడు ప్రత్యేకంగా ధరలు పెరగటంలేదు. లీన్‌మన్స్‌ల్స్‌లో కొద్దిగా ధరలు పెరగటం,

హార్వెస్ట్ రాగానే ధరలు కొంత తగ్గటం సామాన్యం ఉంటుంది. అది సప్లయి అండ్ డిమాండ్‌మీద ఆధారపడిఉంటుంది. ఆహారపదార్థాల విషయంలో మనది మిగులు రాష్ట్రం అయినప్పటికీ, మొత్తం ఆల్ ఇండియా బేసిస్‌మీద వాటి ధరలు పెరుగుదల గాని, తరుగుదలగాని జరుగుతుంది. ధరలు అదుపులో పెట్టటానికి కేంద్రప్రభుత్వం కూడ తీవ్రంగా కృషిచేస్తున్నది. ఇంకా ధరలు పెరిగితే-డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్స్ యీ అత్యవసర పరిస్థితిలో ఎప్లయిచేసి ధరల పెరుగుదలను అరికట్టాలని ఆలోచిస్తున్నది. వస్తువుల ధరలు ప్రతి దుకాణంలోను నోటీసుబోర్డుపై ప్రచురింప వలసిన అవసరం ఉన్నది. ఈ నిబంధనలన్నీ ఇదివరకే ఉన్నవి. కాబట్టి ప్రభుత్వం ఎప్పటికప్పుడు యీ చర్యలన్నీ తీసుకొంటున్నది. కాబట్టి ఇప్పుడేవీ ప్రమాద పరిస్థితులులేవని, గౌరవసభ్యులు తెచ్చిన బిల్లువల్ల వచ్చేలాభంకంటె నష్టమే హెచ్చుగా జరుగుతుందని, కాబట్టి యీ బిల్లును ప్రవేశపెట్టటానికి అనుమతి ఇవ్వకూడదని నేను మనవి నేస్తున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :- అధ్యక్ష, హైద్రాబాద్‌లో ఉన్న ఎగ్రికల్చర్ డెట్ రిలీఫ్ యాక్టు ఫిబ్రవరి 61 తో అయిపోయింది. కాబట్టి దానిక్రింద పిటీషన్స్ పెట్టుకోటానికి అవకాశంలేదు కాబట్టిఆతెలంగాణా ఎగ్రికల్చర్ డెట్ రిలీఫ్ యాక్టు ఇప్పటికీ వర్తించేటట్లుగా ప్రభుత్వం ఏమైనా ఏర్పాటు చేస్తుందా? ఆ ప్రిస్క్రయిబ్డ్ టైమ్‌ను ఎక్స్‌టెండ్ చేయటానికి ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :- ఆధ్యక్ష, దానికి దీనికి సంబంధం లేదండి. వారు ఎగ్రికల్చరిస్ట్స్‌కు అని అనలేదు. లోయర్ స్ట్రాటా ఆఫ్ ది సొసైటీ అని పెద్ద వర్డ్ ఉపయోగించారు. తెలంగాణా ఎగ్రికల్చర్ డెట్ రిలీఫ్ యాక్టుకు సవరణలు ఏవన్నా కావాలంటే చేసుకోటానికి అవకాశం ఉంది. ఇప్పుడు ఈ మారిటోరియమ్ బిల్లు-మూడు సంవత్సరాలవరకు యాక్టుగాపెట్టి అన్నీ సస్పెన్స్‌లో పెడితే దీనినుండి ఇంకా ప్రమాదాలు ఉన్నవి. కాబట్టి యీ బిల్లు ఇంట్రడ్యూస్ చేయటానికి అనుమతించకూడదని మనవి చేస్తున్నాను.

Repealing of the Andhra Pradesh Land Revenue (Additional Assissment) and Cess Revision Act' 1962 and the Andhra Pradesh Land Revenue (Additional Assessment) and Cess Revision (Amendment) Aet, 1962.

Mr. Deputy Speaker : The question is :

"That leave be granted to intoduce the Andhra Pradesh Morotorium Bill. 1963".

The motion was declared negatived.

Shri Pillalamarri Venkateswarlu Pressed for a division.

The House divided : Ayes 52 ; Noes 73 ; Neutral 1.

The motion was negatived.

NON-OFFICIAL RESOLUTION.

re : Repealing of the Andhra Pradesh Land Revenue (Additional Assessment) and Cess Revision Act, 1962 and the Andhra Pradesh Land Revenue (Additional Assessment) and Cess Revision (Amendment) Act, 1962

Mr Deputy Speaker : Discussion on the following Resolution moved by Shri A. Venkateswara Rao :

"This Assembly takes serious note of the heavy financial burdens on the thousands of landholders in the State because of the Additional Assessment Act and the inability of the ryots to pay the same and recommends to the Government to repeal the Act No. 22 of 1962 ; Andhra Pradesh Land Revenue (Additional Assessment) and

Cess Revision Act 1962 and the Act No. 23 of 1962, Andhra Pradesh Land Revenue (Additional Assessment) and Cess Revision (Amendment) Act, 1962. "

Shri Pillalamarri Venkateswarulu will continue the discussion.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):- అధ్యక్ష, చాల ముఖ్యమైన తీర్మానం చర్చిస్తున్నాము. మన రాష్ట్రంలో ఈ నాడు ఉన్న పరిస్థితుల దృష్ట్యా మన land assessment ఎంత ఉండాలి, ప్రస్తుతం ఉన్న assessment ప్రజానీకం భరించే స్థితిలో ఉన్నదా అనే విషయం స్పష్టంగా అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నది. ఈ నాడు చాల అధికంగా land assessment ఉన్నదనే విషయం స్పష్టం. ఏ రాష్ట్రంతో పోల్చి చూసుకున్నా సరే మన రాష్ట్రంలో ఏ మాత్రం తక్కువ ఉండదు. కొద్దిగా ఎక్కువే ఉంటుందని నాయొక్క అభిప్రాయం, ప్రభుత్వమునే యితర రాష్ట్రాలలో ఈ wet assessment ఎంత ఉన్నది, dry assessment ఎంత ఉన్నది అనే లెక్కలు supply చేయవలసిందని ఎన్ని తడవలు అడిగినప్పటికీ యింతవరకు supply చేయలేదు. తెప్పించుకోలేక పోయినారో ఏమిటో కారణం తెలియదు. మొత్తంమీద చూసుకున్నట్లయితే చాల అత్యధికంగా land assessment ఉన్నది. దీనివల్ల ప్రజలు భరించ లేనటువంటి పరిస్థితులు వస్తున్నాయి. ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి రేకెత్తింది అనే విషయంస్పష్టంగా బోధపడుతుంది కమ్యూనిస్టు పార్టి, మిగిలినపార్టిలన్నీ సత్యాగ్రహాలు చేయడానికి నిశ్చయించుకున్నప్పటికీ, emergency వచ్చిన తరువాత సత్యాగ్రహాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినాయి. ఇప్పుడు దాదాపు, emergency పోయినట్లుగానే భావించవలసిన అవసరం ఉన్నది. మధ్య ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్ మొదలైన

రాష్ట్రాలలో Wet Assessment Bill ను ఉప సంహరించుకున్న తరువాత కూడ మన ప్రభుత్వం ఈ బిల్లును ఉప సంహరించుకోమని పట్టు బడుతున్నట్లు అగుపడు తున్నది. దీనివల్ల దారుణమైన పరిస్థితులు వస్తాయని మాత్రం విజ్ఞప్తి చేస్తు న్నాను. మన రాష్ట్రంలో మాగాణీ భూమి 80 లక్షల ఎకరాల వరకు ఉన్నది. మెట్ట 3 కోట్ల ఎకరాల వరకు ఉన్నది. ఇంత ఎక్కువగా మాగాణీ భూమి చాల తక్కువ రాష్ట్రాలలో ఉన్నది. చెల్లిస్తున్న assessment కూడ చాల ఎక్కువ గానే ఉన్నది. 1956వ సంవత్సరం నుంచి చూసుకొంటే మన యొక్క assessment దాదాపు రెట్టింపు అయింది అని కూడ చెప్ప వచ్చు. ఇప్పుడున్న లెక్కల ప్రకారం చూసుకున్నప్పటికైనా సరే 100 కి 50 వంతుల పై చిలుకు పెరిగింది. 1367 ఫసలీలో రు. 16,72,00,000 లు wet assessment ఉంటే 1372 ఫసలీ వచ్చే టప్పటికి రు. 24,82,00,000 లు ఈ assessment ఉన్నది. అంటే 1367 నుంచి 1372 కు వచ్చేటప్పటికి 8 కోట్ల రూపాయలపై చిలుకు assessment పెరి గింది. ఎంత పెరిగిందో దీనిని బట్టి స్పష్టంగా బోధ పడుతుంది. మాగాణీ భూమి మీద ఈ assessment double అయిందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసు కువస్తున్నాను.

ఈ wet assessment introduce చేయక పూర్వం ఉన్న rates కు ఈ నాడు వచ్చిన rates కు ఎంతో తేడా ఉన్నది. ఈ wet assessment లేన ప్పుడు land revenue ద్వారా వచ్చే ఆదాయాన్ని, ఈ నాడు వచ్చే ఆదాయాన్ని పోల్చి చూసినట్లయితే double అయిందనే విషయం లెక్కల ద్వారా బోధ పడుతున్నది. Before 1st July 1963 wet assessment రు. 4,88,00,000. లు. w.t Assessment Act introduce అయిన తరువాత రు. 8,13,00,000 లు దీనిని బట్టి దాదాపు రెట్టింపు అయినది అంటే ఆశ్చర్యం ఏమి లేదు. dry lands

మీద before the introduction of Act రు. 3,38,00,000 తరువాత రు. 5,35,00,000 లు వరకు పెరిగింది. రు. 2,47,00,000. పెరిగింది. 1371 ఫసలీ లో రు. 13,92,00,000 లు land revenue వచ్చింది. 1372 ఫసలీలో రు. 24,82,00,000 లకు పెరిగింది. అంచే రు. 5,90,00,000 లక్షల రూపాయల వరకు పెరిగింది. ఇక్కడ బ్రహ్మానందరెడ్డి గారు ఉంటే బాగా ఉండేది. దాదాపు రు. 3,20,00,000 లు, అంత కంటె ఎక్కువ రాదు, అంతకంటె ఎక్కువ వస్తే మీరే తీసుకుపొమ్మన్నారు. మేము verify చేసి అనేక రకాలుగా తంటాలు పడి తీసుకువచ్చిన లెక్కలు ఒక లక్ష రెండు లక్షలు అటో యిటో ఉండ వచ్చు. మొత్తం మీద రు. 6 కోట్లకు తగ్గకుండా ఈ రోజు ఈ Act వల్ల వస్తున్నది. ప్రభుత్వం ఆశించినది రు. 3 1/2 కోట్ల మాత్రమే. విశ్వనాథం గారు మధ్యవర్తిగా చెప్పారు. ప్రభుత్వం ఆశించినది రానే వచ్చింది. ఈ రు. 2,50,00,000 వదలి వేయండి. రు. 3,50,00,000 లకు ఆశించితే రు. 6 కోట్ల వరకు additional assessmcnt వచ్చింది కనుక దీని విషయం పునరాలోచించవలసిన అవసరం ఉన్నదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రు. 2,50,00,000 లు మెరకైన సరే తప్పకుండా తగ్గించాల్సిన అవసరం ఉన్నది. మిగిలిన రాష్ట్రాలతో పోల్చి చూడమని చెపుతున్నాను. ఈ assessmtnt మిగిలిన రాష్ట్రాలలో ఎంత ఉన్నది, మన రాష్ట్రంలో ఎంత ఉన్నది ? ఎంత వరకు యిట్లా పెంచు కుంటూ పోతాము అనే విషయాన్ని స్పష్టంగా మన ఎదుట ఉంచ వలసిన అవసరం ఉన్నది. ఏ సంవత్సరం ఏ budget లో అయినా సరే భూమిమీదనే పన్నువేసే రాష్ట్రం ఈరాష్ట్రంతప్ప మరేరాష్ట్రం అవుపడడం లేదు. Uttar Pradesh Government, కామరాజ్ పథకం ద్వారా వచ్చిన ముఖ్యమంత్రిగారు ఈ Additional Wet Assessment Act ను ఉపసంహరించడం జరిగింది. కామరాజ పథకం యిక్కడికి కూడ వస్తే బాగా ఉండేదేమో, ఈ Act ఉపసంహరించే వాళ్లెమోనని నాకు మధ్యమధ్య అనిపిస్తుంది. ఏది ఏమైన

ప్పటికీ ఆది మంత్రి వర్గం యొక్క outlook, మాకు సంబంధించినంతవరకు ఈ Wet Assessment Act ను రద్దు అయినా చేయాలి, లేదా ఈ Act లో తీవ్రమైన మార్పులైనా చేయవలసిన అవసరం ఉన్నదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

లేక, మూడు కోట్ల, యిరవైలక్షలు అని వారుచెప్పారు. అయిదు కోట్ల తొంభై లక్షలు-అంటే దాదాపు ఆరుకోట్లపైచిల్లర--దీనిలో మనకు అగుపడుతున్నది. 1367 వ ఫసలీ నుంచి చూచినట్లయితే ఎనిమిది కోట్లపై చిల్లరకు పెరిగినది. ఈ రకంగా యిది దాదాపు రెండు వంతులు పెరిగినది. 1961 తో పోల్చి చూసినట్ల యితే యీ పెరుగుదలలు ఎంతో మనకు చాలా స్పష్టంగా అవుపడుతుంది. కాబట్టి, వీటన్నిటిని, యితర రాష్ట్రాలలో చేసిన మేరకే దానిని కూడా గుర్తించి, వెంటనే దీనిని ఉపసంహరించుకోవలసి వున్నదని, లేకపోతే దానికి జస్టిఫికేషన్ కూడా లేదని చెప్పవలసివస్తుంది. అంతేగాక, దీనికి అనేక కారణాలను కూడా వారు చెప్పడం జరుగుతున్నది. కాని, ప్రస్తుతము మన రాష్ట్రములోనున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అయినా దీనిని ఉపసంహరించుకొనడానికి ఆలోచించవలయునని మనవి జేస్తున్నాను. మన రాష్ట్రంలో టోటల్ నెటవుట్‌పుట్ ఎంత వున్నది? మనం ఎక్కువ పన్నులను మాత్రం వేసేస్తున్నాం. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూచినప్పుడు మనం ఎంత ఎక్కువగా పన్నులను వేస్తున్నామో తెలుస్తుంది. ఇతర రాష్ట్రాలలో నెటవుట్‌పుట్ పర్ ఏకర్ ఎంత వున్నది? ఆల్‌ఇండియా ఇండెక్సు ప్రకారం చూసినప్పుడు ఆయా రాష్ట్రాల స్థానం ఎక్కడ వున్నది? ఈ విషయాలను స్పష్టంగా తెలుసుకుంటే యిప్పుడు మన రాష్ట్రములో వున్న పరిస్థితులు, పన్నులభారం కూడా తెలుస్తాయి. అన్ని రాష్ట్రాలలోకి తక్కువ నెటవుట్‌పుట్ వున్నది మనరాష్ట్రంలోనే. అటువంటప్పుడు నెటవుట్‌పుట్ వుండికూడా అన్ని రాష్ట్రాలలోకంటే ఎక్కువ పన్ను మాత్రం వేయ డానికి ఎందుకుముందుకు వస్తున్నారు? ఇది ఏమి న్యాయం అని నేను ప్రశ్న వేస్తున్నాను.

కేరళలో నెటవుట్‌పుట్ పర్ ఏకర్ 445.44. ఆలిండియా ఇండెక్సుతో పోల్చి చూసినట్లయితే----271.3 వున్నది. అస్సాంలో నెటవుట్‌పుట్---347.78 ; ఆలిండియా ఇండెక్సు--216.5 వున్నది. వెస్టు బెంగాల్ నెటవుట్‌పుట్--313.21 ; ఆలిండియా ఇండెక్సు--195. మద్రాసులో నెటవుట్‌పుట్--232.87 ; ఆలిండియా ఇండెక్సు--173.1. కాశ్మీరులో--231.11 ; ఆలిండియా ఇండెక్సు--143.9. ఒరిస్సాలో---130.30 ; ఆలిండియా ఇండెక్సు--111.25. యు. పి. లో 160.09 ; ఆలిండియా ఇండెక్సు--104 యీ విధంగా వున్నాయి. ఇక ఆంధ్ర ప్రదేశ రాష్ట్రమును చూడండి. మనది వ్యవసాయ రాష్ట్రమని, యితర రాష్ట్రాలకు ఎక్కువ ఎగుమతులను చేస్తూ ఉంటామని చెబుతూ మురిసిపోతూ ఉంటుంది మన మంత్రివర్గం. Net output per acre ఆంధ్ర ప్రదేశ్‌లో--156.65 మాత్రమే. ప్రక్కన వున్న కేరళలో 445.44 వుంటే ఆంధ్రలో 156.65 మాత్రమే. వెస్ట్ బెంగాల్‌లో 313.21 వున్నది. అంటే మనకు దాదాపు రెట్టింపు వున్నదన్నమాట. ఆలిండియా ఇండెక్సుతో పోల్చిచూస్తే 97.5 వున్నది. అంటే వ్యవసాయంమీద మనకువచ్చే ఆదాయం పైకిమాత్రం చాలా సూపర్‌ఫిషియల్‌గా కనబడుతున్నదని అర్థంఅవుతుంది. కాని, యాక్చువల్‌గా లెక్కలు చూస్తే మనకు పరిస్థితి ఏమిటో చాలాస్పష్టంగా అర్థం అవుతుంది. అలాంటప్పుడు, యీరోజు యింత తక్కువ ఆదాయం వున్నప్పుడు, యీ విధంగా రోజు రోజుకూ పాపభారంలా యీ పన్నులభారమును పెంచివేయడం ఏవిధంగా న్యాయమో నాకు అర్థం కావడంలేదు. ఈ పాపభారాన్ని అంతమొందించడానికి తీవ్రంగా ఆలోచించవలసియున్నదని మనవిజేస్తున్నాను. మంత్రివర్గం తప్పకుండా యీ విషయాన్ని దృష్టిలోకి తీసుకుంటుందని ఆశిస్తున్నాను. అలాగే అగ్రికల్చరల్ ఇన్‌కం కూడా ఒకసారి గమనించండి. మన రాష్ట్రంలో యీ ఆదాయం చాలా తక్కువగా వస్తున్నది. ఆంధ్ర ప్రదేశ్‌లో అగ్రికల్చరల్ ఇన్‌కం 1955-56 లో 373.3 వుంటే 60-61 వచ్చేప్పటికి 467.7 మాత్రమే అయినది. అంటే ఎంత

పెరిగినది ? అలాగే యితర రాష్ట్రాలలోని అగ్రికల్చరల్ ఇన్‌కంను కూడ ఒకసారి గమనించండి. గుజరాత్‌లో 203 నుండి 353.5 వరకు పెరిగినది. మధ్య ప్రదేశ్‌లో 32.7 పెరిగినది. కేరళలో 43.83 పెరిగినది. మద్రాసులో 55.7 ఇంక్రీజు అయినది. మనకంటే ఎంతో వెనకవున్న మద్రాసు రాష్ట్రములో 1955-56 లో 315 వుంటే, 1960-61 వచ్చేటప్పటికి 491.5 కు పెరిగినది. అదేవిధంగా, మహారాష్ట్రలో కూడా. 83.7 కు పెరిగిందంటే ఎంతో వెనక వుండేవారు, పెరిగారన్నమాట. ఈ రకంగా యితర రాష్ట్రాలలో వ్యవసాయదారుల యొక్క ఆదాయం పెరుగుతూ వుంటే, మనరాష్ట్రములో మాత్రం యీ వ్యవసాయ దారుల ఆదాయం రోజు రోజుకు తగ్గి పోతున్నది. ఎందు వలన యీవిధంగా జరుగుతున్నదని నేను అడుగుతున్నాను. 1955-56 నుండి 60-61 కు వచ్చేటప్పటికి మన వ్యవసాయదారుల ఆదాయం 23.5 కు మాత్రం పెరిగినది, మహారాష్ట్రలో 83.7 పెరిగినది. మద్రాసులో 55.7 కు పెరిగినది మధ్యప్రదేశ్‌లో 32.7 కు పెరిగినది. ఈ విధంగా మిగిలిన రాష్ట్రాలలో యీ అభివృద్ధి చక్కగా జరుగుతున్నదని ఈ లెక్కల వలన స్పష్టమగుతున్నది. మన రాష్ట్రంలో మాత్రం ఆ మేరకు అభివృద్ధి కనబడడం లేదు. అయితే, పన్నులు మాత్రం ఎక్కడా పెరగనంత ప్రమాణంలో పెరిగిపోతున్నాయి. లాండ్ రెవెన్యూ మన రాష్ట్రములో ఎంత ఎక్కువగా విధింపబడుతున్నదో ఒకసారి గమనించండి. దీనినిగూర్చి తీవ్రంగా ఆలోచించవలసిందిగా మంత్రి వర్గమును కోరుతున్నాను. అంతేకాదు. దీనికి పరిధానమైన కారణమొకటున్నది. మూడవప్లాను తయారు జేసేటప్పుడే మనప్రభుత్వం ఒక తీవ్రమైన పొరబాటు చేసిన దని స్పష్టంగా చెప్పవలసిన అవసరమున్నది. రాష్ట్రాలకు 'మీరు అడిషనల్‌గా ఎంత టాక్సు వెస్తారు', అని అడిగినప్పుడు మనరాష్ట్రం దాదాపు అన్నిరాష్ట్రాల కంటే చాలా ఎక్కువ టాక్సు అడిషనల్‌గా వసూలు చేయడానికి అంగీకరించినది. మన రాష్ట్రం అడిషనల్ టాక్సేషన్ ద్వారా 53 కోట్ల రూపాయిలు వసూలు చేయడానికి

అంగీకరించినది. అస్సాం 16 కోట్లు ; బిహారు 10 కోట్లు ; కేరళ 23 కోట్లు ; మధ్య ప్రదేశ్ 18 కోట్లు ; మద్రాసు 15 కోట్లు ; మహారాష్ట్ర 52 కోట్లు ; వెస్ట్ బెంగాల్ 42 కోట్లు వేయడానికి అంగీకరిస్తే, మనరాష్ట్రం మాత్రం 53 కోట్లు వసూలు చేస్తానన్నది. పరిశ్రమలద్వారా ఎక్కువ ఆదాయం మనకురాదనే విషయం మనకందరికీ తెలుసు. ఆర్.టి.సి. ద్వారా నష్టమేతప్ప లాభమేమీ రాదనేవిషయం మనకు తెలుసు. ఇంకయెక్కువగా పన్ను దేనిపైవేస్తారు ; భూమిపైనేగదా ! మిగిలిన రాష్ట్రాలతో పోల్చిచూసినప్పుడు, మనరాష్ట్రంలో అన్నిరాష్ట్రాలకంటే అధికంగా ఎందుకు పన్నులు వేయడానికి అంగీకరించింది ! దానికి కారణమేమిటోమాత్రం నాకు అర్థం కావడంలేదు. ఈ రకంగా తప్పుడు అంచనాలువేసి, తప్పుడు ప్లాన్స్‌వేసి, ఖర్చు చేసేప్పుడు మాత్రం ఎంతో దుబారా చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారిని ఎప్పుడైనా అడిగితే ఏమి తగ్గించమని అడుగుతారు. ఖమ్మం జిల్లాలో కాలేజీ మానివేయమంటారా; తుంగభద్ర ప్రాజెక్టు మానివేయమంటారా ; కృష్ణా బారేజి కట్టేటప్పుడు, దానిని మాని వేయమంటారా ; ఈ విధంగా అడ్డుసాకులు చెబుతూవుంటారు. ఏదీ మానెయ్యమనడం లేదు. దుబారాఖర్చు చాలాఉన్నది. ఈ రోజున వారుచేసే expenditure ను గనుక ఒకసారి scrtuinise చేస్తే కోట్లకుకోట్ల రూపాయిలు తగ్గించడానికి వీలవుతుంది. అనేక కార్పొరేషన్స్ పెట్టారు. వీటివలన ఫలితం మాత్రం చాలాతక్కువ. ఖర్చుమాత్రం చాలాఎక్కువగా అయిపోతున్నది. దుబారా చాలా ఎక్కువగా అయిపోతున్నది. ప్రజలపై విపరీతంగా పడుతున్న ఈ పన్నుల భారాన్ని తగ్గించడానికి అనేక మార్గాలున్నాయి. అంతేకాదు, మహారాష్ట్రలో కొత్తగా వచ్చిన ముఖ్యమంత్రి ప్రొహిబిషన్ చట్టాన్ని మార్చుతానని చెప్పాడు. ఆయన కూడా కాంగ్రెసు ముఖ్యమంత్రే. కాని, యిక్కడమాత్రం కాంగ్రెసు సభ్యులు అధిక సంఖ్యాకులు ప్రొహిబిషన్ చట్టాన్ని తీసివేయండి, ఈ పన్నులభారం మేము సహించలేము అని చెబుతున్నప్పటికి, డెస్‌పాటిక్‌గా, నిరంకుశంగా కాబినెట్ కుర్చొని

వారి అభిప్రాయాన్ని తృణీకరించినది. పాపం, వీరందరికీ సానుభూతి వున్నది.అధ్యక్ష, పన్నులు విపరీతంగా వేసేస్తున్నారు. ఎకానమీ అబ్జర్వ్ చేయ మంటే--ఏమి చెబుతారు ! ఒక యల్.డి.సి.నో పదిమంది ప్యూన్స్‌నో తీసివేసి, నలుగురు సెక్రెటరీలను వేశామంటారు ఒక్కసారిగా. ఈ రకంగా అనవసర ఖర్చునుచేస్తు, ప్రజలపై అధికంగా పన్నుల భారాన్ని రుద్దడం జరుగుతున్నది. ఈ అడిషినల్ సెట్ అసెస్‌మెంటును రద్దుచేసి, యిప్పుడున్న అభివృద్ధి కార్య క్రమాలను యధాప్రకారం కొనసాగించడానికి అన్ని విధాలుగా వీలున్నది. పెట్టేఖర్చు సక్రమంగా పెడితే యిది ఈ విధంగాచేయడం సాధ్యమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అందువలన దీనిని తప్పకుండా మార్చవలసిన అవసరమున్నదని మనవి చేస్తున్నాను.

అధ్యక్ష, అంతేకాదు. ఈ సందర్భములో మరొక ముఖ్య విషయాన్ని తమ ద్వారా మంత్రి వర్గం యొక్క దృష్టికి తీసుక రావలయునను కుంటున్నాను కలెక్షన్స్ చూడండి. Compare your demand with the collections you are making. సేల్స్ టాక్సులోగాని, ల్యాండ్ రెవిన్యూలోగాని కలెక్షన్స్‌ను డిమాండును పోల్చి చూడండి. సేల్స్ టాక్సులోకూడా చూస్తున్నాం. 70% మాత్రమే కలెక్ట్ అవుతున్నదని చెబుతున్నారు. డిమాండు పెరిగినకొద్దీ సంవత్సరం సంవత్సరం ల్యాండ్ రెవిన్యూ కలెక్షన్స్ తగ్గుతున్నవి. దయచేసివారి లెక్కలను ఒకసారి పరిశీలనచేసుకొన వలసిందిగా చెబుతున్నాను. నావద్ద వున్న లెక్కల ప్రకారం—బడ్జెట్ ఫిగర్సు రాత్రల్లా కూర్చుని త్రిప్పినప్పుడు కొన్ని mistakes జరిగితే జరగవచ్చును గాక. కాని essentially these are correct. ఈ విధంగా తయారు జేసిన లెక్కల ప్రకారంచూస్తే-1367 వ ఫసలీలో 16 కోట్ల 77 లక్షలు డిమాండు అయితే, వసూళ్లు 12 కోట్ల 50 లక్షలు. 73% మాత్రమే కలెక్ట్ చేయబడింది. 1368 వ ఫసలీలో 69% మాత్రమే కలెక్ట్ చేయబడింది. 1369 వ ఫసలీలో 72% మాత్రమే కలెక్ట్ చేయబడింది. 1370 వ ఫసలీలో 65% మాత్రమే కలెక్ట్ చేయబడింది.

1371 వ ఫసలీలో 74% కలెక్ట్ చేయబడింది. 1372 వ ఫసలీలో 68% మాత్రమే కలెక్ట్ చేయబడింది. ఎందు వలన యింత తక్కువ మాత్రమే collect చేయడం జరుగు తున్నది ? ఆఫీసర్సు యొక్క అసమర్థతవలనా, కాదు. పన్నుల భారం విపరీతంగా పెరిగి పోతున్నది. ఆప్పులు ఏ విధంగా పెరిగి పోతున్నాయో గోపాల కృష్ణయ్యగారు యిందాక చెప్పారు.

ఇంక కో-ఆపరేటివ్స్ చూస్తే, సొసైటీల నుండి ఆప్పులు తీసుకున్న వాడెవడూయినాడు తీరుస్తున్న పాపాన పోవడంలేదు. ఆప్పు తీసుకున్నవాడు మరొక ఆప్పు తీసుకుని దానిని చెల్లించుటకే ప్రయత్నం చేస్తున్నాడు. ఆ రకంగా వడ్డీ కట్టుకుంటూ పోతున్నారు. మర్టోరియం ప్రకటించాలని గోపాలకృష్ణయ్యగారు ప్రభేష పెట్టారు. ఆప్పులు పెరిగి పోతున్నాయని ప్రభుత్వం వారుకూడా అంగీకరిస్తున్నారు. ఆ ప్రకారం ల్యాండ్ రెవిన్యూ కలెక్షన్స్ రోజు రోజుకు తగ్గి పోతున్నాయి. 100% పెట్టా ఘానడం ఎందుకు, 68% మాత్రమే వసూల్లు అయినవని అనడం ఎందుకు ? Why don't you make that 68% as your demand. ఆప్పుడు ఖచ్చితంగా అంత వసూలు అవుతుందిగదా 24 కోట్లకు 16 కోట్లు వసూలు అయిందనుకోండి. Make your demand to 16 crores. You willget cent per cent collections, that will be a credit to you as well as to your officers.

ఇవన్నీ పెంచుకుంటూ పోవడంవల్ల ప్రజలు భరించలేని పరిస్థితిలో వున్నారు. ఈ Additional Assessment Act ను తప్పకుండా రద్దు చేయవలసిన ఆవసరం వున్నది. ప్రజల్లో వున్న తీవ్ర వ్యతిరేకత చూస్తునే వున్నాము. ప్రభుత్వ పాలసీలను అమలు చేయడంలో వచ్చిన ఆవక తవకలవల్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనేక పార్టీలు విశ్వనాధం గారు, లచ్చన్నగారి పార్టీ అందరూ కూడ

భరించలేము, ఉప సంహరించండి అని గగ్గోలు పెట్టి చెబుతున్నారు. కమ్యూనిస్టు పార్టీ చెబుతున్నది. చట్టంలో తీవ్రమైన మార్పులు చేయకపోతే ప్రమాద పరిస్థితులు వస్తాయి. ప్రజల్లో వచ్చిన అసంతృప్తి శాసన సభ్యులుతప్పకుండా ప్రతిబింబించ వలసిన అవసరం వుంది. అటు ప్రక్క కూర్చున్నా - ఇటు ప్రక్క కూర్చున్నా ప్రజలు common ప్రజలు అందరికే ఒక్కటే. ఈ నాడు తక్కువ లోన్సు కూడ చెల్లించలేని పరిస్థితి వస్తున్నది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఆ చట్టమును సంహరించుట, ఇదివరకు తీసుకున్న సత్యగ్రహ కార్య క్రమాన్ని పునరుద్ధరించ వలసిన అవసరం వస్తూన్నది. ప్రభుత్వం వెంటనే తగుచర్య తీసుకోకపోతే మా కర్తవ్యం మేము నెరవేర్చక తప్పదు. ప్రజలతో వుండి, ప్రజల హక్కుల కోసం నిలబడే పార్టీలన్నీ కూడ తప్పకుండా ప్రజలను రక్షించడానికి, యీ శాసనం నుంచి కాపాడడానికీ పూనుకోవాలని కోరుతూ, దానినుప సంహరించు కోవాలని కోరుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. పర్వత రెడ్డి (పెద్దవూర) :- అధ్యక్ష, ఈ అదనపు శిస్తు చట్టం చేసే సందర్భంలోనే పక్షి పక్షం నుంచి పక్షిప్రభుత్వ పక్షం నుంచి ఉన్న సభ్యు లంతా కూడా తీవ్రమైన అభ్యంతరం చెప్పారు. ఇది రైతులకు అనర్థ దాయకమైనది, వారిని నష్ట పరచేది కాబట్టి అసలు అది తీసుక రాకూడదని అన్ని వైపుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అయితే, యిది చట్టం రూపంధరిం చేముందు మన దేశంలో వచ్చిన అత్యవసర పరిస్థితి వల్ల ప్రతి పక్షాలు సత్యాగ్రహం చేయాలనేది విరమించి రైతుల యిబ్బందులు ప్రభుత్వ దృష్టికి తీవ్ర తరంగా తేవాలని పెద్ద ప్రదర్శన చేసి వేలాది లక్షలాది సంతకాలతో ప్రభుత్వానికి, శాసన సభకు అర్జీలు పెట్టు కోడం జరిగింది. అత్యవసర పరిస్థితి దాపరించడం వల్ల దానిని రైతాంగం మీద రుద్దడం జరిగింది దీని వల్ల రైతాంగం చాల యిబ్బందులకు గురికావలసిన పరిస్థితి ఏర్పడింది. గత

సంవత్సరం ఏర్పడ్డ పరిస్థితి వల్ల రైతులు ఎన్ని యిబ్బందులున్నప్పటికి. మోయలేని భారమైనప్పటికీ చెల్లించడం జరిగింది. శాసన సభలో యింత ప్రతిరేకత చూపి నప్పటికీ రైతులు ఎలాంటి ఆందోళన లేకుండా చెల్లించారు, ఒక సంవత్సరం చెల్లించడం జరిగి పోయింది, ఏమంత శిస్తుభారం లేదు, కాబట్టి రద్దు చేయనవసరం లేదనే ధోరణిలో జవాబు వస్తుందని మేము అనుకుంటున్నాము. మేము యీవిధంగా ఆక్కడక్కడ కూడ జరిగింది. ఇది చాల అన్యాయమైన విషయం, ఈ చట్టం వల్ల అదనంగా పెరిగింది 3-4 కోట్లని ఒక సారి, 5-6 కోట్లని ఒకసారి ---- లెక్కలు చెబుతున్నారు. మా ప్రాంతాలలో నూటికి నూరు పాళ్లూ పెరిగింది. మెట్ట భూముల మీద 75 % అని చట్టం లోనే వున్నది, మాగాణిలో 100 కు 10%, 12% కూడ పెరిగింది, పండి పార్కిజెక్టు క్రింద 12 వేల ఎకరాల ఆయకట్టు వుంటే లోకల్ సెస్ లతో కలిపి 1 లక్ష 65 వేల రూపాయలు కట్టినారు. ఈ నాడు 1 లక్ష 65 వేలకు పెరిగింది అక్కడ 8 నుంచి 9 రు. లకంటె ఎక్కువ rates లేదు. Maximum rate 12 రూ లు వుండేది. ఈ నాడు ఎకరాకు local ceass తో 20 రూ. లు వసూలు చేస్తున్నారు, కొన్ని సంబర్స్‌లో 100% కంటే ఎక్కువ గానే తగులు తున్న ఘటనలు వున్నాయి. పెండ్లిపాకల పార్కిజెక్టు వున్నది. దాని క్రింద 6 వేల ఎకరాల మాగాణినమోదయి వుంటే దాని క్రింద 4 వేల ఎకరాలు కూడ ఎన్నడూ సాగుకాలేదు. ఈ చట్టము అమలు చేయడం లో కూడ కొన్ని లోపాలు జరిగాయి, ఆ భూమిని రెండవ తరగతి క్రింద చేర్చి ఎకరాకు 22 రూపాయిలు వసూలు చేయడం జరిగింది. అది మేము కలెక్టరు దృష్టికి తెచ్చాము. 5 వేల ఎకరాలు నమోదయివుంది, కాబట్టి రెండవ తరగతి క్రిందకు వస్తుందని 22 రూపాయిలు వసూలు చేసారు. 56 వేలు ఆయకట్టు నిర్ణయంవుంటే అదనపు శిస్తు వల్లఒక లక్ష25 వెల శిస్తుపెరిగింది. 100% శిస్తుపెరిగిందని చెప్పక తప్పదు. రైతులమీద భారం తీవ్రంగా పడింది. గతసంవత్సరం రైతులు తీవ్రమైన యిబ్బందులు ఎదుర్కొనవలసి వచ్చింది. గ్రామాల లోసంవత్సరం

శిస్తులు వసూలు చేయని రోజు లేదు. బకాయిలు మున్నగు వసూళ్లతో రైతాంగము ఆందోళన చెందుతున్నారు. ఆనాడు రైతాంగం శిస్తు చట్టము రద్దు చేయించుకోవాలని ఎంత పట్టుదలతో వున్నారో అదే పట్టుదలతో యీనాడు కూడ వున్నారు. దేశంలో అత్యవసర పరిస్థితి వచ్చినందు వల్ల రైతాంగము ఓర్పు వహించి గత సంవత్సరం చెల్లించారు, కాని ఈనాడు చెల్లించే పరిస్థితిలో లేరు. పంటలు పోయాయి, పరిస్థితులు తీవ్రంగా వున్నాయి. ఒక వైపు నదులు పొంగి నష్టమైంది, ఒక ప్రాంతములో వర్షాలు లేక యిబ్బందులకు గురువుతున్నారు తెగుళ్ల తగిలి కొన్ని చోట్ల 5-10 బస్తాల కంటె ఎక్కువ పండ లేదు. రైతుల ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం మెరుగుగా లేదు. గత 15 ఏండ్ల నుంచీ ప్రతి సంవత్సరం కూడ రైతు మీద భారం పెంచుతూనేవున్నాము. మనకు స్వరాజ్యం వచ్చిన తరువాత శిస్తు పెంచని సంవత్సరం గాని, కానన సభ period గాని లేదని మంత్రిగారు దృష్టికి తెస్తున్నాను. ఇప్పుడు భరించలేని పరిస్థితి వచ్చింది. ఈ నాడు emergency పోయింది, యధా పరిస్థితులు ఏర్పడ్డాయి. మన పక్క వున్న రాష్ట్రాలలో ప్రజలమీద అధిక శిస్తులు రద్దు చేసుకున్నారు. అదే విధంగా మనంకూడ చేయవలసిన అవసరమున్నది. పన్నులు వేయి వద్దని మేము చెప్పడం లేదు. ప్రభుత్వానికి డబ్బు కావలసినదీ, కాని మోయగలిగినవారి మీద వేయాలి. సెంటు, కుంట వున్నవారికీ పంద ఎకరాల మాగాణి వున్న వారికి ఒక పద్ధతి లో వేయడం సరికాదని చెప్పాము. ఈ నాడైనా ఆ విధంగా మార్పులు చేస్తే సంతోషముతో సహకరిస్తాము. అధిక శిస్తు చట్టాన్ని ఉపసంహరించు కోవలసిన అవసరం ఎంతైనా వున్నది. అది మాశ్రేయస్సే కాదు, ప్రభుత్వం శ్రేయస్సు, ప్రజల శ్రేయస్సు. రైతుదేశానికి వెన్నెముక, దేశానికి మేలు చేసినాడు, రైతులేనిది రాజ్యం లేదని మంత్రి వర్యులు కూడ చెబుతారు, రైతుల తోనే రాజ్యం వుందంటారు. కాని, అన్ని వైపుల నుంచి రైతుల మీద భారం వేస్తున్నారు. ఏపన్ను వేసినా గ్రామాలలోని రైతులే అనేక బాధలు పడుతున్నారు. పంచాయతీల ద్వారా వేసే

పన్నులు కాని ఏరకాలైన పన్నులు చూచినా అన్నీ రైతుకే ఇవ్వ వలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి, అందు వల్ల ఈ నాడు రైతు పన్నులు భరించే పరిస్థితులలో లేరు. మరొక సారి తీవ్రంగా ఆలోచించి ఈ చట్టాన్ని రద్దు చేయవలసిన అవసరం ఉందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం పరిస్థితులు మరీ అధ్వాన్నంగా ఉన్నాయి, ఈ పన్ను భారం బంజరు భూములు చేసుకునే రైతులపై తీవ్రంగా పడుతొంది. Maximum rates వేసి దానికి అధికశిస్తు రూపేగా కడితే ఒక ఎకరం చేసుకునే రైతు కూడా 24, 25 రూపాయిలు చెల్లించవలసి వస్తుంది, ఈ పన్ను పంటకు పెట్టిన పెట్టుబడి పోతే సోరెడు గింజలు కూడా లేకుండా కళ్లంలో నుంచి గుడ్డ నెత్తిన వేసుకొని రావలసి ఉంటుంది, రైతులు మోసారు కాబట్టి మోయ గలుగుతారు అనుకొని మెజార్టి ఉంది కదాఅని ఈ చట్టాన్ని ఇలాగే కొనసాగిస్తే తీవ్రపరిణామాలను మీరే స్పష్టించిన వారవుతారని మనవి చేస్తూ ఈ చట్టాన్నీ ఉప సంహరించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్ష, ఆదనపుశిస్తుల సమస్యమీద ఇదివరకే మనం బిల్లు చర్చించుకున్నపుడు దాని అవసవ్యత గురించి అనావశ్యకత గురించి అక్రమ సూత్రాల గురించి చాలా విపులంగా చర్చించాము. ప్రభుత్వం తనకు డబ్బుకావాలి కాబట్టి డబ్బు సంపాదించడమే తన ప్రధానకర్తవ్యం కాబట్టి అదనపు శిస్తులను వేయక తప్పదనే దృక్పథంతో తనకుఉన్న మెజార్టీని ఉపయోగించుకొని కార్యక్రమం నడిపి స్తోంది. ఇప్పుడే గౌరవసభ్యులందరు చెప్పినట్లు, ఒక ఏడాది శిస్తులు వసూలు అయినాయి కాబట్టి ఇక ఎందుకుబాధ, దానిని సాగించుకుంటూపోతే సరిపోతుందనే అభిప్రాయంతో ప్రభుత్వం ఉన్నట్లుగా గవర్నరుగారి ఉపన్యాసానికి కృతజ్ఞతచెప్పే తీర్మానం సందర్భంలో ముఖ్యమంత్రిగారు చెప్పినటువంటి సమాధానం బట్టి ద్యోతకం అవుతుంది. క్రిందటి సంవత్సరం శిస్తులు వసూలు అయినాయి అంటే ప్రత్యేకమైన

పరిస్థితులు దేశంలో ఏర్పడ్డాయి. చైనా దురాక్రమణ అప్పుడే రావడం, దేశంలోని ప్రజలందరు అలజడిచెంది ఏదిఏమైనా ఏత్యాగాలకైనా నిలబడి దేశాన్ని రక్షించు కోవాలనే సంకల్పంతో ఆవేశంతో ప్రతిపక్షాలవారు వేరువేరుగా తలపెట్టిన ప్రజోద్య మాలను నిరమించుకోవడానికి పర్మిటించడం, ప్రజలుకూడా అది న్యాయమైన ఆలోచన అని అభిప్రాయపడి ఎక్కడివాడక్కడ ప్రభుత్వ విధానానికి తల ఒగ్గడం జరిగింది కాని ప్రజలు ఇష్టపడ్డారు, అందువల్ల ఫరవాలేదు, వసూలు అవుతుంది అనుకోవడం సరియైన పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. ప్రజలు అక్కడక్కడ శిస్తులు చెల్లించా రంటే గతిలేక గత్యంతరంలేక చెల్లించడమేకాని ఇష్టపడి చెల్లించారని అనుకోవడం మంచి ఆలోచన కాదని ప్రభుత్వం గమనించాలి, ఇపుడున్న పరిస్థితులలో అదనపు శిస్తును దేనిపై ఆధారపడి వేసారు ? ప్లానింగ్ కమీషన్‌వారు చెబుతున్నారు కాబట్టి ప్లాన్‌కు డబ్బు కావాలి కాబట్టి ఏ రూపంగానైనా డబ్బు సంపాదించడమే ధ్యేయం అనుకొని ఏ వస్తువు మీదనైనా వ్యాపారం మీదనైనా శిస్తువేసినపుడు కనీసం పరిగణించ వలసిన ధర్మాలనుసైతం ప్రభుత్వం విస్మరించడం శోచనీయమైన విషయం. ప్రపంచంలో ఎక్కడా జరుగని అపరూపమైన విపరీతమైనా సూత్రాలు అదనపు శిస్తుల బిల్లు సంబర్భంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అవలంబించింది. భూమియొక్క సారంకాని భూమిమీద పంట విలువకాని వ్యవసాయ పంట పండించడానికి అయిన ఖర్చునుకాని రైతుకు ఎంత మిగులుతుంది అనే లెక్కతోకాని నిమిత్తం లేకుండా ఎంత డబ్బు కావాలనుకున్నారో అంతా భూమిమీద వేయాలి, అట్లా వేస్తేనే డబ్బు వస్తుందిఅనే సూత్రం పట్టుకొని పథకం తయారుచేసారే కాని రివెన్యూ బోర్డువారు చేసిన సూత్రాలు కాని సెటిల్మెంటు యాక్టులో చెప్పిన ధర్మాలుకాని అన్నీవిస్మరించి విపరీతంగా ప్రపంచంలో ఎక్కడా కనివిన ఎరుగని సూత్రాలు ఇందులో ఇమిడ్చారు. ఇవి అక్రమమైన సూత్రాలని చెప్పక తప్పదు. ఇందులో ధరలకు సంపూర్ణంగా స్వస్తి చెప్పారు. యుగయుగాలుగా మనకు 14 తరాలు వుంటూవుండేవి, మెట్ట

భూముల విషయంలో దేనితోను నిమిత్తం లేకుండా ఎవరెంత శిస్తు కడుతుంటే అదనంగా రూపాయికి పది ఆణాలు కట్టాలని ఒకేసూత్రం ఏర్పాటు చేశారు. మాగాణి భూములవిషయంలో తరతరాలుగా వస్తున్న భూసారాన్ని బట్టి ధరల విభాగం సూత్రాన్ని పద్ధతిని సమూలంగా నాశనంచేసి ఆయకట్టునే ప్రాతిపదికగా చేసుకుని పల్లపు భూములన్నిటిని నాలుగు భాగాలు చేసి ఒక్కొక్క భాగానికి ఒక్కొక్క రేటు వేయడం ఊహించడానికి వీలులేనిది. న్యాయానికి ధర్మానికి ఏవిధంగా పరిశీలించినా చెల్లని సూత్రాలు ఏర్పాటు చేశారు. రెండువేల ఎకరాలు ఆయకట్టుదాటిన సీటి వనరుల కిందసాగుబడి అయితే first group అని 22 రూపాయిలు రేటు పెట్టారు. పౌరపాటునో గ్రహపాటునో రూపాయికి రూపాయి శిస్తు పెరుగుదల చట్టంఅని పేరు పెట్టి రూపాయికి ఆరు రూపాయిలు కూడా వసూలు నేస్తున్నామనే సంగతి ప్రభుత్వం గమనించిందనే అనుకుంటాను. అదితెలిసే ఈ సూత్రం పెట్టి లాకోడానికి conditoins ఏర్పాటు చేసినట్లు కనిపిస్తోంది. శ్రీకాకుళం జిల్లాలో జమీందారులచే చేదింపబడిన రైతులను ఉద్ధరిస్తామని Rent Reduction Act తెచ్చి ఎకరానికి మూడు రూపాయిల రేటువుంటూంటే అవన్నీ 500 ఎకరాలు మించిన ఆయకట్టులోని భూములకు కారణంచెప్పి సోంపేట, శ్రీకాకుళం, నరసన్నపేట, టెక్కలి తాలూకాలలో వాటన్నింటికి రూ. 8 లు కట్టేచోటు రూ. 18 లు వసూలు చేస్తున్నారు. మీ అదనపు పన్నుల చట్టం ప్రకారం ఎన్ని రేట్లు పెరిగిందో ఆలోచించండి, మూడు రూపాయిలు పన్నుకట్టే పేదరైతు 500 ఎకరాల ఆయకట్టుకు మించిన ఏరియాలోనికి పొలం వచ్చింది కనుక రెండవ గ్రూపులో రూ. 13 లు కట్టాలని చెప్పి వసూలు చేస్తున్నారు. రూపాయికి రూపాయే అదనపుశిస్తు అని చెప్పడం, రూపాయికి రూపాయి వేయడమే అన్యాయం, అక్రమం అని లోకంఅంతా అంటూంటే, ఆశ్చర్యంగాఉంది. లెక్కలుచూస్తే రూపాయికి మూడు రూపాయిల నుంచి ఆరు రూపాయిల వరకుకూడా రేట్లు పెరిగాయి. దేనిని బట్టివేస్తున్నారు? ఆయకట్టును

బట్టి వేస్తున్నారు. రెండు వేల ఎకరాల ఆయకట్టు క్రింద చవిటి నేలవస్తే అది రేగడినేల క్రింద మారిపోదుఅనే సంగతి ప్రభుత్వానికి కూడా స్పష్టంగా తెలుసు ననే నావిశ్వాసం, ఆయకట్టును బట్టి భూమియొక్క సారనీరసాలు మారిపోవు. నీరు సరఫరా అనేది పొలంమీద వేసిన విత్తనాన్ని మొలిపించడానికి, మొలిచిన మొక్క బ్రతకడానికే కాని ఆయకట్టును బట్టి భూమిసారం పెరుగుతుంది. పంటలు పెరుగుతాయి, అధికపంటలు వస్తాయి అని ఆలోచనచేయడం చూస్తే మూడవ పర్యాయాశిక లోఉన్న మంత్రులు ఊడిపోయాయాఅని చెప్పవలసి వచ్చినందుకు క్షమించాలని మనవి చేస్తున్నాను, ఇది ఆకర్రమమైన సూత్రం. ఎవరిమీద వేయాలని కాదు. ఏసూత్రం మీద అధికపన్ను వేస్తున్నారని నామనవి. భూమిబలపండిందనా, ఆదాయం పెరిగిందనా ? రూ. 100 లు ఆదాయం పెరిగింది, అందులో రూ. 90 లు పుచ్చుకుంటానని వాదిస్తే కొంతపరకైనా ఆలోచించడానికి వీలుంటుంది. అంతే కాని భూమిమీద వచ్చే ఆదాయంతో నిమిత్తం లేకుండా పంట విలువతో నిమిత్తం లేకుండా అదనంగా డబ్బు కావాలంటే పబ్లిక్‌గా దోపిడే చేసుకుంటామని చెప్పడం తప్ప మరొకటి లేదు. అధికారం ఉందని మెజార్టీ ఉందని గవర్నమెంటు మీ చేతులలో ఉందని డబ్బు కావాలి, ఏ పద్ధతైనా మాకు నిమిత్తం లేదు, జబర్దస్తీగా వసూలు చేయడమే మాకర్తవ్యం అనుకుంటే కాలం తారుమారు అవుతుంది. అనేకం చూచాము. జమీందారీ పద్ధతి ఎందుకుపోవాలి అనుకున్నాము ? జమీందారీ విధానం రద్దు కావాలనే ఉద్యమాన్ని కాంగ్రెసు అధికారంలోనికి వచ్చిన తరువాత ఎందుకు అంగీకరించారు ? రైతులను పంటలు పండుతున్నాయా లేదా, వారు బ్రతుకుతున్నారా లేదా, వారి బిడ్డలు చదువుకునే ఆస్కారం ఉందా లేదా, అనే విచక్షణ లేకుండా జమీందారులు రైతులను జలగల్లా పీడిస్తున్నారు కాబట్టి ఆ పద్ధతిపోతే గవర్నమెంటుకు రైతులకు మధ్య దళారీ విధానం ఉండకూడదని రైతుల కష్టసుఖాలు ఆలోచించి న్యాయమైన శిస్తు నిర్ణయం చేయడం అగత్యంఅని గుర్తించికదా కాంగ్రెసు

స్వరాజ్య సంపాదనా నంతరం జమీందారీ విధానం రద్దుచేయడానికి సంకల్పించింది. ఆ సూత్రాన్ని సిద్ధాంతాన్ని దిగవిడిచి ప్లానింగ్ రాజ్యంలో కొట్టుకుపోతూ పిచ్చివారి మాదిరి ఆలోచన లేకుండా వ్యవహారంచేసే ఈ పద్ధతిని ప్రజలు ఎంతోకాలం సహిస్తారనుకుంటే సహించరని మనవి చేస్తున్నాను. ఇదేదో సాగిపోతోంది, మనకు ఎవరూ ఎదురులేరు అనుకుంటే ఒక్కసారే వస్తుంది రాబందు లన్నిటికి గాలివాన ఆ గాలివానలో ఒక్కరాబందు కూడా బ్రతకదని మనవి చేస్తున్నాను. ఇటువంటి ఉద్యోగానికి ఇటువంటి తప్పనిసరియైన కార్యక్రమానికి ప్రజలను రెచ్చ గొట్టడం ప్రజాస్వామికానికి కాని ఆ సిద్ధాంతానికి కట్టుబడివున్న ఏ ప్రజా ప్రభుత్వానికి తగని పనిఅని మనవిచేస్తున్నాను. తీవ్రంగా ఆలోచించాలి. ఈ రోజున కలెక్టర్లు సమావేశం ఎందుకు పెట్టారో, అక్కడ ఏమి చర్చించారో నాకు తెలియదు. శ్రీకాకుళం కలెక్టరు వచ్చిన వెంటనే ఆ జిల్లా శాసనసభ్యులందరిని ముఖ్యమంత్రిగారు పిలుస్తారని పత్రికలలో వార్తవచ్చింది. ఆ జిల్లాలోని వరదనష్టాలను గురించి పరిస్థితులను గురించి శాసనసభ్యులతో ఆలోచిస్తారేమో అనుకున్నాము: మూడు రోజులు కలెక్టర్లు ఉండి వెళ్లిపోయారు. ముఖ్యమంత్రిగారిని కొందరు అడిగితే నేను ఎవరికి చెప్పలేదు, పత్రికలలోనికి ఎట్లా వచ్చిందో తెలియదు అన్నారట. దానికి సమాధానం నేను అడుగ దలచుకో లేదు. దానిగురించి కాదు ఈ విషయము మనవిచేసేది నయాపైస నుంచి బకాయిలు వసూలు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినట్లుగా తెలుస్తున్నది. వారిధర్మాన్ని వారు నిర్వహించడానికి ప్రయత్నిస్తారు. మంత్రి వర్గము చెప్పిన ఆర్డర్సును వారు అమలులో పెట్టాలి. ప్రజలు తాము భరించుకొనే పరిస్థితి ఎప్పుడైతే దాటినదో అప్పుడు దానిని తిరస్కరించవలసివస్తుంది. ఏ రూపములో తిరస్కరిస్తారవి చెప్ప టము ఇది సమయము కాదు. చెప్పేదానికి వీలులేదు. తప్పనిసరిగా తీవ్రమైన ప్రతి ఘటనను ఎదుర్కొనవలసిన అవసరం వస్తుంది. ముఖ్య మంత్రిగారు ఏమైనాసరే

ఆదనవు భూమిశిస్తు చట్టాన్ని ఉపసంహరించుకొనడము లేదని చెప్పారు కాబట్టి అల్లిపురం క్యాంపు జైలులాంటిది తయారు చేసుకొన్నారో ఏమో తెలియదు. తీవ్ర మైన ప్రతిఘటన తప్పదని మనవిచేస్తున్నాను. జాగ్రత్తగా ఆలోచించాలి. ఒక ప్రక్క ఆదనపు శిస్తు, రెండవ ప్రక్క నీటి తీరువాను పెంచేశాసనము తెచ్చారు. భూమి అంచే విసుగెత్తి, భూమి ఆక్కరలేదు. దీనిలో బ్రతకలేము అనే పరిస్థితికి ప్రజలను నెట్టే దానికి ప్రభుత్వము ప్రయత్నము చేస్తోందని మనవి చేస్తున్నాను. ఇదిఅంతా ప్లానింగు కమీషన్‌వారి ప్రయత్నము. మనకు స్వరాజ్యమువచ్చినది. ప్రజారాజ్యము అని చెప్పుకొంటున్నాము. మన దేశాన్ని పాలన చేస్తున్నది పార్ల మెంటు శాసన సభలు అనుకొంటే పొరపాటు అనేది అర్థమవుతుంది. ఇటీవల జరిగిన సంఘటనలను గమనించేవుంటారు. వ్యవసాయాభివృద్ధి గురించి. on the spot నిర్ణయాలు తీసుకోవడానికి ప్లానింగు కమీషన్ ఒక High Power Committee ని వేసినది అని ఒక వార్త చదివాము. దాని అర్థము ఏమిటి ? ప్లానింగు కమీషన్ చెప్పినది పార్లమెంటు, శాసన సభలు శిరసా వహించి నడచు కోవలసినదేనా ? లేకపోతే ఏరాష్ట్రములో కూడ ఏ మంత్రి వర్గము నిలబడే దానికి, వ్యవహారము చేసేదానికి ఆస్కారము లేదని రుజువు అవుతోంది. నాకు వున్న కొద్ది అనుభవము దృష్ట్యా చెప్పగలుగుతున్నాను. మంత్రి వర్గము చేసిన తీర్మానాలను ప్లానింగు కమీషన్ వీటో (Veto)చేస్తుంది. దానిని బట్టి యెవరు వరిపాలన చేస్తున్నది తెలుస్తుంది. ప్లానింగు కమీషన్ భూతములాగ పెరిగి పోయింది ఇట్లా వుంటుందని అనుకోలేదని నెహ్రూగారు అన్నట్లుగా పత్రికలలో స్పష్టముగా ప్రకటనలు చేశారు. యెవరైతే ప్లానింగు కమీషన్‌ను సృష్టించారో, యెవరైతే దీనికి చైర్‌మన్‌గా వున్నారో వారికే ఇది ఒక మహా భూతములాగ కన్నిస్తోంది అట్లా అంటూనే దానిని సవరించడానికి వారు సిద్ధముగా లేరు. అది ఒక చిత్రము. ప్లానింగు కమీషన్ ప్రజల అవసరాలను గమనించే ప్లానును తయారు

చేయడమా లేక ప్రజల అవసరాలతో నిమిత్తము లేకుండా ప్లానును తయారు చేయడమా అని అడుగుతున్నాను. ఆహారోత్పత్తి సరిగా లేదు. మైనరు ఇరిగ్రిగేషన్ మరమ్మత్తుకు ఇప్పుడు కావాలని ఆర్థిక మంత్రిగారు, వ్యవసాయ మంత్రిగారు అంటున్నారు. 2 ప్రణాళికలు పూర్తి అయి, శివ పంచవర్ష ప్రణాళిక నవ సంవత్సరములో వున్నాము. మైనరు ఇరిగ్రిగేషన్‌ను మరచిపోయినాము అని ఇప్పుడు జ్ఞాపకము వచ్చింది. దేశములో కోట్లకొలది రూపాయలు లగలబెట్టిన తరువాత ఇప్పుడు జ్ఞాపకము వచ్చింది. ఇవన్నీ యెందుకు మనవి చేస్తున్నాను అంటే ప్లానుకు డబ్బు చాలదు కాబట్టి అదనపు శిస్తులు వేస్తామని ప్లానింగు కమీషన్ వారు చెబుతున్నారు. ప్లానును దుబారా చేస్తున్నారు. దుర్వినియోగము చేస్తున్నారు. ఉపయోగము లేనివాటి కోసము కోట్లకొలది రూపాయిలు ఖర్చుపెట్టి డబ్బు చాలదు ప్రజల నెత్తిపైన వేస్తాము అంటే యెవరు సహిస్తారు. ఈ 3 ప్రణాళికలలోను 15, 16, వేల కోట్ల రూపాయల వరకు ఖర్చు పెట్టారు. పల్లెజలకు తాగేదానికి మంచినీళ్లు లేవు. తినే దానికి ఆహారము లేదు. ఈ రెండు ప్రణాళికల ఫలితాలు ప్రజలకు అందలేదని పేదవారు మరింత పేదవారు అయినారని, గొప్పవారు మరింత గొప్పవారు అవుతున్నారని కాంగ్రెసు కమిటీ మీటింగులో ప్రధాన మంత్రిగారు ఒప్పుకొన్నారు. 3, 4 ప్రణాళికలు పూర్తిచేస్తేగాని స్వర్గలోకానికి పంపించలేము అని ఉపన్యాసాలు చేస్తున్నారు. ఇది ఏమి చిత్రము, ప్లాను అని పేరుపెట్టి ప్రజలను పీడిస్తున్నారు. ప్లానువల్ల ఫలితము లేదని ఒప్పుకొంటూ, దుబారా అవుతోందని ఒప్పుకొంటూ, దానిని సవరించడానికి ఒప్పుకోకుండా శిస్తులపైన శిస్తులు పెంచడము ఇవన్నీ ఎందుకు వచ్చిన పన్నులు. ప్రజలకు దీనివల్ల వచ్చిన ఫలితము ఏమిటి అడుగుతున్నాను. అందువల్ల ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్లానును సవరించ వలసిన అవసరంవున్నదని మనవిచేస్తున్నారు. మనరాష్ట్ర ప్రభుత్వముతో ధైర్యముతో సాహసించి చెబితే కామరాజు కత్తెర వారిమీద పడుతుందని భయపడున్నారో ఏమో నాకుతెలియదు.

34, 35 డాక్టర్సు లేని ప్రాథమిక హెల్తు సెంటర్సుకు ప్రారంభోత్సవాలు, డిన్నరు పార్టీలు జరిగిపోయినవని మన హెల్తు మినిష్టరుగారు చెప్పిన సమాధానలలో వున్నది. ప్లాను అని పేరుపెట్టి ప్రజలను పీడించకండి. ప్రజలు సహించరానిది తప్పని సరిగా ప్రతిపుటించక తప్పదు. దానివల్ల వచ్చే పరిణామాలకు ప్రభుత్వమే దాధ్యత కావలసిఉంటుంది. అటువంటి ప్రమాదము రాకుండా వుండేదానికి మర్యాద తెలిసి ప్రజాభిప్రాయాన్ని గుర్తించి దీనిని రద్దుచేసుకోవలసినదిగా మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ టి. కె. అర్. శర్మ :--అధ్యక్ష, అదనపు శిస్తు విషయములో ఇంతకు ముందు ఈ బిల్లును తీసుకొని వచ్చినపుడు ఇది చాల అశాస్త్రీయము అని, ఆక్రమము అని, నీతివంతమైనది కాదని చెప్పినాము. అయినప్పటికి pass చేసి రైతుల పైన విపరీతమైన భారాన్ని మోపడము జరిగింది. గవర్నమెంటు ఒక పన్ను వేయాలని సూచిస్తే రెవెన్యూ బోర్డు విపరీతమైన వ్యాఖ్యానాలు ఇస్తూ నాలుగింతలు పన్నుపడే సూచనలు చేయడము జరిగినది. ముఖ్యముగా సీటి తీరువా విషయముతో అవకతవకలు ఎక్కువగా వున్నవి. రాజు రాయి వేయమంటే బంట్రోతు బండ వేసినట్లుగాపుంది ఈనాటి ప్రభుత్వ పద్ధతి అని మనవి చేస్తున్నాను. సీటి తీరువా విషయములో ప్రభుత్వము 430 జి. ఓ. ని issue చేసినది. దానిప్రకారము wet rate లో నుంచి dry rate తీసివేయగా వచ్చినది water rate అని అంటారు. దీనిని రెండింతలు పెంచాలని అన్నారు. ఇప్పుడు కొత్త ఆర్డరు ప్రకారము రెండింతలు చేయాలని అన్నారు. 10 రూపాయలు wet rate వుంటే దానిని రు. 20 లు చేయాలని అన్నారు. dry rate ఒక రూపాయి పుంటే దానిని రు. 1-75 న.పై. చేయమన్నారు. ఆ రు. 20 లలో నుండి రు. 1-75 న. పై. తీసివేసి, ఆ వచ్చిన దానిని డబుల్ చేయమన్నారు. అది water rate. ఈ

480 ఆర్డరు ప్రకారము ఈ నీటి లేరువానాలుగింతలు పెరిగే అవకాశము ఏర్పడు తోంది. అంటే రు. 20 లలో నుంచి రు. 1-75 న.పై లు తీసివేయగా వచ్చిన రు. 18-25 న.పైసలను డబుల్ చేస్తే రు. 36-50 న. పైసలు అవుతుంది అన్న మాట. ఇటువంటి water rate ఎక్కడా లేదు. గవర్నమెంటుతోను, కలెక్టరుతోను, రెవెన్యు బోర్డు సభ్యులతోను represent చేసినపుడు ఒక సూచనను చెప్పారు. " నాలుగు విధాలయిన sources వున్నవి. 1st, 2nd, 3rd, 4th class sources అని పెట్టారుకదా. మొత్తము రు. 36 లు water rate అవుతోందంటున్నారు కాని 1st class source కిందా maximum wet rate రు. 24 లు ఆ రు. 24 లకు మించిన మొత్తము అంటే ఆ పైన వున్న రు. 12 ల చిల్లర పెర్మనెంటు రెమిషన్ క్రింద వ్రాసి maximum wet rate కి మించకుండా ఏర్పాటు చేయాలని" clarification ను ఇచ్చారు. అవిధంగా Class 2, 3, 4 లతో మేగ్జిమమ్ రేటు హెచ్చుగా ఉంటే, permanent remission యివ్వమని reference వస్తే బోర్డువారు దానిని కన్సెషన్సు అని అంటున్నారు. Caliculation లో వచ్చిన పొరపాట్లనే concession అంటు న్నారు. అంతకంటే ఏమి కాదు. క్లాస్ 2, 3, 4 లలో హెచ్చు రేటు ఉన్నా పక్కా-పర్మినెంటు రిమిషన్ యివ్వమని ఆర్డరు వచ్చింది. కాని ఆ కన్సెషన్సు అను వర్తించదని బోర్డువారు clarification యిచ్చారు. వాళ్ళు చెప్పే పద్ధతిలో clarification చేసినట్లయితే class one source లో water rate 24 రు. లకు మించిపోయే పరిస్థితి వచ్చించి. ప్రభుత్వం చెప్పనిదానికి water rate చాలా వ్యతిరేకంగా ఉందని మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. water rate ఆ సోర్సు క్రింద ఉన్నటువంటి మేగ్జిమమ్ పెట్టు రేటును మించకుండా చేయా లనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆర్డర్లు పంపిస్తే బోర్డువారు ఈ విధంగా దుర్వ్యాఖ్యానాలు

చేయడంవల్ల రైతులు బాధపడుతున్నారు. ఈ విషయంలో మంత్రిగారు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

ఈ కేలిక్యులేషన్ మెథడ్‌లో కూడ చెడు వ్యాఖ్యానకు చేయబడింది. 36 లోపాయిల చిల్లర అని చెప్పారు, 36 చిల్లర వ్రాస్తే మేగ్జిమమ్ రేటు 24 అయితే. class one sources క్రింద 12 రూపాయలు Permanent remission క్రింద లెక్క వ్రాస్తే, పెస్సు caliculations వచ్చేటప్పటికి 36 చిల్లర మీద వేస్తున్నారు. 24 water rate మీద లెక్కకట్టడం లేదు పెస్సులు అంచే, రిమిషన్ యిచ్చినదానిమీద కాదని అంటున్నారు. Water rate maximum 24 రూపాయిలు అయినప్పుడు, పెస్సులు 36 రూపాయిల మీద వేయడం న్యాయమేనా ? ఇలా వేయడంవల్ల ఏవిధంగా రిమిషన్ యిస్తున్నట్లు అయింది ? ఇది విపరీతంగా కనబడటం లేదా ? దీని గురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలని కోరుతున్నాను. యీ విధంగా water rate ను నాలుగురెట్లు పెంచడం జరిగింది Dry lands విషయంలో నీటి తీరువా, చాలా ఆక్రమంగాను, చట్ట విరుద్ధంగానూ ఉన్నది, ఈ బోర్డు నిర్ణయాల ఫలితంగా దీనికి తోడు బోర్డు స్టాండింగ్ ఆర్డర్లు కూడ అలాగే ఉన్నాయి. ఎవరైనా పెర్మషన్ లేకుండా నీళ్ళు పెట్టుకుంచే 20 యింతలు వేయవచ్చు. అక్కడ ఉన్నటువంటి తహశీల్దార్‌కు అధికారాలు ఇచ్చారు. ఎవరైన ఆక్షేపణలు తెలుపుకొంచే ఆయిన 19 వంతులు remission ఇవ్వ వచ్చును. ఆవిధంగా Board Standing Orders ఉంచే ప్రభుత్వం తప్పని సరిగా 20 యింతలు వేయాలని అన్నారు. ఈ విధంగా water rate పెంచి Penality 20 యింతలు వేసినట్లు అయితే రైతులు తమ భూములు అమ్మినా పన్నులు కట్టుకోలేరు. ఈ విధమైన బాధలు ప్రభుత్వం చేసే చట్టాలవల్ల ఏర్పడుతున్నది అంతేగాక రెవెన్యూ బోర్డు వ్యాఖ్యానాలవల్ల కూడ తీవ్రనష్టం వాటిల్లుతోంది. దీనిని సరిజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మన పక్కన ఉన్నటువంటి మైసూరు రాష్ట్రంలోను తరువాత యు. పి. రాష్ట్రంలోను ఇటువంటు బిల్లులు తాత్కాలింగా మాత్రమే ప్యాసు చేశారు. దానిని ఇప్పుడు రద్దుచేయడం జరిగింది. ఇంత గోరమైన బిల్లును బీద రైతాంగంమీద రుద్దడం చాలా అన్యాయం. అందుచేత ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవలసిన ఆవసరం ఎంతైనాఉంది లేకపోయినట్లయితే రైతులు దీనిని ఎదిరించడానికి సమకడ తారనడంలో ఏమాత్రం ఆశ్చర్యం ఉండదు. అప్పుడు ఏర్పడబోయే పరిస్థితికి, ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని చెబుతూ, ఈ అవకాశం కలుగ జేసినందులకు తమకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

(శ్రీ) యన్. మోహన్‌రావు :- అధ్యక్ష : ఈ చట్టం గతసారి అసెంబ్లీలో తీసుకొని రాబడినప్పుడు, దానిని ఉపసంహరించుకో వలసిందిగా, దేశం మొత్తంలో ఉన్న రైతాంగా మంతా విజ్ఞప్తి చేసింది. రాజధానికి, రైతాంగం వచ్చి పెద్ద ఊరేగింపు ప్రదర్శన జరిపి, మెమోరాండం యివ్వడం జరిగింది. ప్రభుత్వం వాటిని దృష్టిలో పెట్టుకోకుండా, మెజారిటీ ఉంది కదా అని ఆ చట్టాన్ని ప్యాసుచేయడం జరిగింది. దానిని ఎదిరించడంకోసం, ఆచట్టంలో మార్పులు తీసుకొనిరావడం కోసం, రైతాంగం అంతా, అన్ని పక్షాలు కలసి, రాజకీయ విభేదాలు లేకుండా సత్యగ్రహం చేయాలని తలపెట్టింది. అప్పుడే చైనా దురాక్రమణ చేయిడంవల్ల, దేశభక్తిని ప్రకటించుకొంటూ, దేశరక్షణ కార్యక్రమాలలో పాల్గొనుటకు వీలుగా, ఆ సత్యాగ్రహ కార్యక్రమాన్ని వాయిదావేయడం జరిగింది. ఆ సందర్భంలోనే ప్రభుత్వాన్ని ఒకటి కోరడం జరిగింది. ప్రభుత్వం కూడ, ఆదనపు శిస్తును వసూలు చేయకుండా, తాత్కాలింగా అయినా వాయిదా వేయాలని కోరడం జరిగింది. కాని అత్యవసర పరిస్థిని, ఒక ఆయుధంగా తీసుకొని, ప్రభుత్వం, ఆ ఆదనపు శిస్తును వసూలు చేయడం ప్రారంభించిది. ఒక్క సంవ

త్సరం వాయిదా వేయమన్నా వసూలు చేయడం ప్రారంభించింది. ఇప్పటికే రైతులు చాలా చితికి పోయారు. పంటలు పాడై పోయినసి. ప్రభుత్వం వేసే పన్నులు ఎక్కువ అయిపోయినవి. రోజుకోజుకు భారం పెరగడంతో రైతులు చాలా అవస్థలకు లోను అవుతున్నారు. ఈ సంవత్సరం పంటలు సరిగా పండక పోవడం వల్ల, ముఖ్యంగా మా జిల్లాకు సంబంధించినంత వరకు, ఈ సంవత్సరంలో వర్షాలు లేకపోవడం వల్ల పంటలు పండలేదు. వరంగల్లు జిల్లా పరిషత్తు ఒక తీర్మానం కూడ చేసింది. శిస్తులు వసూళ్లలో, కనీసం రిమిషన్ అయినా యివ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. అసలు శిస్తులు పెంచడానికి, నీటి వసతిని ప్రాయణికంగా తీసుకోవాలి. అలా తీసుకొంటూ పంటల యొక్క పరిస్థిని గూడ పూర్తిగా గ్రహించాలి, కొన్ని ప్రాంతాలలో నీరు అందక పోవడంవల్ల, కాస్తోకూస్తో పండించారంటే, అవి బావుల నాధారంగా చేసుకొని పండించినదే. వీటన్నింటిని బట్టి కనీసం శిస్తు పెంచినప్పుడు న్యాయంగామ, వాస్తర దృష్టితోను చూపిన నీటికి మాత్రం ప్రభుత్వం ఎటువంటి గ్యారంటి యివ్వలేదు. ప్రభుత్వం ఎటువంటి గ్యారంటీ తీసుకోకుండా తేపన్ను పెంచుతూ, పన్ను యివ్వాలన్ని రైతుల మీద భారం వేసే పద్ధతీ చాలా అక్రమం అయినది. అందువల్ల మొత్తం సరిస్థినీ పునరా లోచన చేస్తే బాగుండేది. కాని అది జరగలేదు, ప్రభుత్వానికి డబ్బుకు కావలన్ని ప్పుడు రైతుమీద తప్పనిసరిగా పన్ను వేయడం ప్రభుత్వాన్నికి అలవాటు అయి పోయింది. దానిని అమలు జరిపేటప్పుడు క్రింది ఉద్యోగస్తులు రక రకాల వ్యాఖ్యా నాలు యిస్తున్నారని మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తూన్నాను. గతసారి మేము మంత్రి గారికి వ్రాతపూర్వంకగా ఒక విజ్ఞప్తి యివ్వడం జరిగింది. మొదటి వద్దికాల అనేదానిని Original act లో బిల్లులో తీసుకుని వచ్చారు. తరువాత Amendment లో menior channels ను తీసివేయడం జరిగింది. తీసివేసిన తరువాత అదియే Catigory క్రిందకు వస్తూంది. అనేది ఒక పెద్ద చర్చగా

తయారు అయింది. ఇది తెలంగాణాలో వరంగల్, నల్గొండ. కరీంనగర్ రైతులకు చాలా ముఖ్య సమస్యగా తయారు అయింది. దానిని తీసి 20 ఎకరాలలోపు 20 ఎకరాలపైన ఉన్నటువంటి దానినీ ఆయికట్టులో కలపడంవల్ల 14,12 రూపాయల శిస్తు పెరగడం జరిగింది. దాని బాద వెనుక రెవిన్యూ మంత్రిగారు, వెంకట రంగారెడ్డిగారు ఒక G.O. issue చేయడం జరిగింది. దానీ వల్ల ఎకరాకు 5 నుంచి 7 రూపాయలు రైతులకు యిచ్చే హక్కు ఏర్పడింది. కానీ ఆ హక్కు కాస్తా ఎగిరిపోయింది. దానీని సవరించాలనీ మంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తే మంత్రిగారు సానుభూతితో ఆలోచించి వరంగల్లు, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ జిల్లా శాసన సభ్యులతోను Board members తోను సమావేశం జరుపడం జరిగింది. దాంట్లో రెండు ముఖ్యమైన points ను మంత్రిగారి దృష్టికి తీసుకు రావడం వల్ల వారు అంగీకరించారు. 1. నద్దికాల, పట్టెకాలక definition లో రెండు ఒకటే Category కి సంబంధించి నటువంటివి, సేత్వారో, పట్వారీలో పట్టాలలో వ్రాసేటప్పుడు వెరువెరుగా ఉపయోగించారు కాని రెండూ ఒకటే, దాని ప్రామాణికం ఏమంటే మానవశ్రమతో ఆధార పడేటులాటి పరిశ్రమలువ కిందకే వస్తాయి. అటువంటి పంటకాలవల ద్వారా కుంటల్లో store చేసుకుని పారించుకుంటే దాంట్లో మానవ శ్రమవుంటే అదికంగా ఆ principle కిందనే వస్తుందని మంత్రిగారు అంగీకరించడం జరిగింది. ఆ ప్రకారంగా instruction యిచ్చారు. దానిని విచారించే అధికారం Deputy Collector కు ఇచ్చారు. కాని ఆది అమలు జరిగేలోపల దానిని Cemcal చేస్తూ మరో G. O. Board of Revenue నుంచి వచ్చింది. దాంట్లో నద్దినాల, పట్టెకాలవ అనేవి వేరువేరుగా వుంటాయని, దాని ఆయకట్టుకు దీని ఆయకట్టుకు సంబంధంలేదని యివ్వడం జరిగింది. అందువల్ల దీనిని బట్టి ప్రభుత్వానికి డబ్బు రావడమే ముఖ్యంగాని రైతుల యొక్క

మంచి చెడ్డలు, కష్టసుఖాలతో నిమిత్తంలేకుండా డబ్బు ఎక్కువ చేసుకోడానికి యేపద్ధతి ఉపయోగకరంగా వుంటే ఆ పద్ధతిలో పోవడం జరుగుతున్నది. రెండవది 20 ఎకరాల ఆయకట్టు గురించి లెక్కలు తయారు చేసినప్పుడు ఒకకుంట క్రింద 16 ఎకరాలు వుంటే 4 ఎకరాలు శివాయి జమాకిందకుష్కి, తరీ చేస్తూవుంటే దానిని 22 ఎకరాలకు పెంచినట్లయితే 14 రూపాయలకు పెంచడం జరుగుతున్నది. అట్లా ఏ ఒక్క principle లేకుండా, గ్యారంటి లేకుండా కిందిది అధికారులు ఆయకట్టును పెంచుకోవడం జరిగింది. అందువల్ల అనేక రకాల చిక్కులు గందరగోళాలు ఏర్పడుతున్నాయి వీటన్నింటిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని ప్రతిష్ఠకోసం పాకులాడకుండా రైతుల పరిస్థితిని అర్థం చేసుకుని పనిచేయవలసిన ఆవసరంవుంది. పైగా emergency వచ్చినప్పుడు రైతులు అంతాకూడా దేశభక్తియుతంగా ప్రభుత్వానికి కావలసిన సహాయం చేశారు. ప్రతిచోట మీరు ఎక్కువ రకాల పన్నులు వేశారు అని అడిగినప్పుడు బాధ్యతగలిగిన నాయకులు ఆసందర్భములలో ఈ సంవత్సరం వరకే వుంటుందని తరువాత దీని గురించి ఆలోచిస్తామని చెప్పారు. తప్పకుండా పరిశీలనకూడా యిస్తామని చెప్పిన మాటలు వున్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం emergency ని ఉపయోగించుకోవడంలో విఫలం అయింది. అందుకని ప్రభుత్వం తనలోపాలను సవరించుకుని, తనపౌరపాటు ధోరణి గ్రహించి, దేశానికి రైతు వెన్నెముక అనేదృష్టితో రక్షణ ఇవ్వడం కొరకు యిప్పుడు పెంచిన శిస్తును ఈ సంవత్సరం మార్పులుచేసి, ఏ పద్ధతిలో దీనిని పెంచాలి అని ఆలోచన చేయడం దేశానికి, ప్రభుత్వానికి, ప్రజలకు మేలు గనుక ఆ విధంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను. శాసనసభలో దీనిపై ఒక అనధికార తీర్మానం చర్చకు రావడం జరిగింది. ప్రతిపక్షులవారు తీసుకువచ్చారని, ప్రచారంకోసం తెచ్చారని దానిని త్రోసిపుచ్చడం భావ్యంగా వుండదని అందువల్ల దేశానికి లాభంచేకూరదని దానిని ప్రభుత్వం serious గా ఆలోచించాలని కోరుతున్నాను. అట్లా మార్పులు చేయక

పోతే గందరగోళ పరిస్థితులకు దారితీసి, గత్యంతరంలేని పరిస్థితుల్లో రైతులు సంఘటితపడి తమమీద పడే భారాన్ని తొలగించుకోడానికి ఆయత్నం కావలసిన అవసరం వస్తుంది. అప్పుడు ప్రభుత్వం ప్రజలను, రైతులను నిందించి లాభము లేదు. ఆ పరిస్థితిని రైతాంగానికి సృష్టించకుండా ప్రభుత్వం ఆ పరిస్థితి చేతపడితే బాగుంటుంది. పార్లమెంటులో Compulsory Deposit Scheme గురించి ఒక చట్టం చేయడం జరిగింది. అదే పార్లమెంటు దేశప్రజలు కదలిన తరువాత ప్రజలయొక్క పరిస్థితిని అర్థంచేసుకుని ఆ చట్టాన్ని మార్చుకోవడం జరిగింది. యే ప్రభుత్వం అయినా democracy పద్ధతుల్లో ప్రజలనాడిని గ్రహించి ప్రభుత్వం తమయొక్క విధానాలను మార్చుకున్నప్పుడు ప్రజలకు, ప్రభుత్వానికి లాభసాటిగా వుంటుంది. అట్లా చేయకుండా మొండిగా, ఏ పరిస్థితులలోను దానిని తిరుగ దోడ దానికి వీలులేదని చెబితే అది చాలా తీవ్రపరిస్థితులకు దారి తీస్తుందని చెబుతున్నాను. ఇది ప్రభుత్వం మొత్తంగా సిచేందని రైతులయెడసానుభూతి వున్నదని మంత్రి గారు చెప్పారు. అందువల్ల దీనిని మార్చడానికి మంత్రిగారు పూనుకోవాలని, మంత్రివర్గం కనుక అట్లా చేయకపోతే వారు మంత్రివర్గంనుండి బయటకు వచ్చి రైతాంగం తరపున నిలబడితే, రైతాంగం వారికి చేయూతను యిస్తుందని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా కొందరు కాంగ్రెసు పార్టీ సభ్యులుకూడా బయట దానిని వ్యతిరేకిస్తున్నారు. ఇక్కడకు వచ్చినప్పుడు లాంఛనంగా ప్రభుత్వం తరపున మాట్లాడుతున్నారు. అందువల్ల దానిని మార్పించడానికి అందరు కలసి పూనుకుని ఆ పద్ధతిచేస్తే బాగుంటుందని విజ్ఞప్తిచేస్తూ ప్రభుత్వం ఈ బిల్లును మార్చి రైతాంగానికి సహాయసహకారాలు యివ్వాలని నేను మీద్వారా మంత్రివర్గాన్ని కోరుతూ, ఈ అవకాశాన్ని యిచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతున్నాను.

Repealing of the Andhra Pradesh Land Revenue (Additional Assisssment) and Cess Revision Act, 1962 and the Andhra Pradesh Land Revenue (Additional Assessment) and Cess Revision (Amendment) Act, 1962.

శ్రీ కె. రామచంద్రారెడ్డి (రామన్నపేట) :— అధ్యక్ష ! గతసంవత్సరం ప్రభుత్వం నూటికి నూరుపాళ్ళభూమి శిస్తు హెచ్చిస్తు అదనపుశిస్తు చట్టాన్ని చేశారు ఆ సందర్భంలో బిల్లుకు వ్యతిరేకంగా అసెంబ్లి వెలుపల, ఆంధ్రారాష్ట్రం అంతటా, తాలూకా కేంద్రాలలోను, జిల్లా కేందాలలోను రైతాంగం అంతా బిల్లును ఉపసంహరించుకోవాలని పెద్దఆందోళన గావించారు. ఆనాడు రైతాంగం గావించిన ఆందోళన నేను ప్రభుత్వం దృష్టికి తీసుక రావలసిన అవసరంలేదు. ఆనాడు అసెంబ్లీలో బిల్లు చర్చించబడు తున్నప్పుడు హైదారాబాదులో శాసనసభ వెలుపలవున్న మైదానంలో దాదాపు 20, 30 వేలమంది జనం, కాలినడకతో వచ్చి ప్రదర్శనలో పాల్గొన్న సంగతి. ఆనాడు ముఖ్యమంత్రి బహిరంగసభలో మాట్లాడిన సంగతి వెలియనివికాదు. బిల్లును ఉపసంహరించు కోవాలని ఆనాడు బ్రహ్మాండమయిన ప్రదర్శన జరిగింది. ఈ బిల్లు ఉపసంహరించు కోవలసినదిగా గత ఏడాది బ్రహ్మాండమైన ఆందోళన, ప్రదర్శనలు జరిగిననుకూడా ప్రభుత్వం దానిని ఉపసంహరించుకోలేదు. చట్టం చేయబడిన తరువాతకూడా తాత్కాలికంగా దానిని వాయిదా వేయమనికోరినా అవిధంగా చేయ లేదు ఈ అధిక పన్నులకు నిర్బంధంగా దౌర్జన్యంగా వసూలుచేస్తున్న అనేక ఉదాహరణలున్నాయి. ఆ చట్టం గావింపబడిన ఫలితంగా ప్రభుత్వానికి అదనంగా 10 కోట్ల రూపాయిలు వస్తుందని ప్రతిపక్షాలవారు చెప్పారు. ఈ నాడు ఆచరణలో చూచిన తరువాతగూడ 10 కోట్ల రూపాయిలు అదనంగా వస్తున్నదని లెక్కల యుక్తంగా తెలుపవచ్చు. ఆ చట్టం గావింపబడినపుడు దాని objects and aims లో 100 కి 100 పాళ్లుఅని సూచింప బడింది. కాని ఆ చట్టం అమలులోకి వచ్చిన తరువాత నూటికి 300 పాళ్లు, హెచ్చించినట్లు లెక్కల యుక్తంగా చెప్పగలము. ఈ విధముగా రాష్ట్రంలో వివిధ ప్రాంతములలో హెచ్చింప బడినది. ఈ చట్టం గావింపబడిన తరువాత విధిలేక ప్రభుత్వం ఈ చట్టాన్ని ఉపసంహరించకపోతే సత్యాగ్రహం సాగిస్తామని ప్రతిపక్షాలవారు అందుకు సన్నాహాలు జరిపి, దాదాపు

20 వేల మంది వాలంటీర్ పేర్లు నమోదు చేసుకున్నారు. నవంబరు మొదటి వారంలో సత్యాగ్రహం మొదలుపెట్టే రోజులలో 22 అక్టోబరునాడు చైనా మన దేశాలపై దాడిచేయడం అత్యవసర పరిస్థితులు ఏర్పడడం ఫలితంగా ప్రతిపక్షములన్నీ అటువంటి కష్ట పరిస్థితులు దేశంలో ఉన్నప్పుడు సత్యాగ్రహం చేయడం సమంజసము కాదని తాత్కాలికంగా సత్యాగ్రహ పోరాటాన్ని ఉపసంహరించికొని ప్రభుత్వాన్ని ఈ చట్టాన్ని తాత్కాలికంగా వాయిదా వేయవలసినదని కోరినప్పటికిని ప్రభుత్వం ప్రతిపక్షముల కోరికను కాలదన్నడం జరిగింది. అయితే చట్టంలో చేసిన చిన్నమార్పులవల్ల 50 లక్షల రూపాయిలు మాత్రమే తగ్గింపబడింది. ఆవడి కాంగ్రెస్ ప్రజాస్వామ్యన స్థాపనకు socialism ఏర్పాటు కాంగ్రెస్ యొక్క లక్ష్యమని అన్నారు. అయితే రైతులపైన నూటికి నూరు పాళ్ళపైగా ఈ పన్నులను హెచ్చించడంద్వారా socialism స్థాపన సాధ్యమా అని అడుగుతున్నాను. ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్ ప్రభుత్వములు నూటికి 25 పాళ్లు భూమిశిస్తు హెచ్చుచేస్తూ చట్టాలు తెచ్చాయి. అయితే ఆచట్టాలన్నీ అక్కడ ఆందోళన ఫలితంగాను, ఇతర కారణాలవల్ల అక్కడ ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆ చట్టాలను ఉపసంహరించు కొన్నాయి. మనదేశంలోని 16 రాష్ట్రాలలో మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నూటికి నూరుపాళ్లు భూమిశిస్తు హెచ్చించి ఒక గొప్పపేరు సంపాదించాలని పూనుకొన్నది. ఆ భూమిశిస్తు చట్టాలను రెండు ప్రభుత్వాలు ఉపసంహరించుకొన్నవి కాబట్టి సంజీవ రెడ్డిగారు దానిని ఉపసంహరించు కొంటారేమో నని కొందరు ఆశించారు. కాని ఆలాంటి పనికి పూనుకోలేదు. ఈ బిల్లు చర్చింప బడుతున్నపుడు కొందరు కాగ్రెస్ సభ్యులు దానిని వ్యతిరేకిస్తూ మాట్లాడారు. గున్నయ్యగారి లాంటివారు అయ్యా రేపు ఎన్నికలు రాబోతున్నాయి, ఎన్నికలు వచ్చినపుడు ఈ చట్టాలు అమలుకు వచ్చిన తరువాత మనము తిరిగి ఎన్నుకోబడాలంటే ఇలాంటి చట్టాలు చేయడం బాగుండదని కొందరు గౌరవ సభ్యులు చెప్పారు.

కాని ఈ తీర్మానం చర్చకువచ్చినపుడు ఏ ఒక్కరు దీనిని వ్యతిరేకిస్తూగాని బలపరుస్తూ గాని మాట్లాడ లేదు. అందుకు whip ఉన్నది. Whip కూర్చున్నారు. దీనిని అనుకూలించి మాట్లాడడానికి వీలులేదు. వ్యతిరేకించాలంటే కష్టం. మనం constituencies వెళితే చెప్పుకుంటారు. ఇక 3 సంవత్సరాల జీవితం ఉన్నది. 3 సంవత్సరాల తరువాత మన constituencies నుండి పోటీ చేస్తాము. ఆ సందర్భంలో మనం ఏమని చెప్పుకోవలసి ఉంటుంది. రైతాంగానికి పెద్దనష్టం జరుగుతున్నపుడు మన అభిప్రాయాలను ప్రజలకు తెలియజేయాలి. ప్రజల అభిప్రాయాలమ ఎలుగెత్తి చాటడం శాసన సభ్యుల కర్తవ్యం. ఇలాంటి తీర్మానం వచ్చినపుడు ఏ ఒక్క కాంగ్రెస్ సభ్యుడు మాట్లాడక పోవడం చాల విచారకరం. అయినప్పటికి అధిక సంఖ్యాబలము ఉన్నది తోసివేస్తామని అనుకోవచ్చు. త్రోసివేయడానికి ఏమి ఉన్నది. చట్టంచేసినపుడు అత్యధిక సంఖ్యాలు ఉన్నారు. ప్రతీ క్లాజుపైన వోటింగ్ సమయాలలో అనుకూలంగా వారు వోటు వేశారు. ఇప్పుడు కూడా ఈ తీర్మానానికి కూడా అదేగతి పడుతుందన్న మాకుతెలుసు. అందుకని మా కాంగ్రెస్‌లో దానిని గురించి ఆలోచించి మీరంతా మా ఈ house యొక్క లీడర్‌తో చెప్పి ఈ చట్టాన్ని ఉపసంహరించుకునేటట్లు ప్రయత్నం చేయాలి ఇక్కడ ఉండే ప్రతిపక్ష సభ్యులందరితరపున నేను మనవి చేస్తున్నాను. ఈనాడు ప్రభుత్వం ఆదాయం పెంచుకోడానికి అనేక మార్గాలున్నాయి. కొత్తపన్నులు వేయనక్కర లేదు. 11 ఆంధ్ర ప్రాంత జిల్లాలలో మద్య పాననిషేద చట్టం ఉన్నది. అది కాగితముమీదే ఉన్నది. రామమూర్తి కమీషన్ విచారణ జరిపించి మద్య పాననిషేధ చట్టం paper మీదే ఉండిపోయింది, దానివల్ల ప్రభుత్వానికి బోలెడంత నష్టం వస్తున్నదని చెప్పినప్పటికి ప్రభుత్వం ప్రతిష్టకై ప్రాకులాడుతూ ఆ మద్య పాననిషేధ చట్టాన్ని రద్దుచేయలేదు. దానిని రద్దుచేస్తే సంవత్సరానికి 15 కోట్ల రూపాయిలు ఆదాయం వస్తుంది. ఆ చట్టాన్ని రద్దుచేసి ఈ 15 కోట్ల రూపాయిల

ఆదాయాన్ని సంపాదించి రైతాంగంపై విధించిన ఈ పన్నుభారాన్ని తగ్గించడం మంచిది. నూటికి 80 మంది జనాభా రైతాంగంవారిలో చాలమంది మనకు వోట్లు ఇస్తారు. పీరిపై పన్ను తగ్గించే వీలులేదని ప్రభుత్వం ప్రతిష్టకై పోకులాడుతూ గాంధీగారు చెప్పిన సిద్ధాంతాలను తు.చ. తప్పకుండా అమలు జరపాలని చెప్పేవారు కొందరు ఉన్నారు. ఇప్పటికైనా ఆ పద్ధతి ప్రతిష్టకు పోకులాడకుండా మద్య పాననిష్ధ చట్టం రద్దుచేసి ప్రభుత్వానికి వచ్చే 15 కోట్ల రూపాయిలు సంపాదించి ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని మనవి చేస్తున్నాను. ఈనాడు మన దేశంలో కొంతమంది జమీందారులున్నారు. రాజా మహారాజాలున్నారు. ప్రభుత్వం ప్రతి సంవత్సరం కొట్ల రూపాయిలు రాజభరణాలక్రింద ఇస్తున్నది. రాజభరణాలు సగానికిసగం తగ్గించి ఇంకా ఆదాయం పెంచుకోవచ్చు. దానికి పూనుకోవడం లేదు. ఈనాడు మన దేశంలో 5 వేల కోట్ల రూపాయిలు విలువగల బంగారం ఉన్నది. అత్యవసర పరిస్థితి వచ్చినపుడు బంగారం కంట్రోలు ఆర్డరు వచ్చింది. నైజాంగారి దగ్గర, ఇంకా నంస్థానాధీశులదగ్గర చాల బంగారం ఉన్నది. ఆ బంగారాన్ని స్వాధీనం చేసుకోడానికి ఈ ప్రభుత్వం సాహసించలేదు. కనీసం 1/4 భాగాలైనా అత్పుగా తీసుకొని ఈ ప్రభుత్వం కార్యకలాపాలను, పంచవర్ష ప్రణాళికలను అమలు జరపడానికి ఎందుకు ప్రయత్నించరు. Private banks ను జాతిపరం చేస్తే 75 కోట్ల రూపాయిలు ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. దానికి పూనుకోవడం లేదు. మన ప్రక్కన ఉన్న బర్మాదేశం, సిలోన్‌దేశం-ఆడ వాళ్లపరిపాలనఉంది-వంటి చిన్న దేశాలు బ్యాంకులు జాతిపరం చేయడం, విదేశీ ఎగుమతి, దిగుమతి వ్యాపారాన్ని జాతిపరం చేయడం, tea, coffee, estate లను జాతిపరం చేయడం ఇలాంటి పనులు చేస్తున్నప్పుడు-మన నెహ్రూగారికి పెద్దవారు అనిపేరు ఉన్నది ప్రపంచంలో-ఆలాంటి నెహ్రూ ప్రభుత్వం ఈ పనులు ఎందుకు చేయడంలేదు ?

కాని, మొత్తము శాసనసభ పఱెన మొత్తము ఈ బ్యాంకులను జాతీయముచేసి విదేశ ఎగుమతి దిగుమతులను జాతీయం చేయవలెనని, మన మందరము ఎకగ్రీవంగా తీర్మానం చేస్తే, తప్పనిసరిగా ఈనాడు కాకపోయినా, రేపైనా కేంద్ర ప్రభుత్వము ఆ పనికి పూనుకొంటుంది. కాని రాష్ట్ర ప్రభుత్వముఈలాంటి పనులకు పూనుకోవడం లేదు. అయితే ప్రభుత్వము ఎన్నో దుబారా ఖర్చులను పెడుతున్నది. ఆ దుబారా ఖర్చులను తగ్గించి నట్లయితే, సంవత్సరానికి 1, 2 కోట్లు రూపాయిలు తగ్గించడానికి వీలుగా ఉంటుంది. అద్దవిధంగా ఒక రాష్ట్ర ప్రభుత్వమే కాదు కేంద్ర ప్రభుత్వము 800 కోట్ల రూపాయలు పన్ను వీధించారు. దాని ఫలితంగా కిరసనాయిలు, అగ్గిపెట్టెలు, సిగరెట్లు, బీడీలు, టీ, కాఫీ, వీటన్నింటి ధరలు పెరిగిపోయినాయి : ఈనాడు ప్రజా సీకంలో ఎంతో వ్యతిరేకత ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము విధిస్తున్న ఈ పన్నుల విధానానికి ఇంత వ్యతిరేకత మనము ఎప్పుడూ చూడలేదు. అసలు ఈ విషయంలో ప్రజాసీకం ఏవిధంగా భావిస్తున్నదో అర్థం చేసుకోవడం అవసరం. ఆ విధంగా మన ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని వెంటనే దీనిని ఉపసంహరించుకొంచె, నాలుగు కాలాలపాటు ఈ సంజీవ రెడ్డిగారి ప్రభుత్వముగాని, కాంగ్రెస్ ప్రభుత్వముగాని పరిపాలన చేయగలుగు తుంచని మనవి చేస్తున్నాను. అది కాకుండా, మేము ఇంకా ఈ విధానాలనే అవలంభిస్తామంటే మాత్రం కాంగ్రెసుకు భవిష్యత్తు ఉండదు అని నేను మనవి చేస్తున్నాను. అంతేకాకుండా, అనేక సందర్భాలలో, ప్రశ్నల సందర్భాలలో, ఈ పన్నులు వసూలు విషయంలో, నిర్బంధనలు జరుగుతూ ఉంటాయని రెవిన్యూ మంత్రిగారికి చెప్పుతూ ఉంటున్నారు. ఈవేళ ప్రత్యేకంగా నాకొక letter వచ్చింది. శ్రీకాకుళం జిల్లాలో, పార్వతీపురం Agency లో ధర్మరక్షకాపురంలో నవంబరు 7 వ తేదీన పురపాలము Deputy Tahsildar గారు ఇద్దరు R. Is తో నిమ్మనబొగేను ఇంటిలో ప్రవేశించి, అతడు లేనప్పుడు అతని భార్య కాంతమ్మ రెట్ట పట్టుకొని ఆమె మెడలో ఉన్నటు

వంటి మంగళసూత్రమును బలవంతముగా లాగుకొన్నారు. ఆమె ఎంతో బ్రతిమల్లాడుకొన్నప్పటికి, ఆ ఉద్యోగులకు కనికరము కలగలేదు. అంతటితో ఆ అధికారులు ఊరుకోలేదు, ఆ యింటిలోవారు ఉంచుకున్న నాలుగు కుంచాల సామ ధాన్యం. 5 గుమ్మడికాయలు ఒక కంచుచెంబు జబర్దస్తీచేసి లాగుకొని వెళ్ళారు. తరువాత భర్త ఇంటికి వచ్చాడు. ఆ Deputy Tahsildar అక్కడనే camp చేస్తూఉండినాడు. అప్పుడు అయన వెళ్ళి ఏడుస్తూ ఈపూటకు తిండిగింజలు లేవు అన్నప్పటికి, ఆయన చెవిలో రెండుమాసాల ఎత్తు బంగారపు పోగువుంచే, అతనిని నిలబెట్టి ఆ పోగును లాగుకొన్నారన్న మాట. ఈనాడు ఇటువంటి హృదయ విదారక పనులు అనేక ప్రాంతాలలో జరుగుతున్నాయి. కనుక నూటికి నూరు పాళ్ళు భూమి శిస్తును హెచ్చించే ఈ పద్ధతికి పూనుకొంటె మాత్రం, పరిణామం లోను ఈ ప్రభుత్వము విధించినటువంటి అదనపు పన్నులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు వస్తాయి. మాకు పోలీసు ఉన్నది, 144 వ సెక్షను ఉన్నది. అధికారము ఉన్నదని భావించి ఈ పద్ధతులకు పూనుకొంటే మాత్రము, ఈ ప్రభుత్వము ఉండదు అని నేను మనవి చేస్తున్నాను. చరిత్రాత్మకమైన పోరాటాలు జరిగినటువంటిది మన భారతదేశం ఆనాడు తెల్ల వాళ్ల ప్రభుత్వము ఉప్పుమీద పన్ను విధిస్తే, దానికి వ్యతిరేకంగా 1930 సంవత్సరంలో ఒక లక్షమందితో దిండి సత్యాగ్రహము ప్రారంభమైంది. అప్పుడు ఆ ప్రభుత్వము విధిలేక దానిని ఉపసంహరించుకొన్నారు. కనుక కేంద్ర ప్రభుత్వముగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని, మేము పంచవర్ష ప్రణాళికలు ఆమలు పెడుతున్నామని ప్రతి సంవత్సరం కోట్లకొలది రూపాయిలు ఈ విధంగా పన్నులు విధిస్తే మాత్రం రైతాంగానికి నచ్చ చెప్పలేరు. ఒక నూతన దృక్పధంతో, ఒక నూతన ఆమోదంతో, సోషలిజమే మా లక్ష్యమని పెట్టుకొన్నప్పుడు, దానిని ఆమలులో పెట్టడానికి ప్రతి సంవత్సరం ఈయీ చర్యలు తీసుకొన్నాము, రాబోయే సంవత్సరం ఈ చర్యలు తీసుకోబోతున్నామని చెప్పి ఈ విధంగా ఆ పద్ధతులలో

పోతేను ఈ ప్రభుత్వానికి భవిష్యత్తు ఉంటుందని మనవిచేస్తూ దేవు రాబోయేబుదువంటి సత్యాగ్రహ పోరాటానికి బాధ్యత మీమీద, ప్రతిపక్షంమీద ఉండదు, దాని మంచి చెడ్డలకు వారకులు ఈ ప్రభుత్వమే అవుతుందని, అటువంటి పోరాటాలు ఆరంభించరు పూర్వమే, సావధానంగా, విజ్ఞతతో ఆలోచించి ఈ చట్టాన్ని ఉపసంహరించు కోవాలని నేను, అధ్యక్ష, మీ ద్వారా ప్రభుత్వానికి చెప్పుతున్నాను.

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి:--- అధ్యక్ష, ఈ అదనపు పన్నులు వేసి ఒక సంవత్సరం అయింది. గత సంవత్సరంలో పన్నులు వసూలులో అనుభవము చూస్తే, సర్వ సాధారణంగా జిల్లా అంతా నమ్ముతున్న ఒక సత్యము ఉన్నది. అదే మటంటే, గత నాలుగేళ్ళుగా ప్రకృతి నిర్దయతో ప్రజానీకానికి కష్టం కలిగించింది. ఈ సంవత్సరం, అది ప్రజాస్వామ్యం పేరుతో సామ్య వాదము పేరుతో ఎన్నికలలో ఎన్నుకోబడిన అధికారులతో కొన సాగించబడేటటు వంటి విపరీతమైన పన్నులు వసూళ్ళు, జప్తులు ఇవన్నీ జరుగుతూ ఈ నాడు రాయలసీమలో మానవులకు సృష్టించిన నరకము ఒకటి ఏర్పడింది. రాయలసీమలో, ముఖ్యంగా కరువు ప్రాంతాలలో బహుశా నేను 15 ఏళ్ళ లోనూ చరిత్రలో ఇటువంటి పరిస్థితి ఎప్పుడూ చూడ లేదు. జప్తుల పేరుతో భార్యా భర్తల పైన కేసులు కోర్టులకు ఈడ్చి వసూలు చేస్తు న్నటు వంటిది జరగడం బహుశా అనంతపురం జిల్లా చరిత్రలో ఇదే మొదటిది. ఇప్పు వలసింది 24 రూపాయలైతే, ఆ రోజే demand notice ఇవ్వడము. వెంటనే జప్తు కొన సాగించడము, 24 రూపాయలకు ఇప్పుడు 10 రూపాయలు చెల్లి స్తామంటే ఇస్తే మొత్తము ఇవ్వాలి లేక పోతే జప్తు చేస్తామనడం, జప్తు చేయడం, భార్యపైన భర్తపైన కోర్టులో కేసుకు దిగడం అనేది ఈరోజు అనంతపురం జిల్లాలో మేము చూడ గలిగాము. గతములో పేర్కొన్న బకాయిలు ఈ సంవత్సరం అదనంగా పెంచిన పన్నులు ఇవన్నీ రాయలసీమ జిల్లాలలో, ముఖ్యంగా అనంతపురం జిల్లాలో

వసూలు చేయడం అంటే ఒక రకమైన terrorisation create చేస్తే తప్ప ఒక భయోత్పాదమైన వాతావరణాన్ని create చేస్తే తప్ప, ఈ పన్నులు చెల్లించకపోతే మీరు, మీ భార్యలు జైలులో ఉంటారనే భయోత్పాదము కలిగించక పోతే వసూళ్ళు జరగవనే పరిస్థితి లోనే ఈ రోజు వసూళ్ళు చేశారు, గత ఏ నెలలుగా తాడిపత్రి తాలూకా నుంచి గుత్తి తాలూకాకు వరుసగా కేసులు నడుపుతూనే ఉన్నారు. తిరుగుతూనే ఉన్నారు. వారు ఇవ్వవలసింది 24 రూపాయిలె. వాళ్ళు అడిగిన మూడు రోజులకే మొత్తం అంతా చెల్లించారు. అయినా కేసులు పోలేదు. ఇదే సందర్భంలో మూడు పేట, నాలుగు పేరు శిస్తులు బాకీలు ఉన్న భూస్వాములు చాల హాయిగా ఉన్నారు. ప్రజానీకం అనుకొంటున్న దేమిటంటే, దేని కైనగాని వాయిదాలు ఉంటాయని, అటువంటి నమ్మకము, అభిప్రాయము ఈ రోజు ప్రజానీకములో ఉన్నదనే విషయము స్పష్టంగా తెలుస్తున్నది. ఆ లాంటి జప్తులు మొత్తము అనంతపురం జిల్లా అంతా కూడా చూపించగలను. ఇంత terrorise చేసి వసూలు చేయడం ఫలితంగానే ఈ రోజు మానవుడు అధికారం పేరుతో అనంతపురం జిల్లాలో నరకాన్ని సృష్టించాడు అనడంలో అతిశయోక్తి లేదు అనే విషయం స్పష్టంగా గుర్తించాలి. ఎందుకు ఈ నరకము? ఈ రోజు అనంతపురం జిల్లాలో కరువు లేదంటున్నారు. కాని మంత్రిగారిని నా వెంట రమ్మనండి, ఒక్కొక్క తాలూకాలో 20, 30 గ్రామాలలో నాలుగు అణాలు అయిదు అణాలు పంట పండుతున్న గ్రామాలు కాంగ్రెసు గ్రామాలే చూపిస్తాను., ఆ విధంగా ఏమీ లేకుండా బ్రతకడమే కష్టంగా వున్న ప్రాంతాలలో విపరీతంగా పన్నులు పెంచటంలో ఏమినీతివిమున్యాయము? గత నాలుగేళ్లగా co-operative societies లో యిచ్చిన అప్పులు ఈ రోజుకు తీర్చ లేదు. ఏదో ఆ రోజు తాత్కాలికంగా కొంత అప్పు తీసుకొనడము, ఆ అప్పుమీద నగదు జమ చేయడము, మరల వెంటనే ఆ డబ్బును అప్పు కిందరైతులు తీసుకొనడం ఆ రకంగా ఈ అప్పులన్నీ పోతున్నాయి తప్పితే మరొకటి కాదు. నిజంగా మీరు

కరువు పాళింతాలను రక్షిస్తామని అను కొన్నట్లయితే, కనీసం ఈ నాలుగేళ్లలో రైతాంగం లో వున్న ఆర్థిక దుస్థితి ఎంత విపరీతమైనను విచారించి దానిప్రకారంగా ఆలోచించి చేయండి, చర్యలు తీసుకుంటే, సర్వ సాధారణంగా అన్నిచోట్ల చెరువుల క్రింద భూములకు పెంచమని చెప్పుతున్నారు. రాయలసీమ జిల్లాలో పెంచమని అంటున్నారు. యీ రోజు 9 రూపాయలు కనీసం చెరువు క్రింద భూములకు ఉన్నది. అంటె సెస్సులతో సహా దాదాపు 12, 13 రూపాయలు ఇవ్వవలసి యుంటుంది. నాలుగేళ్లు వరసగా చెరువులు నిండకపోతె 5 వ సంవత్సరం పంట పాడైతె, అయిదేళ్లకు మొత్తం 83 రూపాయలు చెల్లించవలసి వస్తుంది. లేక 85 రూపాయలు అవుతుంది, లేక 15 రూపాయలు తరము ఉన్నవారు, 40 రూపాయలు కట్ట వలసి వస్తుంది. నాలుగు ఏళ్ల తరువాత ఇదేమి న్యాయసూత్రము? ఇదేమి ఆర్థిక సూత్రము? మరి ఎక్కడైనా నీతి, నియమము న్యాయము. ఈ పన్నుల విధానములో ఉన్నదో ఆలోచించ వలసిందని మరొక సారి విజ్ఞప్తి చేస్తూన్నాము. అయిదేళ్ళ కొకతూరి చెరువు క్రింద సంవత్సరం పండితే ఈ సెస్సులు అన్నీ కలిపి రు. 20,40 లు వసూలు చేయ్యడం అనేది ఇదిరైతాంగాన్ని లాభం పెట్టడానికా. లేక ఈ రైతులను దివాళా తీయించి కూలీలుగా మార్చడానికా? ఈ రోజు పరిస్థితి చూస్తే 20,30, ఎకరాలున్న రైతు కూడ, కూలీకంటే అధ్వాన్నంగా ఉన్నాడు. అయిదు సంవత్సరాలలో ఒక సంవత్సరం పండుతుందంటే మిగతా నాలుగు సంవత్సరాలు రైతులు పంట పెట్టలేదని కాదు; పంట పెడుతున్నారు. ఒక నెల చెరువులో నీరు వస్తే దేవునిపై ఆధారపడి పంట పెడుతున్నాడు. ఆ తరువాత నీరు రాకపోతే ఆ సంవత్సరంలో పంట రాదు. ఇటువంటి పరిస్థితిలో మన యజమానులు ప్రజా స్వామికం పేరుతో పన్నులు వేసి ఇస్తారా, లేదా, లేకపోతే జప్తు చేస్తాము అంటే ఇది ఏమి విధానం? Tail end లో ఉన్న భూములకు ఆఖరి నెలలో నీరు చాలడం లేదు, ఎండి పోతున్నది. అయినప్పటికీ tail end భూములయినా ఒక

కే, చెరువు క్రింద ఉన్నా ఒకటే, అవి పండక పోయినా సరే, అని పన్నులు పెంచి, వసూలు చేయడం ఏమి న్యాయం? ఇదే రకంగా ఖుష్కి పంట ఉన్నది, అందు వల్ల ఈ విధానం కరువు ప్రాంతాలను రక్షించేదా, లేక ఇంకా నాశనం చేసేదా? జాగ్రత్తగా చూడాలని కోరుతున్నాను. ఇటు వంటి ప్రాంతాలలో పన్ను వేయడానికి నైతికంగా హక్కు లేదని మంత్రిగారికి తెలుసు. కాని ఒకటి చెబుతున్నారు, మీ ప్రాంతాలకు వేరుగనగ, పత్తికి పన్ను రద్దు చేశామని చెబుతున్నారు. అయితే ఇది ఒక్క రాయలసీమ కేకాదు; మొత్తం ఆంధ్ర ప్రదేశ్ అంతటికీ చేసిన మినహాయింపు అందు వల్ల ఈ రకంగా కరువు ప్రాంతాలను ఇంకా అధ్వాన్న పరిస్థితిలోకి తెచ్చి అక్కడి ప్రజలు అమాయకులు లే, తిరగ బడరులే, దీర్ఘకాలం పరిపాలించ వచ్చు నులే, అనుకొనుట పొరపాటు. వారి సాహసానికి కూడ హద్దు ఉందనేది స్పష్టంగా గుర్తుంచుకోవాలి. మంత్రులు సంజీవ రెడ్డిగారు, ఇచ్చే జవాబు ఒకటే ..మీరు అధికారంలోకి రాలేరులే, మేము దీర్ఘకాలం ఉంటాములే, మీరు ప్రతి పక్షంలో ఉన్నప్పుడు బాధ్యత లేకుండ మాట్లాడ వచ్చునులే" అంటే ఏమిటి? ఆ విధంగా వారు సంతృప్తి పడితే నాకు అభ్యంతరం లేదు. అయినా జరుగుతున్న రాజకీయ పన్నాగం ఏమిటి? దేశంలో ఈ సంతృప్తి, ద్వేషం పెరుగుతున్నా, ఎన్నికలలో గెలిచే మార్గం ఏమిటి? రెండు మార్గాలు కనబడు తున్నాయి, కుల ద్వేషం పెంచడం ఎట్లాఅనేది, తరువాత డబ్బు ఖర్చు పెట్టడం. 10 లక్షలు ఖర్చు పెట్టడం, గెలవడం, ఇది మంత్రుల మొదలు కిందవారి వరకు అనుభవమే. ఇది వరకు ఎన్నికలలో అయిదారు వేలు ఖర్చు పెట్టితే, ఇప్పుడు ఎంత పెద్దవాడయినా, ఎంత పెద్ద పదవిలో ఉన్నా, పది పన్నెండు లక్షలు, అయిదు లక్షలు, ఏభై వేలు ఇట్లా ఖర్చు పెట్టితే గాని, ఎన్నికలలో గెలిచే పరిస్థితి లేదు. దీని వల్ల తెలుస్తున్న దేమిటి? కాంగ్రెసులో గాని, ఎక్కడైనా గాని, ఎన్ని కలలో నిలబడాలంటే షాహూకారు అయితేనే తప్ప యమ్. యల్. ఏ. గా నిలబడే రోజులు పోయాయి అనేది గుర్తించాలి. కాంగ్రేసులో కూడ పీదవారుగా

ఉండే వారిని పోత్రోసి, ఒకప్పుడు జాతీయ ఉద్యమాన్ని వ్యతిరేకించిన జమిందార్లను, ధనవంతులను పట్టుకు వచ్చి నిలబెడితే గాని, గెలవలేకుండ ఉన్నారు. నిజమే! రేపు వచ్చే ఎన్నికలలో కూడ మీరే గెలవవచ్చు. ఎక్కడ చూసినా కులద్వేషాలు పెరుగుతున్న రోజుల్లో, దాని ఆ సరాతీసుకొని అధికారం లోకి వస్తే రావచ్చు గాక. కాని బీదవారు, మధ్యతరగతి వారు రాకుండ అచ్చం జమిందార్లు, షాహూకార్లు మంత్రి వర్గంలో ఉంటారు. హరిజనులలో ఇంకా షాహూకార్లు రాలేదు కాబట్టి, హరిజనులు, మీరు తప్పితే, ఇంకొకరు రాలేరు. అందు వల్ల ప్రజాస్వామి కాన్ని విశ్వసిస్తున్న మీరెవరూ ఈ ప్రజా స్వామికాన్ని అటువంటి పెద్ద వర్గాల చేతుల్లో పెట్టకూడదని ప్రజలలో అ సంతృప్తి రెచ్చగొట్టి ఈ చట్టాల విధానం రద్దు చేసి ప్రజా స్వామికాన్ని ఆంధ్రి ప్రదేశ్ లో కాపాడటానికి మీరు కోవాలని కోరుతూ ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. అభివృద్ధి కార్య క్రమాలకు డబ్బులేదని అందుకు మార్గాలు చూపించండని అంటున్నారు, ఈ రోజున R. T. C. Buses ఉన్నవి. తిరుపతి దేవస్థానానికి 40 బస్సులు ఉండి, సంవత్సరానికి 20 లక్షల లాభం వస్తే, మన కార్పొరేషను కెయ్యి బస్సులున్నా కోటిన్నర నష్టం వస్తోంది. కనీసం 4 కోట్ల ఆదాయం సంపాదించ వచ్చు. అవి సక్రమంగా నడపడానికి ఆ R. T. C సంస్థ సక్రమంగా నిర్వహింపజేయ డానికి ప్రయత్నించరు. సక్ర మంగా నడిపించి నాలుగయిదు కోట్ల ఆదాయం వస్తే బీదవారిపైన ఇన్ని పన్నులు వేయనక్కర లేదు, ఇంకొక విషయం వున్నది. ప్రతి సమితిలోను 75 వేలు పరిశ్రమలకు first stage లో ఖర్చు పెడుతున్నారు, ఈ విధంగా రాష్ట్రం అంతటా చూస్తే 3,50,00,000 లు ఖర్చు అవుతుంది. ఇప్పటికి దాదాపు నాలుగయిదేళ్లయినది. ఇంత డబ్బు ఖర్చు పెట్టిన తరువాత ఏ సమితిలో అయినా ఒక్క పరిశ్రమ నిల బడినదేమో, ఆ దర్శవంతంగా వున్నదేమో చూడండి; ఎక్కడా లేదు; వుత్పత్తి జరుగుట లేదు; డబ్బు దుబారాగా ఖర్చు అవుతోంది. ఇది ప్రజా స్వామ్యానికి

నష్టమని, ఇంకా ఈ విధంగా పన్నులు వేసి ప్రజలలో అశాంతిని రెచ్చ కొట్టడమే అవుతుందని తమద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఇటువంటి పరిస్థితులలో రాయలసీమలో, కరువు ప్రాంతాలలో, పీదవారిపైన పెట్టిన కేసులు వెంటనే ఎత్తి వేయడానికి మంత్రిగారు పూనుకొంటారని, కరువుప్రాంతాలను జాగ్రత్తగా చూసి యి విషయాన్ని పునరాలోచించ మని విజ్ఞప్తి చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ కె. అప్పారావు (కైకలూరు) :-- అధ్యక్ష, ఇప్పుడు కొందరు మిత్రులు మాట్లాడుతూ ఇందులో ఉన్న సాధక బాధకాల గురించి కాంగ్రేసు వారు మాట్లాడుట లేదని చెబుతూ వచ్చారు. సాధక బాధకాలు ఉన్నవి. లేవు అని ఆనను అంత మాత్రం చేత మాట్లాడక వెనకాడటంకాదు, లేక రైతు మొఖం ఎట్లాచూడటం. ఇక్కడ ప్రభుత్వాన్ని సమర్థిస్తు మాట్లాడితే, ఇది పత్రికల ద్వారా, ఇతరత్రా రైతులకు తెలిస్తే ఏమిటి--- అనే విషయం ఎంతమాత్రం మాకు లేదు. ఈ బిల్లును వ్యతిరేకించాలి, అనుకులించాలి, అనే విషయం కాకుండానే సాధక బాధకాలు ఎన్నైన మేమూ చెప్పగలం. గతంలో ఈ బిల్లు తెచ్చి మంత్రిగారు ప్రవేశ పెట్టినప్పుడు దాని మీద మాట్లాడటం లో, సెటిల్‌మెంట్ చేయకుండ additional assessment చేయడంలో ఉన్న సాధక బాధకాలు మేము ఎంతో కూలంకషంగా విపులంగా చెప్పుకున్నాము. పరిపుత్వం నిర్వహించే ఈ పెద్ద సంసారంలో కోటానుకోట్ల జనాభాకు సంబంధించిన అనేక సమస్యలు బాధ్యత లతో పరిష్కారం చేయవలసిన ఈ మంత్రి వర్గం యొక్క, ముఖ్య మంత్రిగారి యొక్క displeasure ఎంత వరకు incur అవుతామనే విషయం గమనించకుండ ఎన్నో విషయాలు ఈ బిల్లు మీద మాట్లాడి ఉన్నాము, అయితే వాస్తవ దృష్టితో చూడమని సలహాగా మంత్రిగారు కొన్ని విషయాలు చెప్పి ఉన్నారు. భూములలో అనేక తరగతులున్నవని, రైతులకు కష్టాలున్నవని చెప్పాము, అయితే మనం చేసిన సెటిల్‌మెంట్ చాలాకాలం

అయిపోయింది, తరువాత అనేక మార్పులు భూములమీద సంభవించాయన్నారు. అయితే మళ్లీ సెటిల్‌మెంట్ చేయాలంటే చాల వ్యవధి, భారంతో కూడుకున్న పని అని, అది కొన్ని సంవత్సరాలు పడుతుందని, అంతవరకు రైతు కొంతభారం భరించకుండా చేయటానికి అవకాశం లేదని, వారికి కలిగించవలసిన వసరుల దృష్ట్యా, రైతులోకానికి చేయవలసిన అనేకసౌకర్యాల దృష్ట్యా పన్నుకొంత పెంచితీరాలని చెప్పినప్పుడు అవన్ని పరిశీలించుకొన్నాము. దానిని గురించి చర్చించుకొన్నాము. తర్కించుకొన్నాము. అప్పుడు ముఖ్య మంత్రిగారు ..మాకు రైతుల యొక్క కష్టాలు, బాధలు, గోడు తెలియంది కాదు; వాస్తవ పరిస్థితులను దానిలో మేళవించి, సాధక బాధకాలదృష్ట్యా కొన్ని మార్పులు తీసుకు వస్తామని, కొంత సదుపాయం చేస్తామని'' అసెంబ్లీలో అన్నారు. రెవిన్యూ మంత్రిగారు కూడ అదే మాదిరిగా అన్నారు. దరిమిలా తర్వాతి సెషన్ లో దానిని మనం సవరించుకోవటంకూడ జరిగింది. ఆ సవరణ ఫలితంగా మనమెంత ప్రయోజనం పొందామని, ఏ ఏ తరాల లో ఉన్న వాటికి యీ సవరణ యొక్క ప్రయోజనం కలిగిందని సమీక్ష చేసుకోవటం జరిగింది. లోగడనే తరాలు రేట్లు కొంచెం తక్కువగా ఉన్న చోట్ల బెనిఫిట్ కనుపించింది. లోగడ ఎక్కువగా ఉన్న సందర్భములలో రెట్టింపు ఆయిపోయి మరీ 30 రూ. పైగా కనపడి భారంగానే తోచింది. మనం ఎంత పెంచుకొన్నా ఒక బస్తా వడ్ల ఖరీదేకదా---అని అప్పట్లో మన ఫైనాన్స్ మినిస్టర్‌గారు అన్నారు. బస్తా వడ్లు 20 రూపాయల నుండి 30 రూపాయల వరకు ఉంటుంది. కళ్ళాలలో అమ్ము కొన్నప్పుడు ఒక ధర ఉంటుంది. కొంత కాలం తర్వాత అమ్ముకొంటే ఒక ధర ఉంటుంది. సన్న కారురైతులు పేద రైతులుసామాన్యంగాకళ్ళాలలోనే అమ్ముకొనే పరిస్థితి ఉంటుంది. అప్పుడున్న బస్తా వడ్ల ధర బట్టి చూస్తే, ఆ రైతులు బస్తాన్నర, రెండు బస్తాల ఖరీదుకూడ ఒక ఎకరానికి శిస్తు ఇవ్వ వలసిన పరిస్థితి ఉంది. ఈ భూములన్నీ ఒక రకంగా లేవు, సారంలో కానివ్వండి, వాటర్ సోర్సెస్ దూరంలో

కానివ్వండి. పండే పంటలలో కానివ్వండి_____చాలా వ్యత్యాసా లు ఉంటూ ఉంటాయి. ఘాసారం చాలా జటిలమైన విషయం. దానిలో ఎన్నో మార్పులు తీసుకు రావాలి, దానికి మనం సిద్ధంగాలేము. తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలతో పోల్చి, కృష్ణా డెల్టా నస్యశ్యాములమైన డెల్టా అని, సారవంతమైన ప్రదేశమని, ఎక్కడ చూసినా పచ్చని మాగాణిలు కనుపిస్తుఉంటాయని, అక్కడ బ్రిహ్మాండమైన ఇంప్రూవ్ మెంట్ ఉన్నదని పంద సంవత్సరాల క్రితం కట్టిన ఆనకట్టు వల్ల అనేక సంవత్సరాలుగా అక్కడి రై తాంగం వరుమానం తీసేశారని, అందువల్ల అక్కడ ఎంత శిస్తు పెంచినా ఏమీ బాధలేదనే విషయంగా మంత్రులుకానీండి, ప్రభుత్వం నడిపే ఇతరులు కానీండి చెప్పినప్పుడు వారికి విషయాలు వారికి చెప్పియున్నాము. బెజవాడ దగ్గర కృష్ణానది ఉంది అంటే_____కంకిపాడు దగ్గర సాగుఅయినట్లు గుడ్లవల్లేరులో సాగు అవదు. ఒక చోట ఉన్నట్లు భూమి మరొక చోట ఉండదు. వింజరంలాకు దగ్గర వేరుగా ఉంటుంది, ఉప్పుటేరు దగ్గర పెయిలెండ్ ఏరియాలో తాడినాడ, పెసలంక, కొండంగి, ఆ ప్రాంతంలో అసలు త్రాగటానికి నీరు లేని పరిస్థితి ఏర్పడింది. అందుచేత సహ జంగా జూన్, జులై, అగస్టు మాసాలలో యీ ఊడవటంలో వ్యత్యాసం ఉంటుంది. ఈ తరాలలో ఉన్న వ్యత్యాసంబట్టి కానివ్వండి, వ్యవసాయం లో యీ ఊడవటంలో వచ్చే వ్యత్యాసంబట్టి కానివ్వండి, అవుట్ టరన్ లో చాలా వ్యత్యాసం ఉంటూఉంటుంది, ఒక చోట 25 బస్తాలు పండిస్తే, మరొక చోట 20 బస్తాలే, ఇంకో చోట 15 బస్తాలే- శివారుకు వచ్చేటప్పటికి 10 బస్తాలే పండే పరిస్థితులు ఉంటాయి. ఈ సెలై నిటీతో పాటు, Nearness to water source నియరెస్ట్ ఆఫ్ వాటర్ సోర్స్ తో పాటు సబ్ మర్షన్ అన్నది ఒక ప్రధానమైన సమస్య ఉంది. కొల్లేరు, ఉప్పుటేరు, బుడమేరు ప్రతి సంవత్సరం కాకపోయినా, కొన్ని సంవత్సరాలకు ఒకసారి అయినా ఎంతో హావక్ కలుగజేస్తూ ఉంటాయి, కొల్లేరు ప్రాంతంలో మనం ప్రతి సంవత్సరం ఎంతోకొంత రెమిషన్ ఇస్తున్నాము. ఇన ముఱుగుకాలవలు పొంగుతున్నాయి. ఉప్పు

చేరు ఎగదన్నుతోంది ; బుడమేరు పరవళ్ళు తొక్కుతుంది, ఈ విషయాలు అనేక సార్లు ఆర్థిక మంత్రిగారికి చెప్పుకొనటం జరిగింది. కొన్ని జిల్లాలలో కాన్‌ఫరెన్స్‌లు పెట్టి అక్కడి సమస్యలను పరిష్కారం చేస్తామని మాటివ్వటం, కొంత ద్రవ్యం మంజూరు అవటం, పెచ్చించు కోవటం ఇటువంటివి జరుగుతూఉన్నవి. ఈ బుడమేరు ఉప్పుచేరులపై ఒకటి రెండు కోట్లు కెచ్చించటం---ఇది పెద్ద భారమైన కార్యక్రమమని మంత్రిగారు చెబుతూ ఉంటారు. మనం ఇవాళ 20, 25 వేల ఎకరాలకు రెమిషన్ ఇస్తున్నామంటే--- మనకు నష్టము 2 లక్షలే కావచ్చును. కాని అక్కడి రైతుకు ఎకరానికి పండే 15 బస్తాల పంట అంతా అతనికి దక్కటం లేదు. 15 బస్తాలు పండే వాటిలో ఐదారు బస్తాలే ధాన్యం అవుతుంది. ముగతాడి తెగ్గలకంకేసో, లేక కొట్టుకుపోయే, లేక మునిగిపోయో, ఐదారు బస్తాలే అవుతున్నది. రెండుమూడు సార్లు ఒక్కొక్కసారి ఊడ్చవలసిన పరిస్థితి రావడంవల్ల కూడ పెట్టుబడి ఎక్కువ పెట్టవలసి వస్తుంది. అతివృష్టి, అనావృష్టి వల్లకూడ ఆపుబ్‌టపన్ తగ్గుతూ ఉంది, మనకు రెమిషన్స్ ఇవ్వటంవల్ల వచ్చే నష్టం లక్షల రూపాయలు ఉండవచ్చును. రైతులకు ఆ పంట పోవటం వల్ల కోటానుకోట్ల రూపాయలు నష్టం ఏటేటా కలుగుతుంది. కనుక రైతులు పర్తి ఏటా నష్టపోయే డబ్బును మనం ఒక సారి యాచిన్న మురుగు ఏనరులపై ఖర్చు పెడితే రైతుల పంట పెరిగి, వారు బస్తాన్నర ధాన్యం ఖరీదు అంత శిస్తు కట్టుకోవలసి వచ్చినా అంత బాధ పడే విషయంగా అనుకోడని నేను మనవి చేస్తున్నాను. 7 రూపాయలు లోపు తరప్పుకు కొంత బెనిఫిట్ జరిగిన మాట యదార్థమే. ఆనాడు ముఖ్య మంత్రిగారు, రెవిన్యూ మంత్రిగారు సహృదయంతో ఆ సవరణ తీసుకు వచ్చిన ఫలితంగా మేము ఆశించినంత కాకపోయినా, ఒక 25 వేల ఎకరాలకు మొత్తం పెస్సులు కలుపుకొని 20 రు., 21 రు. 22రు. లు శిస్తు ఒక ఎకరానికి అవడానికి సావుకాశం చిక్కింది. మొదట చట్ట ప్రకారం అయితే, 30 రు. 27 న్నర రు. లు శిస్తు వాటిపై ఉండవలసివచ్చేది. 27 న్నర

రు. లకు తక్కువ కాకుండా కట్టపలసినటువంటి మా తాలూకాలోని దాదాపు 25 వేలు, 30 వేల ఎకరాలకు 21, 22 రు. శిస్తులోకి వచ్చి, వారు వాగ్దానం చేసిన ప్రకారంగా ఒక బస్తా ఖరీదు లోకి వచ్చింది. ఈ కారణంగా కొంత మంది ఊరట చెంది ఉన్నారు. అయితే అది నామ మాత్రంగానే ఉండవచ్చును, కాని కొంత సదుపాయం జరిగింది అనేది నగ్న సత్యము. అది ఎవరూ కాదనలేరు. జరిగింది జరిగిందని మెచ్చుకొంటూ, ఇంకా కొంత సదుపాయం చేయండని ప్రభుత్వం వారిని కోరవచ్చును. 7-2-0 తరానికి మాకు ఏమీ రాయితీ లేదు. 7-0-0 లోపు అది 6-15-0 కానీండి అంతకులోపు తరాలకే లోగడ చేసిన సవరణ పరిహారం బెనిఫిట్ ఎచ్చింది కాని, ఒక్క పావులా పెరిగేటప్పటికి 7-2-0 వచ్చేటప్పటికి 27 న్నర రు. కట్టపలసి వచ్చినది. 7-2-0 తరంచాలా హెచ్చు భాగం ఉంది. ఈ తరమ్స్‌ఫికేషన్ ఉప్పుచేరుకొల్లేరు దృష్టిలో పెట్టుకొని చేశారుకాని ఈ మురుగు వనరులలో కలిసే మురుగుకాలవలు కూడ ఉన్నవి. ఉప్పుచేరు ఎగదన్ని నప్పుడు యీమురుగు కాలవలు ఫంక్షన్ చేయవు. ఈ మురుగు కాలవలు పొర్లుతాయి. ఈ మురుగు కాలవలు జిల్లాలో నలుమూలలనుండి వస్తూఉంటాయి. అందుచేత సహజంగా వీటి విషయం వచ్చినప్పుడు, కెయిలెండ్, సబ్‌మర్షన్ విషయం వచ్చినప్పుడు ఉప్పుచేరు అంచులు, కొల్లేరు అంచులు; ఇటు వంటివి దృష్టిలో పెట్టుకోవటం జరుగుతూఉంది. ఈ మురుగు కాలవలు ఎగదన్ని హెవక్ కలుగజేస్తున్నవి. దాని వల్ల నష్టం విపరీతంగా ఉంటుంది.

ఇప్పటికి రిసెటిల్‌మెంట్ జరిగి 30 సంవత్సరాలు పైగా కావలసి వచ్చింది, అందుచేత మనం ఎంత త్వరగా యీ తరమ్స్ రిఫిక్స్ చేసి, రిసెటిల్‌మెంట్ చేస్తే అంత త్వరగా న్యాయం జరుగుతుంది. అప్పుడు న్యాయం ఉన్నచోట హెచ్చు శిస్తు వసూలుచేసి, న్యాయం లేనిచోట తగ్గించ వచ్చును. ఈ మంత్రిగారి హయాములో యీ సెటిల్‌మెంట్ కార్యక్రమం కొంచెం భారమైనా కొంత వ్యయప్రయాసలతో

కూడిన కార్యక్రమ మైనా న్యాయం జరగటానికి యీ రిసెటిల్‌మెంట్ కార్యక్రమాన్ని చేయించ వలసిందిగా నేను మంత్రిగారికి విన్నవించు కొంటున్నాను. ప్రభుత్వ పక్షాన సాధకబాధకాలు ఉన్నవి ; అవి మాకు తెలియనివి కావు. మనకు ప్లాను ఉంది. ఇదివరకు ఒక కోటి రు. లతో అయ్యే ఇరిగేషన్ స్కీము యీ నాడు 10 కోట్ల రు. లు ఖర్చు పెట్టినా అది కావడం లేదు. లక్ష రు. లతో అయ్యే మురుగు కాల్వ మరమ్మతు స్కీము ఇప్పుడు 10 లక్షలు ఖర్చు పెట్టినా ఆమురుగు పోయే స్కీము కావటంలేదు. మనం భారీ ఎత్తున ప్రాజెక్టులు కట్టుకొంటూ ధాన్యాగారంగా మనదేశాన్ని అభివృద్ధి చేసుకోవాలని అనుకొంటున్నప్పుడు, కోట్ల ద్రవ్యం ఖర్చు పెట్టటానికి వెన కాడకుండా వుండేటటువంటి యీ తరుణంలో రైతులకు ఉపయోగపడే దానికి కొచ్చు పంట పండే అవకాశాలు కల్పించేందుకు యీ మురుగు నీటి కాలవల విషయంలో ప్రభుత్వం డబ్బు ఖర్చు పెట్టాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం ఒక పెద్ద కుటుంబంవంటిది. కేవలం మంత్రులు, ముఖ్య మంత్రి యే కాకుండా యీ పరిపాలనకు సంబంధించి నటువంటి భారం అంతా మనము వహించాలి. ప్రభుత్వంగాని, శాసనసభగాని, ప్రజా ప్రతినిధులు గాని మనకు ఉండే బాధ్యతలు రైతుల విషయంగా ఒక రకంగా ఉంటుంది. ప్రభుత్వంవారు చెప్పే సాధకబాధకాల దృష్ట్యా ఒక రకంగా ఉంటుంది. మనం పనులు చేయమంటున్నాము. కృష్ణ మీద బరాజ్ నిర్మాణం చేసుకొన్నందువల్ల కొన్ని లక్షల ఎకరాలు అచనంగా సాగుకు లాయకీ చేసుకోవడానికి గాని, ఉన్న sou.c s పెంచుకోవడానికి గాని వీలు అయింది. ఈనాడు బుడమేరు reservoir కావాలి అంటున్నారు. ఉప్పుటేరు widen కు d.udgers కావాలి అంటున్నాము. ఆ drudgers కు విదేశీ మారక ద్రవ్యం కావాలి అంటున్నారు. ఇటువంటి సాధక బాధకాలు ఉన్నాయి. ఇంతపెద్ద సంసారాన్ని దిద్దే మంత్రిగారికి గాని, ముఖ్యమంత్రిగారికి గాని, మిగతా ప్రభుత్వ అధినేతలకు గాని సాధక బాధకాలు తెలియకకాదు. లేదా రైతుగోడు విస్మరించీ కాదు. కాంగ్రెసువారు

చేసి ప్రజలను ఎలా చూస్తారు అని ప్రతిపక్ష సభ్యులు చెప్పుతున్నప్పుడు తప్పకుండా దీనిమీద మాట్లాడాలి అనిపించింది. మేము రైతుల దగ్గరకు వెళ్ళడానికి వెనకాడము, అవసరమైతే కొన్ని పనులు చేసి చూపి, ఈ మురుగు పనరులు చేశాము, ఈ గంట పనరులు చూపాము. పైవారే కాలవ యిచ్చి 5, 6 వేల ఎకరాలు సస్యశ్యామలం చేశాము. ఇదివరకు అవన్నీ మెరక భూములు కొండంగి, పెరలంక బంజరు భూములుగా ఉండేవి. ఈ బంజరు భూములన్నీ కూడ మనం సస్యశ్యామలం చేస్తున్నాము. దీనికి కొన్ని లక్షల రూపాయిలు వ్యయపెట్టినాము ఆలాగే ఉన్న sources ను develop చేయడం గాని, కొత్త ఆయకట్టు కలపడం విషయంలో గాని drainage సదుపాయాలు improvement చేయడం విషయం గాని అవన్నీమనం అడుగుదాము, అవన్నీ చేయించుకుందాము. వారు చేయనీనాడు మీరు ఈ మాదిరిగా పన్నులు పెంచడం న్యాయంకాదు ఇది అక్రమం. ఈ తరములన్నీ settle చేయలేక పోయారు కాబట్టి వీటిని drop చేయవలసిందని ఆనాడుమనం అనాలి. ఖర్చు పెట్టండి అని ఒక బ్రిక్కున అడుగుతూ రెండోవైపున పూర్తిగా రద్దు చేయండి అని కోరితే సహజంగా వారు సమజసంగాలేదు అంటారు. కీ. శే కళా వెంకటరావ్‌గారు ఒకప్పుడు నాతో అన్న విషయం గుర్తుపస్తున్నది. పన్నులు తగ్గించమంటున్నారు అంటావు మళ్ళీ పనులు చేయమని వస్తావు. నాది tail end అంటావు; ఉప్పుటేరు అంటావు; కొల్లేరు అంటావు; Submerssion అంటావు అని వారు అనేవారు. ఎంతో సానుభూతితో ఆ ప్రాంతంలో ఉన్న విషయాలన్నీ చెప్పుతూ ఉంటే వినేవారు, తదాదిగా కొన్ని కార్యక్రమాలు జరిగినా అవి అనుకున్నంతగా జరగడం లేదు. కాబట్టి ఆ కార్యక్రమాల విషయంలో తగుశ్రద్ధ వహించవలసిందని కోరుతున్నాను. ఇన్నిపనులు చేసుకున్నా మరొక చిక్కు వచ్చింది. యీ మధ్య రెండు మాసాలు వర్షాలులేవు. వర్షాలులేక దుబ్బు తెగుళ్ళు, ఎల్లతెగుళ్ళు యిటువంటి వన్నీ వచ్చినాయి. మనకు ఉన్నటువంటి

irrigation sources అన్నీ వర్షంకూడ ఉంటేనే సరిగా పనిచేసి ఆయకట్టుకు సరిపడ నీరు వస్తుంది. ఇన్ని క్యూసెక్స్ నీరు అని కాలవలలో వదలుతారు. వర్షం కూడ ఉంటేనేగాని యివన్నీ సాగవుఆనే పద్ధతిలో ఆ కాలవలయొక్క head design చేయబడ్డాయి అనికూడ నేను విన్నాను. రెండు మాసాలు వర్షాలు లేక పోవడం, ఇటీవల అధిక వర్షాలవల్ల అతివృష్టిరావడం జరిగింది. అనావృష్టికి అతివృష్టికి నేను ఏమి చేయగలను అని మంత్రిగారు అనవచ్చు. నిన్న నేను మనవిచేసి ఉన్నాను. Crop insurance విషయం ముఖ్యమంత్రిగారు చెప్పి ఉన్నారు. Crop insurance చేయండి. మనం ఎన్నిపనులు చేసుకున్నా ఎన్ని drainage schemes, ఎన్ని irrigation sources improve చేసుకున్నా, pests నివారణ చేసుకున్నా, అధునాతన పద్ధతులలో వ్యవసాయం చేసుకుంటున్నా అతివృష్టి, అనావృష్టి వల్ల నష్టాలు దాపురించినాయి. ఇవన్నీ చేసి, insurance scheme కూడ అమలు జరిపి, ఆ ప్రాంతాలు సస్యక్షామలం చేసినప్పుడు రైతులు ఒక బస్తా, 1 1/2 బస్తా యివ్వడానికి వెనకాడరని మనవిచేస్తూ, మీరు యీ అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాధం:—అధ్యక్ష, ఈ తీర్మానం ముఖ్యమైనది. ప్రజలంతా ఆమోదించే తీర్మానం. ఈ తీర్మానం అన్నిపార్టీలు ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నటువంటిది. అన్ని పార్టీలు అంటే కాంగ్రెసు పార్టీ మాట ఏమిటని మీరు అడగవచ్చు. కాంగ్రెసు పార్టీలోకూడ చాలమందికి ఈ తీర్మానంలో ఉన్న సారాంశం అంతా యిష్టమే. తీర్మానం బలపరచడానికి వారికి యిబ్బంది అయినప్పటికి యిందులో ఉన్న సారాంశం చాల యిష్టమైనటువంటిదే, ఇప్పుడు మాట్లాడిన మిత్రులు కూడ మొదటి వాక్యాలు అన్నీ ఈ తీర్మానాన్ని అక్కరలేదని చెపుతూ గవర్నమెంటును ప్రశంసించుతూ తరువాత చెప్పినదంతా మాతీర్మానంలో ఉన్న

సారాంశమునే. మాకు ఒక్కొక్కప్పుడు మాట్లాడానికి అవకాశం లేకపోతే దానిని భర్తీచేసిన మోస్తరుగా మామిత్రులు అక్కడనుంచి మాట్లాడినారు. ఇది ఎందుకు చెపుతున్నానంటే దేశమంతటలో ఉన్న వ్యవహారం అది, చాల అన్యాయంగా చట్టం pass చేశారు. ఆ రోజులలో ఎంత చర్చ జరిగిందో తమకు జ్ఞాపకం ఉన్నది. ఇప్పుడు డబ్బు చెల్లించుకోవలసివచ్చే టప్పటికి మూడు రూపాయలు యిచ్చేవాడు ఈ రోజున 12 రూపాయలు, అంతకన్న తక్కువ యిచ్చేవాడు 12 రూపాయలు, 9 రూపాయలు యిచ్చుకోవలసి వచ్చేటప్పటికి రైతులందరికి దీనియొక్క అర్థం అంతా తెలిసిపోయింది. గవర్నమెంటువారు రైతుల పక్షాన ఎంతవరకు ఉపకారం చేస్తున్నారో వారికి ఇప్పుడు బాగా బోధపడి పోయింది. వారు చేస్తున్న రైతుసేవ ఎంతప్రశంసనీయమో, ఇప్పుడు కట్టుబడులు, పెరిగిపోయిన శిస్తులు యిచ్చుకోవలసిన సమయంలో వారందరికి తెలిసిపోయింది. నేను మొన్ననే రెవెన్యూ డిపార్టుమెంటు సెక్రటరీ గారిని అడిగాను. ఇన్ని మోస్తరులుగా యిందులో rates విధించారు. మూడు విభాగాలుగా పన్ను విధించారు. దేని క్రింద ఎంతశిస్తు పడింది, పెచ్చుదల ఎంత అయింది, పాతదానికన్న యిప్పుడు హెచ్చువిధింపులో ఎంత యివ్వాలి దేని క్రింద ఎంత భూమి ఉన్నదని అడిగితే మాకేమి లెక్కలు లేవు అన్నారు. రెండవరకం 6 వేలు 30 వేల ఎకరాల మధ్యన ఉన్న ఆయకట్టు భూమి ఎంత? ఇప్పుడు అదనంగా పడే శిస్తు ఎంత అనేదానికి కూడ లెక్కలేదు అన్నారు. దానికన్న తక్కువ ఉన్నది, దాని క్రింద ఎన్ని ఎకరాలు ఉన్నది, ఎంతశిస్తు యిప్పుడు అదనంగా వసూలు చేయబడుతున్నది అంటే దానికి కూడ లెక్కలేదు. ఈ Act లో ఇన్ని categories గా land divide చేశారు. Divide చేసినది ఏ category క్రింద ఎంత విస్తీర్ణం వస్తున్నది, దేని క్రింద ఎంత హెచ్చుపడింది అనేటట్టయితే లెక్కలు సేకరించలేదు అన్నారు. అంటే ఎక్కడాకూడ ఆ హృదయం అనేటటువంటిది గవర్నమెంటు ఏ నియోగించలేదు

అని నేను మనవి చేస్తున్నాను. 11వ తరం భూమి గోదావరి డెల్టా క్రింద ఎంత ఉన్నది ? పెన్న డెల్టా క్రింద, నైజాంసాగర్ ప్రాజెక్టు క్రింద ఎంత ఉన్నది. 6వ తరం, 7వ తరం, 8వ తరం ఎంత ఉన్నది, ఎంత హెచ్చుశిస్తు యిప్పుడు యిచ్చుకోవలసి వస్తున్నది. ఎన్ని లక్షల ఎకరాలకు యీ అదనపు శిస్తు పడింది, ఎన్ని రైతు కుటుంబాలు, ఎన్ని బీద కుటుంబాలు శిస్తు యివ్వవలసి ఉన్నదనే వ్యవహారంతో ఎక్కడా కూడ గవర్నమెంటుకు పర్మిషయం లేదు. మొట్టమొదట యీ బిల్లు కర్నింటి సంవత్సరం ప్రవేశపెట్టినప్పుడు యీ లెక్కలన్నీ సేకరించలేదు అంటే కొంత అర్థం ఉన్నది. Select Committee stage నాటికి సేకరించ లేదు అంటే కొంత అర్థం ఉన్నది. Act pass అయింది. దేశంలో ఆందోళన వచ్చింది. నాలుగు నెలలు అయిన తరువాత శాసనం మార్చారు. Table అంతా మార్చారు, అదంతాజరిగి కూడ ఏడాది అయింది. అయినప్పటికీ యీ శిస్తు ఎంత అయినదో మనకేమీ తెలియదు. ప్రతిపక్ష సభ్యులు కొంతమంది, గవర్నర్స్ అడ్రెస్ చర్చ చేస్తున్న సమయంలో అదనంగా 3 కోట్ల రూపాయలు వసూలు అయింది, 9 కోట్ల రూపాయలు వసూలు అయిందని చెపితే ఎంతమాత్రం కాదు అన్నారు. ఎంత అయిందో చెప్పలేము అన్నారు. గవర్నమెంటు అయి ఉండి ఇంతసిబ్బంది ఉండి రెవెన్యూ డిపార్టుమెంటు దేశ విస్తృతంగాఉండి ప్రతి గ్రామంలో గ్రామ ఉద్యోగస్థులు ఉండి లెక్కలు వ్రాస్తూ ఉన్నప్పటికీ కూడ వారికి యీ లెక్కలు తెలియలేదు అంటే చాల ఆశ్చర్యంగా ఉన్నది. అసలు శాసనం క్రింద నూటికి నూరు రూపాయిలు హెచ్చు చేశాము అన్నారు. దీని ప్రకారం చూచినప్పుడు డిమాండు అంతకంటే తప్పకుండా హెచ్చు అయివుంటుంది. నూటికి నూరు రూపాయిలు హెచ్చు చేయడం వలన క్రింది తరాల వారికి నూటికి రెండు వందలు, మూడు వందలు వంతున హెచ్చు కావడం జరిగింది. ముఖ్యంగా, మాగాణి భూములపై రెండింతలు రెండున్నర యింతలు ఎక్కువ అయివుంటుంది. డ్రై ఏరియాలో 50% వరకైనా

తప్పకుండా హెచ్చు అయివుంటుంది, మాకు తెలిసినంత వరకు. 'నాకు తెలిసి నంత వరకు' అని చెప్ప వలసిన అవసరంలేదు. డిమాండు రిజిస్టర్సు వున్నాయి. వాటిని చూస్తే ఆ వివరాలన్నీ తెలుస్తాయి. ఆ ప్రకారం ప్రతిచోట డిమాండు చేస్తున్నారు, వసూలు చేస్తున్నారు. అటువంటప్పుడు ప్రజల ముందు యీ అంకెలు ఎందుకు పెట్టరు ? మేము ఎందుకని యీ అంకెలు ప్రజల ముందు పెట్టమని అడుగ తున్నమంటే, మంత్రులకే నిజంగా ఆ సంగతి తెలిస్తే, ఎంత అదనంగా శిస్తు పెరిగిందో తెలిస్తే అప్పుడైనా తిరిగి ఆలోచించడానికి ప్రయత్నిస్తారని, పత్రికలలో పడినట్లయితే మంత్రుల కుటుంబాలలోని వారు కూడా చదివి, ఒక్కొక్కప్పుడు రేడియో వింటున్నప్పుడు తెలుసుకొని యింట్లోని పెద్దలను ఏమిటి, నిజంగా యింత హెచ్చుగా శిస్తు పెరిగి పోయిందా ? అని అడగ వచ్చును. ఇన్నాళ్లు ప్రతిపక్షం వారు ఏదో మాట్లాడు తున్నారు అనుకున్నాం అని వారి దృష్టికి తెస్తే, ఆ ముచ్చట్ల ఫలితంగానైనా మంత్రుల మనస్సులు మారుతాయని మేము ఆశిస్తున్నాం. దేశంలోని పరిస్థితిని మంత్రిగారు ఎందుకు దృష్టిలోకి తీసుకోరో నాకు అర్థం కావడం లేదు. మంత్రి గారు సాధారణంగా దేశమంతా పర్యటన చేస్తుంటారు. వరదలు వచ్చిన ప్రాంతాలకు తప్పకుండా వస్తున్నారు. డెల్టా ప్రాంతాలకు కాకుండా, ఎగువ ప్రాంతాలకు గనుక వారు వచ్చి నట్లయితే రైతులు ఎటువంటి దుర్భర పరిస్థితిలో వున్నారో తెలుస్తుంది. నా నియోజకవర్గం మాడుగలలో, ముడు జీవ నదులున్నప్పటికి, ఎన్నో చెరువులు వున్నప్పటికి, తగు సౌకర్యాలు లేక పోవడం వలన, మరమ్మతులు లేకపోవడం వలన ఆ భూములన్నీ ఎండిపోయి, ఆకాశం వంక ఎప్పుడు వర్షం వస్తుందా అన్నట్లు చూస్తుంటాయి. ఆ ప్రాంతాలకుగంక వారు వచ్చినట్లయితే ఆ భూముల పరిస్థితి వారికి తెలుస్తుంది. 50 సంవత్సరాల క్రిందట ఏవిధంగా వున్నారో ఆ రైతులు అప్పటికే అల్లాగే వున్నారు. ఎక్కడనో, రోడ్డు వారనున్న గ్రామాలలో ఒకటి రెండు చోట్ల మట్టి రోడ్డు వున్నాయి తప్ప తక్కిన చోట్ల రహదారి సౌకర్యాలు అస

లు లేవు. వర్షాకాలంలో జీవులు సైతం వెళ్లడానికి వీలు లేని విధంగా వుంటాయి అక్కడి రైతులు 50, 60 ఏళ్ల క్రిందట ఏ విధంగా వున్నారో యిప్పటికీ అదే పరిస్థితి లో వున్నారు. గుడిశెల్లో నివాసం వొంటి నిండాబట్టలేదు. కడుపు నిండా లిండి లేదు. మర్యాద కోసం తలకోక గుడ్డతో కనిపిస్తారు తప్పదొక్కలో ఎముకలు లెక్క వేయడానికి కనబడుతు వుంటాయి. అటువంటి వారు అనేక వేల మంది వున్నారు. ఒక్క నా నియోజక వర్గంలోనే అంత మంది వుంటే యింక రాష్ట్రం మొత్తం మీద పరిస్థితి ఏ విధంగా వున్నదో ఒక్కసారి ఆలోచించండి. మెట్ట ప్రాంతాలలోని వారి పరిస్థితి కూడా అ మో స్తరుగానే వున్నది. ఏ ఖర్మ వశాత్తో వారికి రెండు, మూడు ఎకరాలు మాగాణి వుంటే నూటికి 200, 300 వంతు అదనంగా యిప్పుడు శిస్తు యిచ్చుకోవలసిన అగత్యం వచ్చింది, ఇంక ఖరీదులు ఏ విధంగా హెచ్చు అయిపోతున్నాయో చెప్పనే అక్కర లేదు. మామూలుగా మేము లెక్కలు ఆడిగితే ఖరీదులు ఆట్టే హెచ్చుకాలేదు అని చెప్పడం ప్రభుత్వానికి అలవాటు అయి పోయింది. కాని యదార్ధ పరిస్థితి బజారులోకి వెడితె తెలుస్తుంది. రాజమండ్రిలో గోదావరి ఒడ్డున, ధవశేశ్వరం ఆనకట్ట కట్టిన చోట, బస్తా బియ్యం 74 రూపాయిలు వుంటే, ఆంధ్రదేశాని కంతటికే మార్కెట్ సెంటర్ అయిన తాడెపల్లిగూడెంలో 64, 65 రూపాయలు వుంటే సామాన్య ప్రజ ఏ విధంగా బ్రతక గలదో ఒక్కసారి ఆలోచించండి. ప్రతి రైతు తనకు కావలసిన పంట తన భూమిలో పండించుకునే ఆక్కసారంలేదు. భూమికి ఏ విధమైనీటి సదుపాయాలుగాని, ఎరువు సదుపాయాలుగాని అనుకున్న విధంగా దొరకడం లేదు. ప్రభుత్వం 20 జిల్లాలలోని ఖర్చును ఒకచోట క్రోడి కరించి మేము లక్షల కొలది, కోట్ల కొలది డబ్బు ఖర్చు పెడుతున్నామని చెప్ప వచ్చును గాని, తీరా గ్రామాలోకి చిన్న చిన్న భూక్షేత్రాలుగల రైతుకు సదుపా యంచేసే నిమిత్తం ఏమి ఖర్చు చేస్తున్నారని చూస్తే, ఏమి కనబడడం లేదు. నేను చెప్పేది కేవలం రాజకీయమైన వాదంకాదు. నా నియోజకవర్గంలోనికి వస్తే నేను

చూపుతాను. మూడు ప్రణాళికలలో ఏంతో ఖర్చు చేస్తున్నామని మీరు చెబుతున్నారు. అందులో నుండి ఈ ప్రాంతానికి ఒక్క దమ్మిడి అయినా వచ్చిందని వారు రుజువు చేస్తే నేను చాలా సంతోషిస్తాను. ఎక్కడ, రోడ్డు వార నున్న ప్రాంతాలకు ఒక బిల్డింగు రావడం తప్ప, ఒక మట్టి రోడ్డు వుండడం తప్ప యింకేమీ లేదు. 1370 నుండి యీ రోజు వరకు అక్కడ రోడ్డు సౌకర్యమేమీ చేయలేదు. ఎడ్ల బండ్ల వర్ష కాలాలలో కదలలేని పరిస్థితిలో ఆ ప్రాంతాలున్నాయి. మామూలు సమయాల్లో పొరం గట్లు తెగొట్టి ఆ బండ్లు వెళ్లవలసి వస్తూవుంటుంది రవాణార్లు లేవు. మార్కెటింగ్ ఫెసిలిటీస్ లేవు. అధిక వర్షాల వల్ల నదులు పొంగితే రైతులే తమ ఖర్చుతో వాటిని మళ్లించుకుటున్నారు. ఎమైనా పండించు కుంటే వాటిని తీసుకెళ్ల డానికి సదుపాయాలు లేవు. అటువంటి ప్రదేశాలకు వెళ్లి మేము ప్లానుపై ఎంతో ఖర్చు పెడు తున్నాం, నాగార్జునసాగర్ కడుతున్నాం, అని చెబితే వారేమనుకుంటారు: లక్ష రూపాయలలోనో 50 వేలతోనో పూర్తి అయ్యే ఒక చిన్న కట్టడాన్ని కట్టమంటే 15 సంవత్సరాలు అయినాదిక్కు మొక్కు లేకుండా వుంటే అక్కడకు వెళ్లి మేము ప్లాన్‌పై ఖర్చు పెడుతున్నాం, అంటే వారు నవ్వుతు వుంటారు. వారికి యిదంతా కాశీమజిలీ కథ వలె అగుపడుతూ వుంటుంది. 'మేము యిన్ని పవర్ ప్రాజెక్టులు, యిన్ని బ్రిడ్జిలు, కడుతున్నాం' అని అంటే యీకథ ఎక్కడిదా అని వారు ఆలోచిస్తున్నారు, వారుకూడా అడుగుతున్నారు. రోడ్డు కావాలని, వ్యవసాయానికి ఎలక్ట్రిసిటీ కావాలని. చోడవరము మునసబు కోర్టుకు వెళ్లేదారిలో ఎలక్ట్రిక్ తీగెలు కనబడతాయి. ఊళ్లోకి వచ్చేప్పటికి తీగెలు కనబడవు. మేము 10 మైళ్ళ దూరములోనే వున్నాముగదా, మాకు యివ్వలేదేమి అని అడుగు తున్నారు, మనమిక్కడ ఎలక్ట్రిసిటీ యిస్తున్నామని, వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తున్నాము, బిల్డింగులు కడుతున్నామని చెబుతున్నాముగాని, ఆప్రాంతములలో ఏమీ

కినిపించడంలేదు. ఈ అభివృద్ధి అనేది తాడురాకుపై నీటిబోట్టుపరె ఒకవైపు ఉండ కుండా రెండవవైపునుండి వెళ్లిపోతున్నట్టుగా అనిపిస్తున్నది. ఖరీదులు ప్రభుత్వం అదుపులో పెట్టడానికి శక్తిలేనంతగా పెరిగిపోతున్న యీ సమయంలో వారిపై నూటికి నూరుపాళ్లు, నూటికి రెండువందలు, మూడు పందలపాళ్లు విస్తు హెచ్చించడం అన్యాయ మని శతవిధాలు పోరాము. ఆ చెరువులనుకూడా మరమ్మతులు చేయడంలేదు. ఇటువంటివి 64 వేల చెరువులున్నాయని P. W. D వారు అన్నారు. ఏ స్కీములు వేస్తున్నప్పటికీ, ఒక చెరువుకూడా ఇంతవరకు మరమ్మతు కాలేదు గదా. 4, 5 వేల ఎకరాల పంటకు ఆపకారమిచ్చే చీటికిట్ట పాడైపోయింది, తలుపులు పాడైపోయి ఎత్తి వేండ్లయింది. బాగుచేయించండి అంటే అది taken over area, జమీందారీ time లో పాడైపోయింది, యిప్పుడు బాగుచేయము అంటారు, అప్పుడు జమీందార్లు బాగుచేయలేదు, జమీందారు రాక్షసుడని ఆయనను పంపించేశాము, యిప్పుడు భూమి మరమ్మతులు పట్టిపోయి విస్తులు వసూలుచేయడం మాత్రమే జ్ఞాపకం వుంటోంది. మరమ్మతుల ముదరా పస్తుండేది. పరానుతులు లేవు. పూర్వకాలంలో ప్రభుత్వం చేతిలోకి వచ్చిన తరువాత్ ముడిరాకూడా లేదు. ప్రభుత్వం మరమ్మతు చేయడం లేదు. గోదావరి డెల్టాలో 20 వేలు వేసుకోండి, మురుగుకాలవ బాగుచేయండి, drainage scheme improve చేయండి అంటే చేస్తున్నారా ? వర్షాకాలంలో రాజమండ్రి నుంచి సెంట్రల్ డెల్టాకు వెళ్లడానికి - సంవత్సరానికి 40 లక్షల రూపాయలు వస్తున్నా - ప్రభుత్వం arrangement ఏమైనా చేసిందా ? 15, 16 శతాబ్దాలలో ఏవిధంగా నీటి ఒడ్డున దిగి జారిపోతూ బోటులో ఎక్కేవారో యిప్పుడూ అట్లాగేవుంది. మాప్రాంతంలో వర్షాలుపడి ఏళ్లు పొంగుతూ వుంటాయి. మనుషులు వెళ్లడానికి Highways Departmeni వారు ఏర్పాటు చేస్తారా ? ఏర్పాట్లేమీ లేవు. మా మానాన మేము మునగవలసిందే. వర్షంలో బట్టలు ఎత్తుకొని నెత్తిమీద

పున్న చూటలతో నడుములోతు నీళ్లలో వెళ్లవలసిందే. త్రోవలులేవు. ఉన్నవాటికి మరమ్మతులు లేవు. ఏటి మీద bridges లేవు. కట్టలు లేవు. చెరువులకు మరమ్మతులు లేవు. ఖర్చులు హెచ్చవుతున్నాయని మేమేకాదు, అన్నిపార్టీలు కూడా పోరాయి, అయినప్పటికీ యిది pass చేశారు, ఇప్పుడైనా ప్రభుత్వం తిరిగి ఆలోచించాలి. దేనికైనా తరుణం వుంటుంది. పన్నులు వేయవలసిన తరుణం వుంటుంది, పన్నులువేస్తే, యిచ్చినవారికి కొంత పని కంటికి కనిపిస్తే భారం తగ్గుతుంది. ఇప్పుడు పన్ను యిచ్చుకోవటమే కనుపిస్తోంది. కాని పనేమీ కనిపించడంలేదు. పని కనిపించిన వారు ఎక్కడైనా ఒకరిద్దరు వుంటే పన్నులు వేయడంలో తప్పులేదంటారు. కాని అటువంటివారు నూటికి 2 మందే వుంటారు. మిగతా 98 మందికీ పన్నుల ప్రయోజనం దొరకకుండా వున్నది. ప్రభుత్వం P. W. D. ని re organise చేసుకొని administration expenditure తగ్గించుకొని, corruption తగ్గించి, wasteful expenditure తగ్గించి పన్నుల ప్రయోజనం ప్రజలకు చూపించడానికి శక్తి వున్నవాడు తిరిగి శాసనసభ దగ్గరకు రండి, అప్పుడు రూపాయికి నాలుగణాలు హెచ్చువేస్తున్నామన్న సంతోషంతో మేమంతా బలంయిస్తాము. అంతేకాని, పన్నుల ప్రయోజనం కనిపించకుండా యిటువంటి ప్రయత్నం చేస్తుంటే - తలచుకున్న కొద్దీ వళ్లు మండుకు వస్తోంది - బాగాలేదు. ఆ ప్రాంతాలకు వెళ్లి, పరిస్థితులు చూచి పన్నులు హెచ్చువేసినా బాగుండేది. వారు అది చేయలేదు. ప్రజలు యిస్తున్నారంటే వారివ్వగలిగారా ? 3 కోట్లు వసూలయిందని, 10 కోట్లకు పైగా వుండిపోయిందని అంటున్నారు. ఇవ్వడానికి శక్తి వారిలోలేదు. తరువాత యిస్తారంటే - మండలు విరగగొట్టితే అందరూ ఇస్తారు. ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు యిస్తారు. మహా యిస్తే నివ సంవత్సరంకూడా యిస్తారు. ఆ తరువాత ఒక విప్లవం బయల్దేరుతుందని మనవి చేస్తున్నాను. 16వ సంవత్సరాల క్రిందట ఉత్తర సర్కారు జిల్లాలలో

యిదేవిధంగా పన్నులు పెచ్చయిపోతే ప్రజలు అనేక జిల్లాలు వదిలేసి మూటలు కట్టుకొని దూరదూర ప్రాంతాలకు పోయారు, అనేక గ్రామాలు మనుషులు లేకుండా చాలా గ్రామాలు అయిపోయాయి. తరువాత వచ్చి మళ్లా నివాసం ఏర్పాటు చేసుకుంటున్నారు గాని, అనేకచోట్ల యీమాదిరిగా పోతారు. ప్రజలు ఇచ్చుకుంటున్నంతసేపు కష్టంలేదనుకుంటే ప్రజలు మాయమైపోయే స్థితి వస్తుంది. Blood కావాలంటే ఒకరోజున సిరంజిపెట్టి తీస్తే జబ్బుచేయలేదని రెండవరోజు, మూడవరోజు అట్లా తీయడం మొదలుపెట్టితే మనిషి ఎన్నిరోజులు ఆగగలడో ఆలోచించాలి. ఈనాడు వసూలు చేస్తున్న పన్నులు రూపాయల రూపంలో వున్నప్పటికీ అవి రూపాయలు కావని నమ్మండి. రైతుల రక్తాన్ని రెవిన్యూ కలెక్షను అనే సిరంజితో పైకిలాగుతున్నారు, ఇట్లాచేస్తే కొన్నాళ్లకు రైతులోకానికే నష్టం వస్తుందని మనవిచేస్తున్నాను, రైతులోకానికే నష్టం అంటే దేశమంతటికీ రాజ్య మంతటికీ నష్టం. నూటికి 70 మందిగా వ్యవసాయంమీద ఆధారపడిన ప్రజలు నాశన మైన నాడు దేశంముందుకు సాగడమే కష్టమవుతుంది. ఈనాడు సంతోషంతో వసూలు చేస్తున్నప్పటికీ, 1-2 ఏండ్ల వరకు యిబ్బందిలేకుండా కబుర్లు చెప్పగల్గినా రానురాను వారిరక్తాన్ని పీల్చివేస్తే మనంచేసేది పరిపాలనకాదు, కేవలం స్వయం కృతాపరాధంగా దేశం నాశనం కావడానికి మార్గం ఏర్పాటుచేయడం అవుతుందని మనవి చేస్తున్నాను. కొంచెం దూరదృష్టితో ఆలోచించాలి. ఈనాడు ప్రజలంతా చచ్చిపోలేదు, రైతులు భూమిమీదే వున్నారు, కాబట్టి మా శాసనం బాగానేవుంది అనుకొనవచ్చు. కాని 2-3 ఏండ్లయ్యేసరికి దీని దుర్గుణాలు ఎట్లావుంటాయో ఆలోచించవలసిందని మనవి చేస్తున్నాను. ఈ తీర్మానంలో వున్న Principle ను ప్రభుత్వం పెంటనే ఆమోదించినట్లయితే మేము చాల సంతోషిస్తాము. ఈ తీర్మానం ఆమోదించడంవల్ల వెంటనే శాసనం రద్దు అయిపోదు. మనం తిరిగి కూర్చుని మార్చుకోడానికి ఆలోచించుకోవచ్చు. Land revenue అంతా కొట్టేయాలని మేము అడుగలేదు.

అదనంగా పెంచిన శిస్తు తగ్గించమంటున్నాము. అంతకంటే ఎక్కువ ఏమీలేదు. 53 కోట్ల రూపాయలు ఎక్కడనుంచి తెస్తారని ట్రెజరీ బెంచెస్‌నుంచి ఒకసారి ప్రశ్న వేశారు, 115 కోట్ల రూపాయలతో సంబంధం లేకుండా March 6 నాటికి outstanding claims ఇన్నాయని లెక్కలు చూచుకుంటే తెలుస్తుంది. పైనుంచి రావలసినవే 53 కోట్ల రూపాయలవరకు వుంది. అందులో 10 కోట్ల రూపాయలు రాకపోయినప్పటికీ 40 కోట్ల రూపాయలు వస్తాయి. plan periodలో వసూలు చేయాలంటే 5 ఏండ్లలో 10 కోట్లకు పన్నులు హెచ్చుచేసి వసూలు చేసినా యిబ్బంది వుండదని మనవిచేస్తూ, ఇది కేవలం సంఖ్యాబలంతోనే కాక బుద్ధిబలంతో ఆలోచించితే దానికి, ప్రజలకు ఉపకారంచేసి కీర్తి పొందవలసిందని ప్రార్థిస్తున్నాను.

శ్రీ జి. గంగా రెడ్డి (మధోల్):-- అధ్యక్ష, అధిక పన్నులను గురించి గత సంవత్సరంలో తీసుకు వచ్చిన బిల్లును మార్చుకోవాలని ఒక తీర్మానం తెచ్చారు. పన్నులు ఎందుకు వేయవలసి వచ్చిందో చూడాలి. ప్రజలకు వుండబడే కష్టాలు అట్లాగే ఉన్నాయి. పేదరికం అంతేవున్నది అని పెద్దలైన తెన్నేటి విశ్వనాధంగారు ఇంతవరకు చెప్పారు, ఆయన నియోజక వర్గంలో పూరి గుడిసెలు అదేవిధంగా వున్నవని ఏమాత్రం పనులు జరుగలేదని ఒక్కటి అయినా చూపిస్తే చాల సంతోషించేవాణ్ణి అని ఆయన మనవి చేసుకున్నారు. నాకు అర్థం కావడంలేదు. పెద్దలైన తెన్నేటి వారు ఎక్కువగా నిర్మాణ కార్యక్రమాలు పై శ్రద్ధ వహించక ఉన్నట్లు కనబడుతోంది. అక్కడక్కడ ప్రజలకు బోధచేయడం, వ్యాఖ్యానం చేయడంలో వారికి అవకాశం చిక్కడం లేదు. ఈనాడు వారి నియోజక వర్గంలో ఒక్క బావి కాని, రోడ్డుకాని మరమ్మతు కాకపోవడం చాలా విచారకరం, నా నియోజకవర్గంలో చూస్తే 10, 15 సంవత్సరాలలో ఎంతో మార్పు వచ్చింది. పేదరికం ఎక్కువగా ఉన్నా ఎలాంటి పనులు చేయలేకపోయినా పన్నులు పెంచవద్దు, ఉన్నతీరుగానే ఉండాలని వారి అభి

ప్రాయం అనుకుంటాను. పేదరికం వుంది, చెరువు లేదు, తుంటలేదు అంటే నాలు గింతలు వాటిని పెంచాలనే వారి అభిప్రాయంగా నాకు తోస్తున్నది. అంతకుమించి ఏమీ కనబడడం లేదు. అధికంగా పన్నులభారం పెంచారు. ఎన్నికలు వస్తే మీగతి ఏమి అవుతుందో తెలిసేది అని కొందరుఅన్నారు. అది సరియైన సమయము. చాటుగా పెట్టుకోండి; సమయం వచ్చినపుడు తెస్తే వారందరు ఓడిపోతారు, మీరు రాజ్యం ఏలుకోవచ్చును. తెలియని అమాయకులకు మేము పన్నులు రద్దు చేయడానికి అడిగాము అని చెప్పడానికి తప్పితే ఏమి కనిపించడంలేదు. ప్రజలుకూడ తెలివిమంతులైనారు. నా నియోజక వర్గంలో 10, 12 సంవత్సరాలక్రితం కూలి చేసుకోవటానికి పనులు దొరకని పరిస్థితి వుండేది. రెండు దినాలకు ఒకసారి అన్నం తింటూ మల మల మాడుతూ పనిలేక వుండే పరిస్థితి వుంటూండె. ఈనాడు ప్రతి గ్రామంలోను కూలిచేయడానికి మనుష్యులే దొరకడం లేదు. చేతులారా పనులు అబ్బాయి. నా నియోజక వర్గమైన ముధోలు నుంచి నిజామాబాదుకు దినానికిరెండు రూపాయలుయిచ్చి వ్యవసాయ కూలీలను వరి కోయడానికి తీసుకుపోతున్నారు. మేము నెల్లాళ్ళు చేసినా రెండు రూపాయలు దొరకని పరిస్థితులుండె, ఇపుడు రోజునకే రెండు రూపాయలు దొరుకుతున్నాయని వారు అంటున్నారు. కట్టలువేసి వారు వ్యవసాయాభివృద్ధి చేసుకుంటున్నారు. సబ్సిడీ సూతులవల్ల కొంత పనిదొరికింది. చెరువులవల్ల కొంతపని దొరికింది. కూలి చేసుకుంటున్నారు. సోమరి పోతులుగా ఎవరూ ఉండడం లేదు. ఈనాడు రోడ్లు వేస్తేనేమి, బావులు త్రవ్వితేనేమి, స్కూల్సు కడితేనేమి, అనేకఅభివృద్ధి కార్యక్రమాలలో దిన దినం పనిచేస్తూ కూలివాళ్ళు సంతోషంగా కడుపునిండా లన్నంతిని బట్టలు కట్టుకుని చేతులలో 5-10 రూపాయలు పెట్టుకొని వున్న పరిస్థితి నా నియోజకవర్గములో ఉన్నది. చుట్టుపక్కలకూడ అట్లే ఉన్నది. ఒక్కరోజు ఖాడ వారికి కూలి లేకుండా వుండే పరిస్థితి ప్రభుత్వం ఏర్పాటు చేసారు. ఈనాడు చెబుతున్నటువంటిది నాకు ఆర్థం కావడంలేదు. వ్యవసాయ కూలీకి నవాబుల కాలంలో

6 పైసలనుంచి 10 పైసలు కంటె ఎక్కువ దొరికేది కాదు. రెండు రోజులకు ఒక సారి దొరికేది. ప్రభుత్వం చాలా మంచిపని చేసినది, నామకార్థం వ్యవసాయం చేసి ప్రజల రక్తంపీల్చి పట్టాచేసుకొని బ్రతికేవారికి అవకాశం లేకుండా చేసినది. ప్రభుత్వానికి ధన్యవాదము అని నా నియోజక వర్గంలో ప్రజలు అనుచున్నారు. స్వయంగా చేసే రైతు విషయమై ప్రభుత్వం చాలా లోతుగా విచారించి నామకార్థంపట్టాలుచేసుకునేవారి చేతులలోనుంచి స్వయంగాచేసుకునే వారికి అబ్బేటట్లు చేసారనిప్రభుత్వానికీ ధన్యవాదాలు అర్పించారు. మూడు నాలుగు ఎకరాలున్న రైతు స్వయంగా కష్టపడి ఎంత పంట పండించినా ఫరవాలేదు. పూర్వం సర్‌చార్జి అని పెట్టడంవల్ల పటేలు పట్వారీలు దోపిడీచేస్తూండిరి. అదికూడ తగ్గించారు, కమర్షియల్ టాక్సు పేరుతో పట్వారీలు ఒక ఎకరము లో మిరపచెట్లు పెట్టుకుంటే నాలుగైదు ఎకరాలని వ్రాసి దోచుకోవడానికి అవకాశంలేని పరిస్థితిపెట్టారని అంతా సంతోషించారు. నిరక్ష రాస్యులైన రైతులు రూపాయికి రెండు రూపాయిలు పెరిగించని తెలుసుకుని స్పష్టంగా వున్నది, మేము ఇంతకంటె ఇవ్వవలసింది లేదుకదా అని సంతోషపడ్డారు. పటేలు పట్వారీలు దినానికి ఒక పన్ను వచ్చిందనే పరిస్థితి పోయి వాళ్లు రైతులను పీల్చి పిప్పిచేసే దోపిడీవిధానం పోయినందుకు వారు సంతోషపడ్డారు, స్వయంగా కష్టపడి 5, 6 ఎకరాలు చేసుకునేవారు అన్నారు. ప్రభుత్వం సరియైన విత్తనాలు, సరియైన ఎరువులు సమయానికి అందిస్తూ ఇన్ని సౌకర్యాలు కలుగ జేస్తున్నారంటే రెండింతలే కాదు మూడింతలైనా అభ్యంతరంలేదు అని ప్రజలు తెలిపినారు. కొన్ని నియోజక వర్గాలలో నాయకులైన వారు తగిన శ్రద్ధ తీసుకోక పోవడం కారణమై ఉండవచ్చును. పాతకాలంలో ఎక్కడో వడ్లుదంపుకున్నా తరిధరవేసే అవకాశం పటేలు పట్వారీలకు ఉండేది. కష్టపడి పంట పండించుకునే వానికి పన్ను మినహాయింపు చేసారు. పరిశ్రమలువలకు మినహాయింపు చేశారు. కొన్నిచోట్ల పాత పన్నుకంటె తక్కువై పోయింది. అందుకే ప్రజలు సంతోష పడుతున్నారు.

ఎక్కడైనా మేము పోయినపుడు ప్రజలు ఒకే కోరిక చెబుతున్నారు. సరియైన పన్నులు తీసుకోవడం లేదు. పని సరిగ్గా జరగడం లేదు. ఎరువుల పంపకంలోను, విత్తనాలపంపకంలోను. తక్కాపీలలోను జాప్యం కలుగుతోంది అని ప్రభుత్వోద్యోగుల గురించి చెబుతున్నారే కాని పన్నులపై వారు ఏమీ అనుకోవడంలేదు. పాతకాలంలో రు 6 లు పల్లా వుండే వడ్లు ఇపుడు రు 32 లు అయిన పరిస్థితిలో ప్రతి గ్రామానికి ఒక బడి, ఒక రోడ్డు, ఒక వైద్యశాల ఇన్ని అవకాశాలు ఇస్తున్నపుడు ప్రభుత్వం రెండింతలు పన్ను వేసినంత మాత్రంచేత అపాయం ఏమీ లేదన్న పరిస్థితిలో వున్నారు. రాజకీయ ఎత్తువేసి ప్రజలకు మొసలి కంటి నీరు తుడుచుకుంటూ పన్నులు పెరిగిపోయాయి, కష్టమై పోయిందన్న మాటలు చెప్పినంత మాత్రంచేత వోట్లుపడడానికిఅవకాశంలేదు. పన్నులు పెరిగినంతమాత్రాన వోట్లుతక్కువఅయేకాలం సంభవించదు. ఇదంతా ఎవరి కొరకు-ఎవరి కుటుంబం కొరకుకాదు. సంజీవరెడ్డి గారి కుటుంబం కొరకా? మంత్రుల ఆనందాలకొరకా? ప్రజలలోతెలివితేటలురావాలి, విజ్ఞానవంతులు, విద్యావంతులుకావాలి అనేఉద్దేశంతో పన్నులుపెంచబడ్డవి. రైతు తన పొలం సారవంతంచేస్తే పంటయెక్కువఅవుతుంది. 30% ప్రజలు వ్యవసాయం మీద జీవిస్తున్నారు. ప్రజలలో పేదరికం పోవాలంటే విద్య, తెలివితేటలు కలగాలంటే పన్నులు చెల్లించక తప్పదు. ప్రజలపై భారంచేదు, ఇది భారమని వారు అనుకోవడంలేదు. ప్రభుత్వం కలుగ జేసే సౌకర్యాలను వారికి అందుబాటులోనికి తెస్తే ఎరువులు, విత్తనాలు మొదలైనవి సమయానికి అందజేస్తే వారు ఏమీ బాధపడడంలేదు. అదనపు పన్ను చట్టాన్ని ఉపసంహరించుకొనుటకు మాకు ఇష్టంలేదని ప్రజలకుకూడా ఇష్టం కాదేమో అని మనవిచేస్తూ విరమించుకుంటున్నాను.

శ్రీ యమ్. పిచ్చయ్య:--- అధ్యక్ష మహాశయా, విశాఖ జిల్లా ఎలమంచి తాలూకాలో అదనపు శిస్తువల్ల శిస్తులు ఏరకముగా పెరిగినవో తమ ద్వారా ప్రభుత్వ

దృష్టికి తేదలచు కొన్నాను. ఆ తాలూకా పల్లపు సాగు అంతా చెరువుల క్రిందనే వుంది. తాండవా, వరాహా నదుల వల్ల సాగుచేయబడుతోంది. ఈ చెరువుల క్రింద సాగు అయ్యే భూములకు ఏ రకముగా శిస్తులు పెరిగినవి పరిశీలించ వలసి వున్నది. వర్షాలు కురిసినపుడు ఆ చెరువులలో నీరు నిల్వ వుండడము తప్ప కట్టడాలు కట్టి నీటితో నిండిన పరిస్థితి ఆ తాలూకాలో ఎక్కడా లేదు. 3 రెట్ల నుంచి 4, 5 రెట్లు వరకు శిస్తులు పెరిగినవి తప్ప, రూపాయకి రూపాయి పెరగడము జరుగలేదు. 3, 4 రెట్లు శిస్తులను పెంచడము చాల అశాస్త్రీయ మని మనవి చేస్తున్నాను. ఇక తాండవా, వరాహా నదుల ద్వారా సాగు అయ్యే భూములున్నవి. ఈ భూములు సముద్రానికి చాల దగ్గరలో వున్నవి. Saline lands అంటారు. అటువంటి పొలాలకు అందే నీటి కొరకు రిజర్వాయర్సు కట్టి శాస్త్రీయముగా అంద చేస్తున్నారా అంటే లేదని మనవి చేస్తున్నాను. Open head channel ద్వారా సాగు అయ్యే భూములకు కూడ సెంటు పెర్సంటు శిస్తులు పెంచడము జరిగింది. ఈ సంవత్సరము ఆ తాలూకాలో ప్రత్యేక పరిస్థితి ఏర్పడినది. అక్టోబరు నెల చివరి వరకు వర్షాలు లేని కారణము వల్ల చెరువుల క్రింద వున్న కొన్ని వేల ఎకరాల భూమిలో ఊడ్పులు జరుగలేదు. అసెంబ్లీ సమావేశాలకు ముందు అనేక గ్రామాలను తిరిగాను. 15 ఎకరాలు వున్న రైతులు కూడ కూలిపనులకు వలస వెళ్ల వలసిన పరిస్థితి ఏర్పడినది అక్కడున్న పాఠశాలలకు పోయి తాను తనికీ చేస్తే మగపిల్లలకు గాని, ఆడపిల్లలకు గాని వంటి నిండా బట్ట వుండదు గోచి గుడ్డలతో వుంటారు. 4, 5 సంవత్సరాలుగా కరువు ఏర్పడిన సందర్భాలున్నవి. రైతాంగము తమ దగ్గర వున్న వళువులను, కొద్దిపాటి బంగారాన్ని అమ్ముకొని ఏదో ఒక రకముగా జీవనము చేస్తున్నారు. తాండవా, వరాహా నదుల క్రింద సాగు అయ్యే భూములు పెద్ద భూస్వాముల భూముల లయినప్పటికి సకాలములో వర్షాలు లేక సెప్టెంబరు నెలలో ఊడ్పులు కూడ తరువాత వచ్చిన అధిక వర్షాల వల్ల పైర్లు మునిగి పోవడము జరిగింది. అతివృష్టి

అనావృష్టి కారణాల వల్ల ఆ తాలూకాలో వున్న మాగాణి, మెట్ట ప్రాంతాలు పూర్తిగా దెబ్బ తిన్నవి. ఈ తాలూకాలో 4, 5 సంవత్సరాల నుంచి ఎక్కువ పార్శంతాలలో శిస్తు రెమిషన్ ఇవ్వడము జరుగుతోంది, నానాటికి ఈ రకము రైతు యొక్క ఆర్థిక పరిస్థితి దిగజారి పోతూ వుంటే రైతాంగము అదనపు శిస్తులు ఇవ్వాలనే వాదన ఏ రకముగాను న్యాయముగా లేదని మనవి చేస్తున్నాను. గత సంవత్సరము కరువు పరిస్థితి వున్నప్పుడు రెవెన్యూ అధికారులు శిస్తు వసూలు చేసిన పద్ధతి చాల భయంకరముగా వుంది. రైతుల వద్ద వున్న పశువులను, కొద్దిపాటి సామానును జప్తుచేయడము జరిగింది. ఈ సంవత్సరము special drive పెట్టి బకాయిలను వసూలు చేయాలని కలెక్టర్ల సమావేశములో ఒక నిర్ణయము తీసుకోబడ్డట్లు పత్రికలలో చూశాము. కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా బకాయిలను వసూలు చేయడానికి పూనుకొన్నట్లయితే సామాన్య రైతాంగము తమ భూములను భూస్వాములకు తాకట్టు పెట్టియో లేక అమ్ముకొన్నో వారంతా వ్యవసాయ కూలీలుగా మారి, ప్రభుత్వానికి శిస్తులు ఇవ్వవలసి వస్తుంది. అందువల్ల ఆ ప్రాంతాలను కరువు ప్రాంతములుగా declare చేయడమే కాక, ప్రభుత్వానికి బాకీ వున్న అప్పులు వసూలు చేయకుండా వాయిదా వేయడము. మాగాణి, మెట్ట ప్రాంతాల రైతులకు remission ఇచ్చి సహాయపడాలని విన్నవిస్తున్నాను. ఈ అదనపు శిస్తు చట్టాన్ని ఉపసంహరించుకోకపోతే తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కొన వలసి వుంటుంది. ఆ పరిస్థితిని కల్పించకుండా ప్రభుత్వం విజ్ఞతతో వ్యవహరిస్తుందని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యమ్. రామగోపాల రెడ్డి (మైదారం) :— అధ్యక్ష, ఈ ఆక్టు అయిన సందర్భము నుంచి వాదోప వాదాలు నడుస్తున్నవి. కాంగ్రెసు పక్షము నుంచి గోపిడి గంగా రెడ్డి గారు అమోఘమైన ఉపన్యాసము ఇచ్చి రైతులకు, గ్రామస్థులకు

ఏయే వసతులు కావాలో వర్ణన చేశారు, అవన్నీ కావలసినదే. దానితో పాటు రైతు తన వాళ్ళ పైన ఎంతవరకు నిలబడ గలడు అనేది కూడ చూడాలి. ప్రతి ఒక్కటి ప్రభుత్వమే చేస్తుంది. రైతు స్వయముగా ఏమి సాధించలేడు, సాధించ కూడదు అనేది ఉచితము కాదు. అందువల్ల అదనపు శిస్తు చట్టాన్ని పూర్తిగా ఉపసంహరించుకోక పోయినా కనీసము ఈ సంవత్సరం మట్టుకయినా suspcnd చేయవలసిన అగత్యము ఏర్పడినదని మనవి చేస్తున్నాను. రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగు పరచడానికి దీనిని ఉపసంహరించు కోవాలనే విషయము కాదు. రైతుల దగ్గర వున్న పెట్టుబడి క్షీణించి పోయింది. అదే విషయాన్ని మొదటి నుంచి నేను చెబుతున్నాను. ఎప్పుడైతే రైతుల దగ్గర పెట్టుబడి న శిస్తుందో అప్పుడు ఉత్పత్తి పెరుగదు. రైతాంగము తమ దగ్గర వున్న పైకాన్ని రక్షణానిధికి కొంత, అదనపు శిస్తు క్రింద కొంత, సెంట్రల్ గవర్నమెంటు విధించిన పరోక్ష పన్నులు taxes క్రింద యిచ్చి వేయడము వల్ల వారి వద్ద పైకము ఏమీలేకుండా పోయింది. ఈ సంవత్సరము పంటలు సరిగా పండలేదు. అందుచేత ఏదయితే అదనముగా శిస్తును విధించారో అంతమట్టుకయినా ఉపసంహరించు కొంటే ప్రభుత్వానికే లాభము రైతులకు లాభము కావాలని కోరడం లేదు. రైతుల వద్ద ఆ 4,5 కోట్ల రూపాయలు మిగిలితే రెండవ పంటను పండించడానికి, వచ్చే సంవత్సరము వ్యవసాయము చేయడానికి పైకము వుంటుంది. దానితో పంటలు పండిస్తారు. దాని వల్ల మనము చేసుకునే దిగుమతులు తగ్గుతాయని మనవి చేస్తున్నాను.

పోయిన పదిసంవత్సరాల లోపల సంవత్సరానికి 5 లేక ఆరుశాతం ఆహార ధాన్యాలు పెరిగాయి. మూడవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభం అయిన తరువాత ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గిపోయింది. దానికి ముఖ్యకారణం రైతుల దగ్గర పెట్టుబడి తగ్గిపోవడమే! ఎవరిదగ్గిర అయితే పెట్టుబడి పెట్టగల శక్తి వున్నదో ఎకరానికి వారు ఒకటన్ను

ధాన్యాన్ని పండిస్తున్నారు. వారి ప్రక్కన ఉన్న భూములలో పెట్టుబడి లేక, టన్నులో పదవవంతు పంటకూడ పండడంలేదు. అందుచేతనే, రైతులపై ప్రత్యేకంగా పన్నులను తగ్గించాలని కోరుతున్నాము. మంత్రిగారికి అన్ని విషయాలు తెలుసు. వారికి రాజకీయంగా బలం ఉంది. మంత్రివర్గంలో కూడా వారికి బలం ఉంది. వారు గట్టి పట్టు పట్టినట్లయితె, ఈ సంవత్సరానికి అయినా ఈ చట్టాన్ని ఆపు చేయవచ్చు. అలా చేసినట్లయితె మూడవ ప్రణాళికలో మనం ఆంధ్రప్రదేశ్‌లో ఒకకోటి టన్నుల, పండించాలని అనుకొన్న లక్ష్యాన్ని మనం సాధించవచ్చు. ఇప్పుడు 70 లక్షల టన్నులకంటె ఎక్కువ ఉత్పత్తిలేదు. వచ్చే ఒకటి, రెండు సంవత్సరాలలో 20, 30 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఎక్కువ పండించాలని అనుకొన్నాము. రైతులకు కావలసిన అప్పులు యిచ్చేపరిస్థితులలో ఈ ప్రభుత్వం లేదు. అందుచేత యీ అచనపు పన్నును ఈ సంవత్సరానికైనా రద్దుచేయాలని కోరుతున్నాము. ప్రభుత్వానికి పన్నులు తప్పకుండా కావాలి. పన్నులు వేయండి. కాని పన్నులు యిచ్చే స్థోమతు ఉన్నవారిపై పన్నులు వేయండి. గత సంవత్సరం 60% పంట పెరగాలని మనం అనుకొన్నాము. అంటె అయిదు లక్షల టన్నులు ఉత్పత్తి ప్రతిసంవత్సరం పెరిగినట్లయితె, దీని విలువ 20 కోట్ల రూపాయలు ఆవుతుంది. దీనిలో ఆయిదుకోట్ల రూపాయలు ప్రభుత్వానికి యివ్వడానికి రైతు జంకడు. ఉత్పత్తి పెరగకుండా, పన్నులభారం పెంచడం జరుగుతోంది. నిజామాబాదులో ఎకరానికి టన్ను, టన్నున్నర ధాన్యం పండిస్తున్నారు, చెరకు 50, 60 టన్నులు ఉత్పత్తి చేస్తున్నారు. కొద్దోగొప్పో అప్పు లభించడంవల్ల పై ఉత్పత్తి సాధ్యం అయింది. ఆన్నిచోట్ల ఆవిధంగా జరగడానికి వీలులేదు. అందుచేత మంత్రిగారు ఈ విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధవహించాలి. లేకపోతె ఉత్పత్తి దెబ్బతింటుంది.

ఇక రెండవ విషయం ప్రభుత్వాన్ని కొంతమంది బెదిరిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్య యుగం. ప్రభుత్వాన్ని మార్చాలంటే బేలట్ బాక్సు ఉంది. అంతేగాని ఏదో భీభత్సం చేస్తామనడం, అంత మంచిదికాదు. ప్రభుత్వంతో పోట్లాడడానికి వేరే రంగాలు ఉన్నాయి. రైతులను ఈవిధంగా పురికొల్పడం న్యాయంకాదు. రైతుదృష్టిని ఈవిధంగా మరల్చినట్లయితే, అతను వ్యవసాయం మీద తన దృష్టి కేంద్రీకరించడానికి వీలుండదు. దానివల్ల ఉత్పత్తి తగ్గిపోతుంది. రైతు తన భూమి మీద కేందీకరించక పోతే పంట నాశనం అవుతుంది. ఇప్పుడు మనం కష్ట కాలంలో ఉన్నాము. రెండు దిక్కులమంచి శత్రువులను ఎదుర్కొనవలసి ఉన్నది. ఈ సమయంలో మన దృష్టి అంతా ఉత్పత్తి ఎక్కువ చేయడంవైపే ఉండాలి. ఇంకో మూడు సంవత్సరాల్లో ఎన్నికలు వస్తున్నాయి. రైతులు అంతవరకు వేచి ఉంటారు. మనం వారిని మరచిపోతామేమో గాని వారు మనలను మరచిపోరు. వారికి ఈ పన్నులసంగతి జ్ఞాపకం ఉంటుంది. రైతులు మరచిపోరు. We should keep the issue alive. We should not allow it to be dead. ప్రభుత్వం చైనాను, పాకిస్తాన్‌ను ఎదుర్కొంటూ ఉంది. ఇంకా కొంత మంది దుష్టులనుకూడ ఎదుర్కొంటోంది. ఇటువంటి సంకటమైన పరిస్థితిలో ప్రభుత్వంపైకి రైతుల్ని పురికొల్పటం దేశసేవ అనుకోను. మొట్టమొదట నేను అసెంబ్లీలో చెప్పాను. ప్రభుత్వానికి ధైర్యం ఉంటే, ఈ issue మీద రాజీనామా చేసి ఎన్నికలకు నిలబడమని చెప్పాను. కాని దేశంలో అల్లకల్లోలం తీసుకొని రాకూడదు. గవర్నమెంటు మెషీన్ అంతా కలిసి కూడ రైతులకు సహాయం చేయలేదు. అది in sufficient అవుతుంది అన్న సంగతి అందరికి తెలిసినదే. ప్రభుత్వానికి అసెంబ్లీలో 60% మెజారిటీ ఉంది, 40% ప్రతిపక్షాలవారు ఉన్నారు. ఎప్పుడైతే మన భారత రాజ్యాంగాన్ని ఒప్పుకొన్నామో 40% లోటు పాట్లకు బాధ్యత మనంకూడ వహించవలసి ఉంటుంది. అంతవరకు ప్రతిపక్షాల

వారి బాధ్యత ఉంటుందని, ఆమేరకు నా బాధ్యతను నేను గుర్తిస్తున్నాను. గౌరవ సభ్యులు అంతా జిల్లాపరిషత్తుల్లో సభ్యులే. అగ్రికల్చరల్ ఎక్సెటెన్షన్ ఆఫీసరు ఎవరైనా ఎరువులు సకాలంలో సరఫరా చేయించకపోతే అడగడానికి మనకు హక్కు ఉంది. మన బాధ్యతలను మనం నెరవేర్చాలి, కాంగ్రెస్‌వాళ్లు తప్పు చేస్తే, వాళ్లే అపఖ్యాతి పాలవుతారు. అందుచేత బాధ్యతారహితంగా ఉపన్యాసాలు మనం చేయకూడదు. మొన్న జగిత్యాలలో బైఎలక్షన్ వచ్చినప్పుడు, సామాన్యమైన వ్యక్తిని, నిలబెట్టాను అధ్యక్ష : పాలసీలనుబట్టి ఓటుచేయమని కోరాను ఆపిల్లవాడు, నేను యిద్దరమే ప్రాప్తగాండ చేశాము. కేవలం ఎనిమిది రోజులు మాత్రమే ప్రాపగాండ చేశాము. అవతలపార్టీ మా మైక్ అన్ని విరగగొట్టి అల్లరి చేసినా, 10 వేల ఓట్లు సంపాదించాము. అందుచేత, చేసేటట్లు ప్రచారంచేస్తే తప్పకుండా ప్రజలు వింటారు. ఏ లెవెలులో ప్రభుత్వాన్ని కొట్టాలో చూచి కొట్టాలి. కాని ఇదిమాత్రం మైముకాదు. ఇప్పుడు మనం ఐకమత్యంగా ఉండవలసిన సమయం. మనం మాట్లాడే ప్రతిమాటకు, ప్రజలదగ్గర సంజాయిషీ చెప్పుకోవాలి. ఈ సమయంలో రైతులను రెచ్చగొట్టినట్లయితే ద్రోహం చేసినట్లు అవుతుంది. దేశసేవ అంటే ఏమిటి ? పదిమందిని పురికొల్పడం దేశసేవ కాదు. పంటపొలాల్లో పనిచేస్తే దేశసేవ కాదా అని అడుగుతున్నాను. కొంతమందికి విద్యచెబుతే దేశసేవ కాదా అని అడుగుతున్నాను.

మంత్రిగారికి మరొక విషయం మనవిచేస్తున్నాను. ఆంధ్ర ప్రాంతంలో ఒక ఎకరం భూమిలో చెరకు చేస్తే 2½ రెట్లు శిస్తు విధిస్తున్నారు. అదే crop కు తెలంగాణాలో 2½ రెట్లు శిస్తు విధిస్తున్నారు. ఆంధ్రప్రాంత భూములు చాల సారవంతమైనవి. అందుచేత కొత్తగా శిస్తులు కట్టే మైములోపల. అంటే ఫిబ్రవరి నెలలోపలనైనా, ఈ రెండు ప్రాంతాల

శిస్తును ఒకేరేటు విధించాలని కోరుతున్నాను. మరొకసారి ఈ బిల్లును ఉపసంహరించుకోవలసినదిగాను, ఆ విధంగా వీలులేకపోతే కనీసం ఒక సంవత్సరం అయినా ఆపుచేయవలసినదిగా కోరుతున్నాను. ప్రభుత్వం ఆశించిన 6% ఉత్పత్తి పెరిగిన తరువాత, మరల ఈ బిల్లును అమల పరచవచ్చు. రైతు దివాలాతీస్తే, దేశం దివాలా అవుతుంది. దేశమే రైతు, రైతే దేశం. ఏదేశంలో అయితే కష్టం చేసే రైతులు నశించిపోతారో ఆదేశంలో మిగిలేది ఏమీవుండదు. కష్టంచేసే రైతులను నష్టానికి గురికాకుండా గవర్నమెంటువారు చూడాలి. లేదా దేశానికి చాలా నష్టం సంభవించగలదు. ఇప్పుడు చైనాలో వ్యవసాయంనుంచి ప్రజలకు industries మీదకు direct చేసారు. అందువల్ల అక్కడ agriculture fail అయింది. ఇప్పుడు మరల Industries నుంచి agriculture మీదకు వాళ్ళను direct చేస్తున్నారు కాని వారికి అక్కడ పని చేయడానికి యిష్టంలేదు. ఒకసారి రైతుడు వ్యవసాయంనుంచి విముఖుల్ని చేస్తారో మరల తిరిగి ఆవృత్తిలో ప్రవేశించడానికి ఉద్యుక్తుడౌతాడు. అందువల్ల నేను మంత్రిగార్ని కోరేది ఏమంటే ఈ సంవత్సరం అయినా అధికపన్నును ఆపుచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి (బడ్వేల్) :— అధ్యక్ష ! శిస్తుల విషయమై 4,5 సార్లు శాసనసభలో మాట్లాడాను. అనేక తర్జన భర్జనలు జరిగాయి. యధార్థంగా ఈ శిస్తుల విషయంలో 4 రూపాయలు పన్ను కట్టేవాడు 40 వేల రూపాయలు పన్ను కట్టే వాడు శిస్తులు చాలా జాస్తీగా వున్నాయి అంటున్నారు. శిస్తు జాస్తి అయినది అని విచారిస్తే నాలుగింట ఒక్క భాగం మాత్రం ఎక్కువ అయినదని నా అభిప్రాయం. వెనుక settlement కాలంలో కూడా అన్నంతినే కంచాలు, ఎడ్లను అమ్ముకుని శిస్తులు కట్టే పరిస్థితి వుంటూ వచ్చింది. అప్పుడు రైతులు ఆ కష్టముపడ్డారు, ఇప్పుడు పడవలసి వచ్చింది. స్వరాజ్యం వచ్చింది. రైతు, కూలీ రాజ్యం

అయింది. ఈనాడు రైతులకు ఈ ప్రభుత్వం స్వరాజ్యం వచ్చిన తరువాత అనేక సదుపాయ కలగజేస్తున్నారు. ఉదాహరణకు మా తాలూకాలోనే యింగ్లీషువారు పరిపాలనా కాలంలో 6 లక్షల, 75 వేల రూపాయలు అభ్యుదయ కార్యక్రమాలకు ఖర్చు పెట్టారు. స్వరాజ్యం వచ్చిన తరువాత నాకుతెలిసినంత వరకు దాదాపు 60 లక్షలు ఖర్చు పెట్టబడింది. మూడవ ప్రణాళిక పూర్తిఅయ్యే నాటికి ప్రభుత్వం 1 1/2 కోటి రూపాయల పని చేయవలసివుంది. ఈ పనిచేసి తీరుతుందనే నమ్మకం కూడా వుంది. ఇప్పుడు ఈ శిస్తులు లెక్కవేసి, ఆ గ్రామాలకు జరిగిన సర్వ అభ్యుదయ కార్యక్రమాలకు అయిన డబ్బు లెక్కవేస్తే, అభ్యుదయ కార్యక్రమాలకు ఖర్చు పెట్టిండే జాస్తిగా వుంటుంది అని అనుకుంటున్నాను. అయితే శిస్తులు తగ్గించమని మీరీ శాసనసభలో అడుగుతారా అని రైతులు అంటారు. మొన్న election లో నన్ను యిదే అడిగారు. ఎట్లా మాట్లాడుతారు అన్నారు. యిట్లాగే మాట్లాడుతాను అన్నాను. మన అభ్యుదయ కార్యక్రమాలు జరగాలి కాబట్టి ఈ పన్నులు తప్పవికావు అని చెప్పాను. మా నియోజకవర్గంలో దాదాపు 32 revenue గ్రామాలకు electricity అందింది. ఒక్క చిన్న పైలేరు ప్రాజెక్టు నిర్మించడం మూలంగా పది వేల ఎకరాలకు లక్షణంగా పండించిడానికి వీలు యేర్పడింది. దాదాపు 25 వేలమంది కూడ తినే సౌకర్యం కల్పించబడింది. అయినా రైతులు అప్పుడు, యిప్పుడు అప్పులపాలు అవుతూనే వున్నారు. అధికోత్పత్తి పెరుగుతున్నా, ఆదాయాలు పెరుగుతున్నా, అప్పులుమాత్రం పెరుగుతూనే వున్నాయి. అభ్యుదయం ఒక వైపున పెరిగితే మానవునియొక్క నాగరికత ఊహాగానం, ఆశ పెరుగుతున్నాయి. ఈ పరిస్థితులలో శిస్తులభారం అధికంగా వుంటున్నది. ఇది ఎంత తగ్గితే అంతమంచిదే. మీకు పన్నులు వున్నాయి. కాంగ్రెసు పన్నులు మూమీదకూడా వేసింది. మా Chief whip ను అనుసరించి మేము వుండాలి. పన్నులు తీసివేయం, అధికంగా వేస్తాం అంటే మాకు Vote ఇవ్వరు. అయితే ఈ

శిస్తులు మాత్రం సద్వినియోగం చేసుకొనడానికి మనం ఆలోచించాలని మనవి చేస్తున్నాను. రైతుల పెట్టుబడిలో 3 యింట ఒక భాగం మాత్రమే పన్ను పడింది. అయినా రైతుకు మాత్రం మిగలడంలేదు. ఈ ఆభ్యుదయ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు :—అధ్యక్ష, చట్టం వచ్చినప్పుడు దానిగురించి చర్చలు పెద్ద ఎత్తున జరిగింది. ఈ మనదేశం వ్యవసాయదేశం అని దృష్టిలో పెంచుకున్నప్పుడు ఈ పన్నులు యే పరిస్థితులలో వేస్తున్నామో.....

1-30 P.M. The House then adjourned till Half Past Eight of the Clock on Saturday, the 7th December, 1963.